# ప్రజా వాయిస్

PRAJA VOICE
ఇది ప్రజల గొంతుక

/ PRAJA VOICE

WWW.PRAJAVOICE.IN

సంపుటి: 02 | సంచిక: 58 | ఎడిటర్: మేనం శ్యామ్ | బుధవారం 16-09-2026 | పేజీలు: 10



## సిరా చుక్క

చిల్లర ప్రచారం కోసం
సంఘంలో అల్లర్లు రేపుతున్న
చట్ట సభల సభ్యులు
ఆదినాయకుల దృష్టిలో పడాలని
అడ్డ దారి ఆలోచన
అధికారం ఉన్నవారి
హద్దు లేని ప్రవర్తన
బరితెగించిన భాష.
ఆడ మొగ తారతమ్యం
ఉచ్చం నీచం భావం శూన్యం.
అధిక అల్లరి చేసినవాడే
క్రియాశీల నాయకుడు
చెడ్డ మాటలనే వాడే ఉత్తమ వక్త.
రాగద్వేశాలకు అతీతులం
రాజ్యాంగ పరిరక్షకులం
ఉత్తమ విలువలు నెలకొల్పుతాం అంటూ
రాజ్యాగం పై ప్రమాణాలు చేస్తున్నరు.
విలువలు ప్రమాదంలో పడ్డప్పుడు
ఎన్నికైన పార్టీల కొమ్ముకాస్తున్నరు.
రాజ్యాంగం లోని చిన్న చిన్న లోపాలతో
వ్యవస్థల భ్రష్టుపట్టిస్తున్నరు.
ప్రశ్నించే పార్టీలపై కక్ష్యగట్టుచున్నరు.
సత్ప్రవర్తన లేని సభ్యులుంటే
చట్టసభలు .....
ప్రజల, నమ్మకాన్ని కోల్పోతాయి
కంటి చూపు మసక బార్చే
పొగ గొట్టాలే అవుతాయి.
డబ్బున్నోడే పోటీ చేసే దగుల్బాజీ
రాజకీయంలో మహాభారతం లో
పాత్రలు కొన్నిభారతాన కనిపిస్తాయి.
విలువల వలువలు విప్పిన ముఖాలే
నాయకులై వికసిస్తాయి.
ఓట్లు అమ్ముకున్నంత కాలం
ఇట్లాంటి నాయకులే వస్తారు
అట్లాంటి పనులే చేస్తారు.
పాపీ చిరాయువు అన్నట్టు
ప్రజలను పీడిస్తుంటారు.

రాజి రెడ్డి శీలం.
ఇనుగుర్తి. ....

# వారసత్వ పరిరక్షణకు ఆగాఖాన్ ఫౌండేషన్ సహకారం

- ప్రిన్స్ రహీమ్ ఆగాఖాన్-Vతో సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక భేటీ
- చారిత్రక కట్టడాల పునరుద్ధరణపై విస్తృతంగా చర్చ
- మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగస్వామ్యానికి ఆహ్వానం
- విద్య, వైద్యం, పర్యాటక రంగాల్లో కలిసి పనిచేద్దామని విజ్ఞప్తి
- 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'కు హాజరు కావాలని ఆహ్వానం



AGA KHAN FOUNDATION

**ప్రజా వాయిస్, హైదరాబాద్:** తెలంగాణ చారిత్రక వారసత్వ సంపద పరిరక్షణకు ప్రభుత్వం చేపడుతున్న చర్యల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ఆగాఖాన్ ఫౌండేషన్ చైర్మన్ ప్రిన్స్ రహీమ్ ఆగాఖాన్–Vతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. హైదరాబాద్‌లోని తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో జరిగిన ఈ భేటీలో రాష్ట్రంలోని చారిత్రక కట్టడాల పునరుద్ధరణ, మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టులో ఫౌండేషన్ భాగస్వామ్యంపై చర్చించారు.

**వారసత్వ కట్టడాల పునరుద్ధరణ**

ఆగాఖాన్ ఫౌండేషన్ సహకారంతో హైదరాబాద్‌లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. ఫౌండేషన్ సహకారంతో శాసనమండలి భవనం, కుతుబ్‌షాహీ సమాధుల పునరుద్ధరణ చేపట్టిన విషయాన్ని వివరించారు. తెలంగాణ వారసత్వ సంపద పరిరక్షణలో ఫౌండేషన్ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.

**మూసీ ప్రాజెక్టులో భాగస్వామ్యానికి విజ్ఞప్తి**

హైదరాబాద్ పునర్నిర్మాణంలో భాగంగా చేపడుతున్న మూసీ నది పునరుజ్జీవన ప్రణాళికలను ప్రిన్స్ రహీమ్‌కు సీఎం వివరించారు. మూసీ పరివాహక ప్రాంతంలోని చారిత్రక సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణలో సహకరించాలని కోరారు. ఉస్మానియా ఆసుపత్రికి గోషామహల్‌లో నూతన భవనం నిర్మిస్తున్నామని, ప్రస్తుత భవనాన్ని వారసత్వ కట్టడంగా తీర్చిదిద్దాలని భావిస్తున్నట్లు తెలిపారు.

**విద్య, వైద్యం, పర్యాటక రంగాల్లో కలిసి పనిచేద్దాం**

తెలంగాణ అభివృద్ధి కార్యక్రమాల్లో ఆగాఖాన్ ఫౌండేషన్ మరింతగా భాగస్వామ్యం కావాలని సీఎం విజ్ఞప్తి చేశారు. విద్య, వైద్యం, పర్యాటక రంగాల్లో సంయుక్తంగా పనిచేసేందుకు ముందుకు రావాలని కోరారు. మూసీ పరివాహక ప్రాంతంలో రాత్రి వేళల ఆర్థిక కార్యకలాపాలను అభివృద్ధి చేసే ప్రణాళికలను కూడా వివరించారు.

**గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానం**

డిసెంబర్ 7 నుంచి 9 వరకు ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్–2026'కు హాజరు కావాలని ప్రిన్స్ రహీమ్ ఆగాఖాన్–Vను రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. వందకు పైగా దేశాల నుంచి ప్రతినిధులు హాజరుకానున్నారని తెలిపారు. 30 వేల ఎకరాల్లో అత్యాధునిక సదుపాయాలతో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని, అంతర్జాతీయ విమానాశ్రయానికి సుమారు 20 నిమిషాల దూరంలో నిర్మిస్తున్న ఈ నగరాన్ని నెట్–జీరో నగరంగా తీర్చిదిద్దుతున్నామని వివరించారు.

## కాంగ్రెస్‌లో సీఎం కుర్చీ కోసం పోటీ మొదలైంది

- తెలంగాణకు ఆర్థిక ముప్పు
- కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి పదవి కోసం పోటీ మొదలైందన్న బండి సంజయ్
- కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కై ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నాయని ఆరోపణ
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇలాగే ఉంటే తీవ్ర సంక్షోభం తప్పదని వ్యాఖ్య
- 22ఏళ్లు పాలించిన బీఆర్ఎస్‌పై చర్యలు ఎందుకు లేవని కాంగ్రెస్‌ను ప్రశ్న
- సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు సేవా సంకల్ప్ అభియాన్



**ప్రజా వాయిస్, కరీంనగర్:** తెలంగాణ ప్రభుత్వ పాలన, కాంగ్రెస్–బీఆర్ఎస్ రాజకీయాలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్‌కుమార్ తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి పదవి కోసం పోటీ మొదలైందని ఆరోపించారు. అసెంబ్లీలో ఆయా నేతల వ్యవహారశైలిని గమనిస్తే ఈ విషయం స్పష్టమవుతోందని వ్యాఖ్యానించారు.

**కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే**

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కై ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నాయని బండి సంజయ్ ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలు నాటకాలు ఆడుతుంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం వారిని ఆడించే స్థాయికి చేరిందని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతిపై కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని

మిగతా 2లో

## ఆయుధాల చోరీ కేసులో మల్లేశ్‌కు 7 రోజుల పోలీస్ కస్టడీ

- మాజీ హవల్దార్ మల్లేశ్‌ను కస్టడీలోకి తీసుకోనున్న పోలీసులు
- ఏకే-47లు, పిస్టోళ్లు, మందుగుండు సామగ్రిపై సమగ్ర విచారణ
- ఫోన్‌లో డిలీట్ చేసిన డేటాను రికవరీ చేస్తున్న దర్యాప్తు బృందాలు
- గుర్తు తెలియని వ్యక్తి, పాత పరిచయాలపై పోలీసుల ఆరా
- చోరీ వెనుక నెట్‌వర్క్, మరో ఆర్మీ ఉద్యోగి పాత్రపై దర్యాప్తు

2లో




## యువతకు రూ.1 లక్ష వరకు ఆర్థిక సాయం

- నవంబర్ 19 నుంచి 'రాజీవ్ యువ వికాసం'
- అర్హులైన యువతకు రూ.1 లక్ష వరకు ఆర్థిక సాయం
- స్వయం ఉపాధి అవకాశాలే లక్ష్యంగా పథకం అమలు
- అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక ఆదేశాలు
- గురుకులాలు, విద్య, నైపుణ్యాభివృద్ధిపైనా సమీక్ష



**ప్రజా వాయిస్, హైదరాబాద్:** తెలంగాణ యువతకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఈ పథకం కింద అర్హులైన యువతకు రూ.1 లక్ష వరకు ఆర్థిక సాయం అందించనున్నారు. నవంబర్ 19వ తేదీ నుంచి సాయం అందించేలా ఏర్పాట్లు వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు.

**యువతకు స్వయం ఉపాధి ప్రోత్సాహం**

ప్రజాభవన్‌లో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి భట్టి విక్రమార్క ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల పనితీరుపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. సంక్షేమ పథకాల అమలు, విద్య, యువతకు ఉపాధి అవకాశాలు, గురుకులాల నిర్వహణ వంటి అంశాలపై చర్చించారు. పేదలు, బహుజన వర్గాల సంక్షేమంతో పాటు యువతకు స్వయం ఉపాధి కల్పించడం ప్రభుత్వ

మిగతా 2లో

## హాస్టల్ భవనంపై నుంచి దూకి సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి

- మాదాపూర్‌లో విషాద ఘటన
- 23 ఏళ్ల యువకుడు యశ్వంత్ మృతి
- పది రోజుల క్రితమే కో-లివింగ్ హాస్టల్‌కు వచ్చిన యువకుడు
- అనారోగ్యంగా ఉందని నిర్వాహకులకు తెలిపిన యశ్వంత్
- ఆత్మహత్యకు కారణాలపై పోలీసుల దర్యాప్తు




# పదో తరగతి పరీక్షలపై వీడని సస్పెన్స్!

- ప్రభుత్వ ప్రకటనలకే పరిమితమైన నిర్ణయం
- అధికారిక ఉత్తర్వులేవి?
- అయోమయంలో విద్యార్థులు
- ఆందోళనలో తల్లిదండ్రులు
- 'బోర్డు పరీక్షలు లేవు' అన్న మాటపై స్పష్టత కోసం ఎదురుచూపులు
- ప్రైవేట్ పాఠశాలల ఫీజుల వసూళ్లపై తీవ్ర ఆరోపణలు
- వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని విద్యార్థి, తల్లిదండ్రుల డిమాండ్




**ప్రజా వాయిస్ – హైదరాబాద:** తెలంగాణలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణపై నెలకొన్న సందిగ్ధతకు ఎప్పుడు తెరపడుతుందన్న ప్రశ్న విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యా వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. 2025–26 విద్యా సంవత్సరం ముగియక ముందే ముఖ్యమంత్రి, అప్పటి విద్యాశాఖ బాధ్యతలు కూడా నిర్వహించిన రేవంత్ రెడ్డి.. 2026–27 విద్యా సంవత్సరం నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలను రద్దు చేసి, ఇంటర్మీడియట్ స్థాయిలోనే పబ్లిక్ పరీక్షలు నిర్వహించే విధానాన్ని తీసుకురానున్నట్లు వివిధ సందర్భాల్లో ప్రకటించిన విషయం తెలిసిందే.అలాగే సెకండరీ పాఠశాలలను హయ్యర్ సెకండరీ స్కూళ్లుగా రూపాంతరం చేయడం, పాఠశాల స్థాయిలోనే ఇంటర్మీడియట్ విద్యను అందించే దిశగా చర్యలు చేపట్టనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. అయితే విద్యా సంవత్సరం ప్రారంభమై నెలలు గడుస్తున్నా.. పదో తరగతి పబ్లిక్ పరీక్షల రద్దుపై స్పష్టమైన అధికారిక ఉత్తర్వులు, జీఓలు వెలువడకపోవడం తల్లిదండ్రుల్లో గందరగోళానికి కారణమవుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**ప్రకటన ఒకటి.. ఆచరణ మరోలా?**

ప్రభుత్వం నుంచి స్పష్టమైన మార్గదర్శకాలు లేకపోవడంతో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఏ విధానంలో పరీక్షలకు సిద్ధం కావాలో తెలియని పరిస్థితి నెలకొన్నదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ప్రైవేట్ పాఠశాలలు 'పదో తరగతి బోర్డు పరీక్షలు ఉంటాయి' అనే కారణంతో అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నాయనే ఆరోపణలు వస్తున్నాయి.కొన్ని విద్యాసంస్థలు రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు ఫీజులు నిర్ణయించి తల్లిదండ్రులపై భారం మోపుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వం నుంచి స్పష్టమైన నిర్ణయం వెలువడితే ఇలాంటి ఫీజుల వసూళ్లకు అడ్డుకట్ట పడే అవకాశం ఉందని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.

**లక్షలాది విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం**

తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, వివిధ మీడియంలలో కలిపి సుమారు ఐదు లక్షల మంది వరకు పదో తరగతి విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యే అవకాశం ఉంది. ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వడంలో జాప్యం చేయడం సరి కాదని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.పరీక్షల విధానం, సిలబస్, మూల్యాంకనం,

మిగతా 2లో

## 22ఏ భూములపై అసెంబ్లీలోనే తేల్చనున్న రేవంత్

- బీఆర్ఎస్‌కు కౌంటర్ ప్లాన్
- బీఆర్ఎస్ విమర్శలకు అసెంబ్లీ వేదికగా సమాధానం ఇవ్వాలని సీఎం నిర్ణయం
- 22ఏ నిషేధిత భూముల వ్యవహారంపై ప్రత్యేక సమావేశానికి సిద్ధం
- మంత్రులతో కీలక భేటీ నిర్వహించనున్న ముఖ్యమంత్రి
- గత ప్రభుత్వ హయాంలోనే వివాదం మొదలైందని కాంగ్రెస్ ఆరోపణ
- ప్రభుత్వానికి కౌంటర్ ఇచ్చేందుకు బీఆర్ఎస్ కూడా వ్యూహ రచన

2లో

# కేటీఆర్ కంటే ఎక్కువ తిట్లు తిట్టగలం.. కానీ సంస్కారం అడ్డొస్తోంది

- కేటీఆర్ ప్రవర్తన చూసి సిగ్గేస్తోంది: బల్మూరి వెంకట్
- ఒక కులానికి మచ్చ తెచ్చేలా వ్యవహరిస్తున్నారంటూ విమర్శ
- కేటీఆర్ పీఏ, పీఆర్వోల తీరుపై తీవ్ర ఆగ్రహం
- సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఎలాంటి దాడి జరగలేదన్న వెంకట్
- తెలంగాణ సమాజానికి, దళితులకు కేటీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్



**ప్రజా వాయిస్, డెస్క్ బ్యూరో:** మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లాడిన ఆయన.. కేటీఆర్ కంటే ఎక్కువగా తిట్లు తిట్టగలమని, అయితే తల్లిదండ్రులు నేర్పిన విజ్ఞత కారణంగా అలా మాట్లాడటం లేదని అన్నారు. కేటీఆర్ ప్రవర్తన చూసి సిగ్గేస్తోందని వ్యాఖ్యానించారు.బీఆర్ఎస్ దళిత వ్యతిరేక పార్టీగా మారిందని వెంకట్ విమర్శించారు. ఒక కులానికి మచ్చ తెచ్చేలా కేటీఆర్ వ్యవహరిస్తున్నారని, ఆయన చేసిన తప్పులకు కులం మొత్తం తలదించుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. అసెంబ్లీ ప్రాంగణంలో కేటీఆర్ పీఏ, పీఆర్వోల ప్రవర్తన అత్యంత దారుణంగా ఉందని ఆరోపించారు.స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు ఉపయోగించిన భాషనే కేటీఆర్ పీఏ, పీఆర్వోలు కూడా ఉపయోగించారని వెంకట్ మండిపడ్డారు. ఇంకా తామే అధికారంలో ఉన్నామన్నట్లుగా, కేటీఆర్ రాష్ట్రానికి యువరాజు అన్నట్లుగా వారి తీరు ఉందని విమర్శించారు.సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో కేటీఆర్ పీఏ, పీఆర్వోలపై దాడి జరిగిందంటూ కేటీఆర్, హరీశ్‌రావు మాట్లాడటం సరికాదన్నారు. పోలీసు ఉన్నతాధికారుల ప్రకారం అక్కడ ఎలాంటి దాడి జరగలేదని తెలిపారు. గణేశ్ మండపం కోసం ధ్వని వర్ధక యంత్రాల అనుమతి తీసుకునేందుకు కొందరు యువకులు పోలీస్‌స్టేషన్‌కు వచ్చారని చెప్పారు.పోలీసులను దూషించడం సరికాదని, పోలీసులు తమ విధులు నిర్వహిస్తున్నారని వెంకట్ అన్నారు. మీడియాలో కనిపించాలన్న ఆరాటంతోనే బీఆర్ఎస్ నేతలు హడావుడి చేస్తున్నారని ఆరోపించారు. కేటీఆర్ ఇప్పటికైనా తన ప్రవర్తన మార్చుకోవాలని, తెలంగాణ సమాజానికి, దళితులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో తన పక్కటెముకలు విరిగినా ఏనాడూ పోలీసులను దూషించలేదని బల్మూరి వెంకట్ పేర్కొన్నారు.

# ఉద్యోగులు మీ బానిసలు కాదు.. సెప్టెంబర్ 18లోగా హామీలు నెరవేర్చండి

- రేవంత్ సర్కార్‌పై కల్వకుంట్ల కవిత తీవ్ర విమర్శలు
- హామీలు నెరవేర్చకుంటే హైదరాబాద్ దిగ్బంధానికి పిలుపు
- ఉద్యోగులకు తక్షణమే 51 శాతం వేతన సవరణ ఇవ్వాలని డిమాండ్
- 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి సూచన
- ఉద్యోగులు, ఉపాధ్యాయుల పోరాటానికి టీఆర్ఎస్ పూర్తి మద్దతు

**ప్రజా వాయిస్, హైదరాబాద్:** ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలపై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు సీఎం రేవంత్‌రెడ్డికి బానిసలు కాదని స్పష్టం చేశారు. ఉద్యోగులకు ఇచ్చిన హామీలను సెప్టెంబర్ 18లోగా నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే హైదరాబాద్ దిగ్బంధానికి సిద్ధం కావాలని ఉద్యోగ సంఘాలకు పిలుపునిచ్చారు.

### ఉద్యోగులపై నిర్లక్ష్యం

బాగ్‌లింగంపల్లిలో టీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల సదస్సులో కవిత మాట్లాడారు. మాట తప్పడం, మడమ తిప్పడమే సీఎం రేవంత్‌రెడ్డి ట్రేడ్‌మార్క్ అంటూ విమర్శించారు. సమస్యల పరిష్కారం కోసం అడుగుతున్న ఉద్యోగులను ప్రభుత్వం బెదిరిస్తోందని ఆరోపించారు. పరిపాలన సజావుగా సాగాలంటే ఉద్యోగుల సహకారం అవసరమని అన్నారు.



### వేతన సవరణ, బకాయిలపై డిమాండ్

ఉద్యోగులకు 32 నెలలుగా కరువు భత్యం చెల్లించలేదని కవిత ఆరోపించారు. తక్షణమే 51 శాతం వేతన సవరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు ఇచ్చిన ఆరోగ్య కార్డులు ప్రైవేటు ఆసుపత్రుల్లో పనిచేస్తున్నాయా అని సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు.

### 317 జీవో బాధితులకు న్యాయం

317 జీవో బాధితులకు న్యాయం చేయడంతో పాటు మహిళా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కవిత కోరారు. గురుకులాలు, డిగ్రీ కళాశాలల్లో ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామంలో పాఠశాల, ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా విధానం రూపొందిస్తామని తెలిపారు.

### పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

2003లో నియమితులైన పోలీసులు, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కవిత డిమాండ్ చేశారు. దీనివల్ల ప్రభుత్వానికి సుమారు రూ.2 వేల కోట్లు ఆదా అవుతాయని, ఆ మొత్తంతో ఉద్యోగుల ఇతర బకాయిలను చెల్లించవచ్చని సూచించారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని కోరారు.

### సెప్టెంబర్ 18లోగా హామీలు అమలు చేయాలి

ఉద్యోగ సంఘాలు చేపట్టే ఆందోళనలకు టీఆర్ఎస్ పూర్తి మద్దతు ఇస్తుందని కవిత ప్రకటించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు ప్రభుత్వానికి భయపడాల్సిన అవసరం లేదన్నారు. సెప్టెంబర్ 18లోగా హామీలు అమలు చేయకపోతే హైదరాబాద్ దిగ్బంధానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# మంత్రికాస్మోస్ ప్రాంగణంలోకి చొరబాటు

- భద్రతా సిబ్బందిపై దాడి
- గచ్చిబౌలిలోని ప్రముఖ ఐటీ భవనంలో కలకలం
- తాళాలు పగలగొట్టి ప్రాంగణంలోకి ప్రవేశించిన గుంపు
- నిర్మాణాలను ధ్వంసం చేసి స్థలం ఆక్రమించేందుకు యత్నం
- అడ్డుకున్న భద్రతా సిబ్బందికి బెదిరింపులు
- సీసీటీవీ దృశ్యాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు

**ప్రజా వాయిస్, హైదరాబాద్:**గచ్చిబౌలిలోని ప్రముఖ ఐటీ భవనం మంత్రికాస్మోస్ ప్రత్యేక ఆర్థిక మండలి ప్రాంగణంలోకి కొందరు అపరిచిత వ్యక్తులు అక్రమంగా చొరబడి విధ్వంసానికి పాల్పడిన ఘటన కలకలం రేపింది. భద్రతా సిబ్బందిపై దాడికి యత్నించడంతో పాటు స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఘటనపై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### తాళాలు పగలగొట్టి లోపలికి

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నానక్రామ్‌గూడ సర్వే నంబర్ 130లో ఉన్న మంత్రికాస్మోస్ భవనంలో గత 11 ఏళ్లుగా పలు అంతర్జాతీయ సంస్థలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. సుమారు 5 వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్న ఈ ప్రాంగణంలో ఈ నెల 13న మురళీధర్‌రెడ్డి, గడ్డం రవి నేతృత్వంలో ఓ గుంపు ప్రవేశించినట్లు పోలీసులు తెలిపారు.

### స్థలం ఆక్రమణకు యత్నం

కె. చంద్రశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు పనిచేస్తున్నామని చెబుతూ భవనం నైరుతి మూల గేటు తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించినట్లు పేర్కొన్నారు. అనంతరం కాంపౌండ్ గోడ లోపలి నిర్మాణాలను ధ్వంసం చేసి, వాహనంలో తీసుకొచ్చిన రేకులను ఏర్పాటు చేసి స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించినట్లు తెలిపారు.

### భద్రతా సిబ్బందికి బెదిరింపులు

ఆక్రమణను అడ్డుకున్న భద్రతా సిబ్బందిని తోసివేసి, చంపేస్తామని బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. సమాచారం అందుకున్న నిర్వహణ సంస్థ ప్రతినిధి రవీందర్ నాయక్ సిబ్బందితో అక్కడికి చేరుకుని వారిని నిలదీశారు.

### సీసీటీవీ ఆధారంగా దర్యాప్తు

ఘటనకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డైనట్లు పోలీసులు తెలిపారు. సంబంధిత దృశ్యాలను పోలీసులకు అందజేశారు. ఘటనపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసులు.. చొరబాటుకు పాల్పడిన వ్యక్తులు, వారి వెనుక ఉన్న కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

# ఆయుధాల చోరీ కేసులో మల్లేశ్‌కు 7 రోజుల పోలీస్ కస్టడీ

**ప్రజా వాయిస్, హైదరాబాద్:** సికింద్రాబాద్ బొల్లారం మద్రాస్ రెజిమెంట్ 20వ బెటాలియన్‌లో ఆయుధాల చోరీ కేసు దర్యాప్తులో పోలీసులు కీలక దశకు చేరుకున్నారు. కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న మాజీ హవల్దార్ మల్లేశ్‌ను మంగళవారం నుంచి ఏడు రోజుల పాటు పోలీస్ కస్టడీలోకి తీసుకుని సమగ్రంగా విచారించనున్నారు. ప్రస్తుతం మల్లేశ్ చంచల్‌గూడ జైల్లో ఉన్నాడు.

### చోరీ వెనుక అసలు కారణాలపై విచారణ

ఏకే–47లు, పిస్తోళ్లు, మందుగుండు సామగ్రిని ఎందుకు చోరీ చేశారు? వాటిని ఎవరికి విక్రయించేందుకు లేదా అప్పగించేందుకు ప్రయత్నించారు? అనే అంశాలపై పోలీసులు విచారణ చేయనున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా జంగంరెడ్డిపల్లి గ్రామంలో స్వాధీనం చేసుకున్న ఆయుధాలకు సంబంధించిన వివరాలను కూడా సేకరిస్తున్నారు.

### ఫోన్ డేటా రికవరీ

మల్లేశ్ ఫోన్‌లో డిలీట్ చేసిన సమాచారాన్ని దర్యాప్తు బృందాలు రికవరీ చేస్తున్నాయి. జింఖానా మైదానంలో మల్లేశ్ కలిసిన గుర్తుతెలియని వ్యక్తి ఎవరు? అతడితో ఎలాంటి సంబంధాలు ఉన్నాయి? అనే కోణంలో ఆరా తీస్తున్నారు. గతంలో మల్లేశ్ పనిచేసిన ఈశాన్య, ఉత్తరాది రాష్ట్రాల్లోని పరిచయాలపైనా దృష్టి సారించారు.

### మరో ఆర్మీ ఉద్యోగి పాత్రపై అనుమానం

ఆయుధాల చోరీకి మరో ఆర్మీ ఉద్యోగి సహకరించాడా? అనే కోణంలోనూ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఆయుధాలను తరలించడం, దాచడం లేదా అప్పగించడంలో ఎవరెవరి సహకారం ఉందనే విషయాలను కస్టడీ విచారణలో రాబట్టేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

### నెట్‌వర్క్ కోణంలో దర్యాప్తు

ఆయుధాల చోరీ వెనుక ఏదైనా నెట్‌వర్క్ ఉందా? అనే కోణంలో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. అనుమానితులను కూడా ప్రశ్నించేందుకు సిద్ధమవుతున్నారు. దేశ భద్రతకు సంబంధించిన కేసు కావడంతో దర్యాప్తులో లభించే కీలక వివరాలను జాతీయ దర్యాప్తు సంస్థలకు అందించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

# కాంగ్రెస్‌లో సీఎం కుర్చీ కోసం పోటీ మొదలైంది

మొదటి పేజీ తరువాయి

ప్రశ్నించారు. అదే సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిపై బీఆర్ఎస్ ఎందుకు గట్టిగా నిలదీయడం లేదని ప్రశ్నించారు.

### రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై సంచలన వ్యాఖ్యలు

భూములు విక్రయిస్తూ ప్రభుత్వాన్ని నడిపే పరిస్థితి ఏర్పడిందని బండి సంజయ్ ఆరోపించారు. ఇదే విధానం కొనసాగితే తెలంగాణ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని వ్యాఖ్యానించారు. అసెంబ్లీ సమావేశాలను ప్రజా సమస్యల పరిష్కారానికి వినియోగించకుండా రాజకీయ విమర్శలకు పరిమితం చేస్తున్నారని మండిపడ్డారు.

### నల్ల దుస్తులపై కాంగ్రెస్‌కు రెండు విధానాలా

అసెంబ్లీలో బీఆర్ఎస్ సభ్యులు నల్ల దుస్తులతో నిరసన తెలిపిన అంశాన్ని కూడా బండి సంజయ్ ప్రస్తావించారు. పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఎంపీలు నల్ల దుస్తులతో నిరసన తెలిపిన సందర్భాలను గుర్తుచేశారు. ఢిల్లీలో ఒక విధానం, తెలంగాణలో మరో విధానం ఎందుకని ప్రశ్నించారు.

### విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహిస్తాం

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని గతంలో చెప్పిన కాంగ్రెస్, బీఆర్ఎస్ ఇప్పుడు వెనక్కి తగ్గాయని బండి సంజయ్ ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి వస్తే గ్రామస్థాయి వరకు విమోచన దినోత్సవాలను నిర్వహిస్తామని, తెలంగాణ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

### సెప్టెంబర్ 17 నుంచి సేవా సంకల్ప్ అభియాన్

ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్

# యువతకు రూ.1 లక్ష వరకు ఆర్థిక సాయం

మొదటి పేజీ తరువాయి

ప్రధాన లక్ష్యమని భట్టి స్పష్టం చేశారు.

### నవంబర్ 19 నుంచి ఆర్థిక సాయం

రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా అర్హులైన వారికి రూ.1 లక్ష వరకు ఆర్థిక సహకారం అందించనున్నారు. యువత తమకు నచ్చిన రంగాల్లో స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకునేలా ఈ పథకాన్ని రూపొందించినట్లు ప్రభుత్వం తెలిపింది. అయితే అర్హతలు, దరఖాస్తు విధానం, ఎంపిక ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలను అధికారులు త్వరలో వెల్లడించనున్నారు.

### గురుకులాలపై ప్రత్యేక దృష్టి

గురుకుల విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు కేంద్రీకృత వంటశాలల ఏర్పాటును వేగవంతం చేయాలని మంత్రులు అధికారులను ఆదేశించారు. గురుకులాల్లో చదివి బయటకు వచ్చిన పూర్వ విద్యార్థుల విద్య, ఉద్యోగం, ఉపాధి పరిస్థితులపై సమగ్ర అధ్యయనం చేయాలని నిర్ణయించారు.

### పోటీ పరీక్షలకు అత్యుత్తమ శిక్షణ

ఎస్సీ విద్యార్థులకు పోటీ పరీక్షల్లో మెరుగైన అవకాశాలు కల్పించేందుకు స్టడీ సర్కిళ్ల ద్వారా నాణ్యమైన శిక్షణ అందించాలని భట్టి విక్రమార్క, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సూచించారు. ఎస్సీ డిగ్రీ కళాశాలల్లో పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఆధునిక కోర్సులను ప్రవేశపెట్టే అంశంపైనా సమావేశంలో చర్చించారు.కావాలంటే ఇదే వార్తకు మరింత సంచలనాత్మకమైన 5 హెడ్‌లైన్ ఆప్షన్లు కూడా ఇస్తాను.

# హాస్టల్ భవనంపై నుంచి దూకి సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి

**ప్రజా వాయిస్, హైదరాబాద్:** మాదాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో విషాద ఘటన చోటుచేసుకుంది. హాస్టల్ భవనం పైనుంచి దూకి సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీకాకుళం జిల్లా పాతపట్నం ప్రాంతానికి చెందిన యశ్వంత్ (23) గచ్చిబౌలిలోని ఓ సాఫ్ట్‌వేర్ సంస్థలో పనిచేస్తున్నాడు.

### పది రోజుల క్రితమే హాస్టల్‌కు

ఉద్యోగం నిమిత్తం యశ్వంత్ పది రోజుల క్రితం మాదాపూర్ పరిధిలోని అవాస కో–లివింగ్ హాస్టల్‌లో చేరాడు. రూమ్ నంబర్ 206లో ఉంటున్న అతడు తనకు ఆరోగ్యం సరిగా లేదని హాస్టల్ నిర్వాహకులకు తెలిపినట్లు పోలీసులు వెల్లడించారు.

### భవనం పైనుంచి దూకి మృతి

అనంతరం అనూహ్యంగా హాస్టల్ భవనం పైకి వెళ్లిన యశ్వంత్ అక్కడి నుంచి కిందకు దూకాడు. తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

### కేసు నమోదు.. దర్యాప్తు

సమాచారం అందుకున్న మాదాపూర్ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి తరలించారు. యువకుడి మృతికి గల కారణాలపై పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.



# 22ఏ భూములపై అసెంబ్లీలోనే తేల్చనున్న రేవంత్

**ప్రజా వాయిస్, హైదరాబాద్:** తెలంగాణ రాజకీయాలు రోజురోజుకూ ఆసక్తికరంగా మారుతున్నాయి. గ్రేటర్ ఎన్నికల సమరానికి రాజకీయ పార్టీలు సిద్ధమవుతున్న వేళ అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య పోరు మరింత ముదురుతోంది. బీఆర్ఎస్‌ను రాజకీయంగా ఆత్మరక్షణలోకి నెట్టేలా సీఎం రేవంత్‌రెడ్డి కొత్త వ్యూహాలకు పదును పెడుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో అందుబాటులో ఉన్న మంత్రులతో ముఖ్యమంత్రి కీలక సమావేశం నిర్వహించనున్నారు.

### 22ఏ భూములపై ప్రత్యేక దృష్టి

బీఆర్ఎస్ నేతలు 22ఏ నిషేధిత భూముల వ్యవహారాన్ని తెరపైకి తీసుకొచ్చి ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిపై ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో.. ఈ అంశానికి అసెంబ్లీ వేదికగా సమాధానం ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్ణయించినట్లు సమాచారం. ఇందుకోసం ప్రత్యేక అసెంబ్లీ సమావేశం నిర్వహించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

### మంత్రులతో సీఎం కీలక భేటీ

మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో అందుబాటులో ఉన్న మంత్రులతో రేవంత్‌రెడ్డి సమావేశం కానున్నారు. 22ఏ భూముల వ్యవహారం, నిషేధిత భూముల రిజిస్ట్రేషన్లు, వాటికి సంబంధించిన రికార్డులు, అక్రమాలకు పాల్పడిన వారిపై తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది.

### అసెంబ్లీలో ఆధారాలు బయటపెట్టే యోచన

22ఏ భూముల వివాదం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ప్రారంభమైందని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. నిషేధిత భూముల రిజిస్ట్రేషన్లకు సంబంధించిన వివరాలు, అక్రమాలకు పాల్పడిన వారి వ్యవహారాలను అసెంబ్లీలోనే ప్రస్తావించి ప్రజల ముందుంచాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. విచారణకు సంబంధించిన ప్రకటన కూడా సభలో చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

### కౌంటర్‌కు బీఆర్ఎస్ సిద్ధం

ప్రభుత్వం 22ఏ భూముల అంశాన్ని అసెంబ్లీ వేదికగా బీఆర్ఎస్‌పై ప్రయోగించేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో.. గులాబీ పార్టీ కూడా తమ వ్యూహంతో ముందుకు వెళ్లేందుకు సిద్ధమవుతోంది. దీంతో రానున్న అసెంబ్లీ సమావేశాల్లో 22ఏ భూముల అంశం అధికార, ప్రతిపక్షాల మధ్య మరోసారి తీవ్ర రాజకీయ దుమారానికి కారణమయ్యే అవకాశముంది.

# పదో తరగతి పరీక్షలపై వీడని సస్పెన్స్!

మొదటి పేజీ తరువాయి

తదుపరి విద్యా దశకు ప్రవేశ విధానం వంటి అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

### ప్రైవేట్ ఫీజులపై నియంత్రణ ఏది?

పరీక్షలపై స్పష్టత లేకపోవడం ప్రైవేట్ విద్యాసంస్థలకు అనుకూలంగా మారిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బోర్డు పరీక్షల పేరుతో తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్న సంస్థలపై విద్యాశాఖ తక్షణమే దృష్టి సారించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.ప్రభుత్వం ప్రకటించిన విధానాన్ని అమలు చేయాలనుకుంటే వెంటనే అధికారిక ఉత్తర్వులు జారీ చేసి, పాఠశాలలు అనుసరించాల్సిన విధివిధానాలను స్పష్టం చేయాలని కోరుతున్నారు.

### 'ప్రభుత్వం మౌనం ఎందుకు?'

పదో తరగతి పరీక్షల రద్దు, పాఠశాలల రూపాంతరం వంటి కీలక నిర్ణయాలను ప్రభుత్వం బహిరంగంగా ప్రకటించినప్పటికీ.. వాటి అమలుకు అవసరమైన అధికారిక ప్రక్రియలో జాప్యం ఎందుకు జరుగుతోందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ జాప్యం వెనుక ప్రైవేట్ విద్యాసంస్థల ఒత్తిళ్లు ఉన్నాయా? అన్న అనుమానాలను కొందరు వ్యక్తం చేస్తున్నప్పటికీ, దీనిపై ప్రభుత్వం స్పష్టమైన వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉంది.గతంలో కూడా విద్యాశాఖ తీసుకున్న కొన్ని నిర్ణయాలు వివిధ కారణాలతో మారడం, వాయిదా పడడం వంటి పరిణామాలు చోటుచేసుకున్న నేపథ్యంలో ఈసారి కూడా చివరి నిమిషంలో మార్పులు వస్తాయా అన్న ఆందోళన తల్లిదండ్రుల్లో నెలకొంది.

### వెంటనే స్పష్టత ఇవ్వాలి

పదో తరగతి పరీక్షల విషయంలో ప్రభుత్వం ఇక ఆలస్యం చేయకుండా తుది నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తలు కోరుతున్నారు. పరీక్షలు ఉంటాయా? ఉండవా? ఉంటే ఏ విధానంలో నిర్వహిస్తారు? అన్న అంశాలపై స్పష్టమైన జీఓ జారీ చేసి గందరగోళానికి తెర దించాలని డిమాండ్ చేస్తున్నారు.విద్యార్థుల భవిష్యత్తు, తల్లిదండ్రుల ఆర్థిక భారం, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల వసూళ్లను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రజలు కోరుతున్నారు.



వెంకటాపురం విష్ణు–నాగేశ్వరి
దంపతుల ముద్దుల కుమార్తెకు
జన్మదిన శుభాకాంక్షలు.
మా ప్రజా వాయిస్ గుర్రంపోడు జర్నలిస్ట్
గారాలపట్టీకి ఆనందాలే చిరునామా కావాలి...
చిరునవ్వులు పూయాలి,
విజయాలు నీ వెంట నడవాలి,
ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా
వర్ధిల్లాలి.



## జమ్మును తొలగించుకున్నాము బీమా కల్వకు నీరు వదలండి

- 40 మంది రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సొంత ఖర్చులతోజమ్ము తొలగింపు
- పదేళ్లుగా పేరుకుపోయిన జమ్ముతో సాగునీటికి ఇబ్బందులు
- శ్రీరంగాపూర్ రిజర్వాయర్ నుంచి నీరు విడుదల చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు ను అధికారులను కోరిన వీపనగండ్ల రైతులు

**ప్రజా వాయిస్.. వీపనగండ్ల** వనపర్తి జిల్లా వీపనగండ్ల మండల కేంద్రంలోని భీమ కాలువలో గత పది సంవత్సరాలుగా జమ్మును తొలగించకపోవడంతో సాగునీటి ప్రవాహానికి తీవ్ర ఆటంకం ఏర్పడి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కాలువలో భారీగా పేరుకుపోయిన జమ్మును తొలగించేందుకు గ్రామానికి చెందిన సుమారు 40 మంది రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి తమ సొంత ఖర్చులతో జమ్ము తొలగింపు పనులు చేపట్టారు.రైతులు తమ వంతుగా డబ్బులు సమకూర్చుకొని యంత్రాల సహాయంతో భీమ కాలువలో పేరుకుపోయిన జమ్మును తొలగిస్తున్నారు.కాలువలో జమ్ము పేరుకుపోవడంతో సాగునీరు సక్రమంగా ప్రవహించక పంటలు సాగు చేసుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతులు తెలిపారు.గత పదేళ్లుగా కాలువలో జమ్మును తొలగించకపోవడంతో రైతులే తమ సొంత ఖర్చులతో పనులు చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత భీమ కాలువ అధికారులు వెంటనే స్పందించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కోరారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక చొరవ తీసుకొని శ్రీరంగాపూర్ రిజర్వాయర్ నుంచి భీమ కాలువకు సాగునీరు విడుదల చేసి రైతులకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేశారు.పంటలకు సకాలంలో నీరు అందించి రైతుల ఇబ్బందులను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలోజొల్లు పెద్దబాబు, పెద్ద వెంకటరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, కురువ రామచందర్, కురువ రాముడు, లోక రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# విద్యా వైద్యానికి కాంగ్రెస్ సర్కార్ ప్రాధాన్యం

- ఆస్పత్రి నిర్మాణ పనులు భేష్
- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి





**ప్రజా వాయిస్, మానకొండూర్** ( సెప్టెంబర్ 15): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య,వైద్యానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నారని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. మంగళవారం మానకొండూర్ మండల కేంద్రంలో చేపట్టిన 50 పడకల ఆస్పత్రి భవన నిర్మాణ పనులను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన భవన నిర్మాణ పనులను, పనుల నాణ్యత తదితర అంశాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అంతే కాకుండా భవనంలోపల పేషెంట్ల గదులను కూడా ఆయన పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్యాన్ని అందుబాటులో అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 50 పడకల ఆస్పత్రికి నిధులు మంజూరు చేశారని, వీటి నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, వచ్చే సంవత్సరం జూన్ మాసానికల్లా ప్రారంభించేలా ఈ ఆస్పత్రి భవనాన్ని అందుబాటులో ఉంచాలని ఆయన సంబంధిత అధికారులను సూచించారు. ఈ ఆస్పత్రి నిర్మాణానికి ప్రభుత్వం 15 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని, ఇందులో 13 లక్షల వ్యయంతో ఆస్పత్రి భవన నిర్మాణాలు చేపట్టగా, రెండు లక్షల రూపాయలను ఆస్పత్రి ఎక్విప్మెంట్ల కోసం వెచ్చించనున్నారని చెప్పారు. నర్సింగ్ కాలేజీ తీసుకోస్తా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మానకొండూర్ మండలంలో విద్యావ్యాప్తికి పాటుపడుతున్నట్టు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. ఇప్పటికే తిమ్మాపూర్ మండలంలోని యాదవులపల్లికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, గన్నేరువరం మండలానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్, బెజ్జంకి మండలానికి వ్యవసాయ కళాశాలలను మంజూరు చేయించినట్టు ఆయన చెప్పారు. అలాగే నర్సింగ్ కళాశాలను మంజూరు కోసం ప్రయత్నిస్తున్నానని, త్వరలోనే ఆ కళాశాలను కూడా సాధిస్తాన్నీ ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక ఇంజినీర్ విశ్వప్రసాద్, ఏఈ అర్బజ్, మానకొండూర్ తహసీల్దార్, విజయ్ కుమార్, మండల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ సల్మాన్, కాంట్రాక్టర్ మేడి రమేశ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, ప్యాక్స్ చైర్మన్లు ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, నాగిశెట్టి రాజయ్య, రొంటాల లక్ష్మారెడ్డి, పార్టీ నాయకులు మర్రి ఓదెలు యాదవ్, రామిడి తిరుమల్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, రేవెల్లి రాజలింగం, బుర్ర శ్రీధర్ గౌడ్, బోళ్ల మురళీధర్,తోట శ్రీనివాస్, బొంగోని సునిల్, కనకం కుమార్, చిరంజీవి, గూడ మహేందర్, టేకుమల్ల అంజయ్య, ఇర్ఫాన్, కోండ్ర సురేష్, తమ్మిశెట్టి రాజేశ్, కానిగంటి రమేశ్,కనకరాజు, దూలం వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్ర చికిత్సలు సరే! భద్రత ఏది మరి!?

- ప్రభుత్వ దవాఖానాలో అన్ని సర్జరీలు ఒకచోటేనా!
- డెలివరీ కేసులు, మోకాళ్ళ సర్జరీలు ఒకే ప్రదేశంలో నా!?
- నిబంధన ప్రకారమే వైద్యులు విధులు కొనసాగిస్తున్నట్లేనా?
- డెలివరీ అయిన తల్లి బిడ్డలకు ఇన్ఫెక్షన్ సోకితే ఎవరు బాధ్యత అంటూ మండిపాటు
- అత్యవసరమైతే దూర ప్రాంతానికి తరలిస్తున్నారంటూ బాధితులు ఆవేదన
- దినపత్రికలలో కథనాల కోసమే ఈ తెగింపు అంటూ సీనియర్ సిటిజన్లో ఆగ్రహం!



**ప్రజా వాయిస్ అశ్వారావుపేట** అది ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల మరియు 30 పడకల ఆసుపత్రి 29 గ్రామాలకు కల్ప వృక్షం పేదవాడికి వైద్యమె నారాయణ వారికి దైవశాలా కానీ ఆపరేషన్ థియేటర్ మాత్రం ఒక్కటే! అందులోని సర్జరీలు బాలింత కాన్పులు వంటి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్న దవాఖాన అటువంటి దైవశాలలో కొందరు ఉద్యోగస్తులు పత్రిక ప్రకటనల కోసము లేక పేద ప్రజల బాగోగులు కోసమో! తెలియదు కానీ శాస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తున్నారు. అభివృద్ధిలో ముందుకు దూసుకు పోతుంది. అంటూ ప్రచారం కోసమో! తెలియదు గాని ఈమధ్య సోషల్ మీడియాలో పలు పత్రికలలో కథనాలు ప్రసారం చేసిన సందర్భంలో ప్రజానీకానికి అంతులేని అనుమానాలను ఏర్పడ్డాయని చెప్పుకోవచ్చు. నిజానికి ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రి నందు ఆపరేషన్ థియేటర్ సంబంధించిన ప్రదేశాలు వేరువేరుగా గాని లేక కొంత దూరం మరియు నిబంధన ప్రకారం నిర్వహించడం జరుగుతుంది. అటువంటిది ఒకే రూములో ఒకే ప్రదేశంలో ఒకే పనిముట్లతో బాలింతల కాన్పులు మరియు మోకాళ్ళ శాస్త్ర చికిత్సలను నిర్వహించటంతో పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల 30 పడకల ఆసుపత్రి అనేక కార్యక్రమాల్లో ముందుకు దూసుకుపోతున్న మాట వాస్తవమే! అంతే కాకుండా చుట్టుపక్కల 29 గ్రామాలే కాకుండా ఆంధ్ర సరిహద్దు ప్రాంతానికి అతి సమీపంలో ఉండటంతో వేరే ప్రాంతాల నుండి కూడా యాక్సిడెంట్ మరియు విష కీటకాల బారిన పడిన బాధితులు అనేక వ్యాధిగ్రస్తులతో పాటు గర్భిణీలు కూడా ఇటువంటి దవాఖానకు చేరి వైద్యం చేయించుకోవడం సర్వసాధారణమే! అయినప్పటికీ కొన్ని కేసులో మాత్రమే వైద్యులు సాహసించి సేవలందిస్తూ ఉంటారు. మరికొన్ని కేసులను జిల్లాకి తరలించి సూపర్ స్పెషలిస్ట్ ఆసుపత్రికి సిఫార్ చేస్తూ పేదలకు వైద్యం అందించటం మామూలే! ఇదిలా ఉంటే గత పది రోజులలో ప్రాథమిక వైద్యశాల నందు వ్యాధిగాస్తుడికి మోకాలు శాస్త్ర చికిత్స అందించి విజయోత్సవాలు జరుపుకున్న సంఘటనపై పట్టణంలో ప్రజలకు పలు అనుమానాలను దారి తీసే పరిస్థితి ఏర్పడింది. కేవలం 30 పడకల ఆసుపత్రి ఆపరేషన్ థియేటర్ ఒక్కటే సర్జికల్ సిబ్బంది ఉన్నప్పటికీ ఒకే ప్రదేశంలో బాలింతల కానుపుల శాస్త్ర చికిత్స ఎలా చేయడం సాధ్యపడుతుందో అంతు పట్టని పరిస్థితి ఉందంటూ ప్రజానీకం తీవ్రంగా విమర్శిస్తున్నారు. నవ మాసాలు మోసిన తల్లి నవ పసిబిడ్డలకు ఇన్ఫెక్షన్ సోకితే వారి బాధ్యత ఎవరు వహిస్తారు.? అంటూ తీవ్రంగా విమర్శిస్తున్నారు. నిజానికి ఆపరేషన్ థియేటర్ ఒకే ప్రదేశంలో ఉన్నప్పటికీ కొంత భాగంలో కొత్త పరికరాలతో మోకాళ్ళ శాస్త్ర చికిత్సలు అందించాలి! తప్ప బాలింతల కాన్పుల గదులలో ఎలా నిర్వహిస్తారు! సిబ్బంది తెలపాలని నవ శిశువుకు మరియు బాలింతకు ఏదన్నా ఇన్ఫెక్షన్ సోకిన లేక ప్రమాదవశాత్తు ఏదన్న సంభవించిన ఎవరు పూర్తి బాధితులు తీసుకుంటారు తెలపాలంటూ తీవ్రంగా ప్రజలు ఖండిస్తున్నారు. నిజానికి వైద్యము నారాయణ అనే బాధితులకు ప్రభుత్వ దవాఖాన పెద్దదిక్కనే చెప్పుకోవాలి. అయినప్పటికీ అందర్నీ ఒకేచోట ఉంచి శాస్త్ర చికిత్స అందించటం మంచి పద్ధతి కాదేమోనని ఇటువంటి విధానాన్ని ప్రభుత్వ సిబ్బంది గమనించాలని అసలు అటువంటి చికిత్సలు అందించే సందర్భంలో జిల్లా యంత్రాంగానికి సమాచారం ఇచ్చిన దానిని స్వీకరించాలని తదుపరి తగు చర్యలు కూడా చేపట్టే మార్గదర్శకాలు వెతుకుకోవాలని శాస్త్ర చికిత్స అందించే వైద్యులకు జరగబోయే పెను ప్రమాదాలు గూర్చి కూడా తెలియజేయాలని వారు భరోసా ఇచ్చిన పిమ్మటే ఇటువంటి సాహసాలు చేపట్టాలంటూ యావత్తు ప్రజానికం విస్మరించే స్థాయిలో మండిపడుతున్నారు. అంతేకాకుండా ఇటువంటి పరిస్థితి ఏర్పడితే ఐసీయూ రూములో పూర్తి భద్రత నడుమున కొత్త పరికరాలతో తగు జాగ్రత్తలు తీసుకోవాలని అంతేకాకుండా సంబంధిత వైద్యులు కూడా సలహాలు సూచనలు చేపట్టాలని సొంత నిర్ణయాలతో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించరాదని ప్రజానీకం తీవ్రంగా విమర్శిస్తుంది. ఇదిలా ఉంటే గ్రామాలలో అనేక సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఒకేసారి ఒకే సందర్భంలో కేసులు వస్తే అప్పుడు ఎలా నిర్వహిస్తారో తెలపాలని ఏదైనా ముందస్తు ప్రణాళిక లేకుండా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం సభము కాదని పట్టణంలో శాస్త్ర చికిత్సలు ప్రజలకు అందించడం ఒకపక్క సంతోషకరమైనప్పటికీ మరో పక్క మాత్రం కొంచెం భయాందోళన కలిగిస్తున్న సంఘటనలు ఎదురవుతాయని ప్రజానీకం సైతం తీవ్రంగా ఆందోళన చెందుతున్న సందర్భాలు కనిపిస్తున్నాయి.ఇట్టి విషయంపై హాస్పటల్ ప్రాథమిక వైద్యశాల సూపర్నెంట్ డాక్టర్ రాధా రుక్మిణి చరవాణి ద్వారా వివరణ కోరగా అశ్వారావుపేట పట్టణంలో ప్రస్తుతం హెచ్ఐవి పేషెంట్లు కానీ హెచ్ బి ఎస్ పేషెంట్లు కానీ లేరని ఒకవేళ ఉన్న వారిని కొత్తగూడెం తరలిస్తున్నామని ఆపరేషన్ థియేటర్ ఒకటే ఉందని ప్రజల కోసం మేము సర్జరీలు చేయటానికి సిద్ధంగా ఉన్నామని అలాగే చేస్తామని చెప్పటం గమనర్హం.ఇట్టి విషయంపై జిల్లా డి సి హెచ్ రవికుమార్ చరవాణి ద్వారా సంప్రదించగా అశ్వారావుపేట ప్రాథమిక వైద్యశాల నందు ఆపరేషన్ థియేటర్ ఒక్కటే ఉందని అటువంటి వాటిలో శాస్త్ర చికిత్స నిర్వహించే ముందుగా వ్యాధి నిరోధక సంబంధించిన క్రిమిసంహార మందులను వినియోగించడం జరుగుతుందని తదుపరి ఇటువంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని జనరల్ సర్జన్ గైనిక్ సర్జన్ ఒకే చోట నిర్వహించే వీలు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని ఇటువంటి కార్యక్రమాలు రొటీన్ ప్రొసీడింగ్ అని కంటికి సంబంధించిన శాస్త్ర చికిత్సలు మాత్రం వాటిలో నిర్వహించరాదని తెలపడం జరిగింది

## రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా గంగని హరికృష్ణ

**రంగారెడ్డి జిల్లా (ప్రజావాయిస్ ):** జిల్లా కాంగ్రెస్ పార్టీలో గంగని హరికృష్ణకు కీలక బాధ్యతలు దక్కాయి. ఆయనను జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహా రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ.. తనపై పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, పార్టీని బలోపేతం చేసేందుకు కష్టపడి పనిచేస్తానని అన్నారు. కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ, ప్రజల సమస్యలు తన దృష్టికి వస్తే వాటి పరిష్కారం కోసం ముందుండి పోరాడుతానని తెలిపారు.తన నియామకానికి సహకరించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్లకు హరికృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.








## గోపాల్పూర్ రైతుల శ్రమదానం

- కొట్టుకుపోయిన ఫీడర్ ఛానల్ కు ఇసుక బస్తాలతో తాత్కాలిక మరమ్మతులు

**ప్రజా వాయిస్ ఎల్కతుర్తి** ముల్కనూర్ చెరువు మత్తడి నుంచి వచ్చే వరద నీరు గోపాల్పూర్ పెద్ద చెరువులోకి చేరేందుకు గతంలో ఏర్పాటు చేసిన గేట్ వాల్ ఫీడర్ ఛానల్ భారీ వర్షాల కారణంగా కొట్టుకుపోయింది. దీంతో ముల్కనూర్ చెరువు నుంచి వచ్చే నీరు గోపాల్పూర్ పెద్ద చెరువుకు చేరకుండా కొప్పూర్ మీదుగా తాళ్లవాగు ద్వారా ఎల్కతుర్తి మండలం జిలుగుల కోతుల నడుమ తదితర గ్రామాల మీదుగా కమలాపూర్ పెద్ద చెరువులోకి వెళ్ళిపోతున్న పరిస్థితి ఏర్పడింది. ఈ సమస్యను పరిష్కరించేందుకు మంగళవారం గోపాల్పూర్ గ్రామ రైతులు గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా శ్రమదానం చేశారు. కొట్టుకుపోయిన ఫీడర్ ఛానల్ ప్రాంతంలో ఇసుక బస్తాలతో తాత్కాలికంగా అడ్డుకట్ట వేశారు. అలాగే కాలువలో పేరుకుపోయిన చెత్త అడ్డుగా ఉన్న చెట్లు తదితరాలను తొలగించారు. అలాగే ఇది కేవలం తాతకాలిక పరిష్కారం మాత్రమే కావడంతో నీటిపారుదల శాఖ (ఇరిగేషన్) అధికారులు వెంటనే స్పందించి కొట్టుకుపోయిన లీడర్ ఛానల్ ను శాశ్వతంగా పునర్మించాలని ముల్కనూర్ చెరువు నుంచి గోపాల్పూర్ పెద్ద చెరువుకు నీరు సక్రమంగా చేరేలా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు రైతులు కోరుతున్నారు.

# సర్పంచ్ దౌర్జన్యం.. వర్కర్ పై దాడి!

- జీపీ వర్కర్ పై సర్పంచ్ దాడి
- ఎంపీడీవో ఎదుట వర్కర్ల ధర్నా
- కేసు నమోదు చేయాలని డిమాండ్

**ప్రజా వాయిస్, కౌటాల:** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలం ఉట్సూర్ సారంగపల్లి గ్రామపంచాయతీలో మల్టీపర్పస్ వర్కర్ చొప్పదండి సత్తయ్యపై సర్పంచ్ మరియు అతని అనుచరులు దాడికి పాల్పడిన ఘటన కలకలం రేపింది. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తూ, నిందితులపై వెంటనే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బెజ్జూర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట మల్టీపర్పస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు.

### అసలేం జరిగింది?

గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న మల్టీపర్పస్ వర్కర్ చొప్పదండి సత్తయ్యపై సర్పంచ్ అకారణంగా దూషిస్తూ, అతని అనుచరులతో కలిసి దాడికి పాల్పడినట్లు బాధితుడు తెలిపాడు. విధుల్లో ఉన్న ఉద్యోగిపై ఇలా దాడి చేయడం అధికార దుర్వినియోగమేనని వర్కర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసులు

ఈ ఘటనపై బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినప్పటికీ, ఇప్పటి వరకు ఎలాంటి కేసు నమోదు చేయలేదని, నిందితులను అదుపులోకి తీసుకోలేదని యూనియన్ నాయకులు ఆరోపించారు. పోలీసుల తీరుపై మండిపడ్డారు.

### యూనియన్ డిమాండ్లు

దాడికి పాల్పడిన సర్పంచ్ తో పాటు అతని అనుచరులపై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మరియు ఇతర సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలి.బాధిత వర్కర్ కు ప్రభుత్వం న్యాయం చేయాలి మరియు రక్షణ కల్పించాలి.భవిష్యత్తులో గ్రామపంచాయతీ ఉద్యోగులపై ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలి.న్యాయం జరిగే వరకు పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జీపీ యూనియన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పెర్క శ్రీకాంత్, జిల్లా నాయకులు, బెజ్జూర్ మండలంలోని అన్ని గ్రామపంచాయతీల మల్టీపర్పస్ వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలు చేశారు.





## బీసీ కులగణన డిమాండ్‌పై స్పందించని బీజేపీ పార్టీ దిష్టిబొమ్మ దహనం

**ప్రజా వాయిస్, కరీంనగర్ ( సెప్టెంబర్ 15):** దేశవ్యాప్తంగా జరగనున్న జాతి జనగణలో బీసీ కులగణనను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలని, ఓబీసీ కుటుంబాలను లెక్కించాలని, ప్రతి కులానికి యూనిక్ కోడ్ కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘాలు డిమాండ్ చేస్తు ఈ డిమాండ్‌కు మద్దతుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో సెప్టెంబర్ 15న (మంగళవారం) బీజేపీ పార్టీ దిష్టిబొమ్మల దహన కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం పిలుపునిచ్చింది. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని గీతా భవన్ సర్కిల్ వద్ద కరీంనగర్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్ ఆధ్వర్యంలో బీసీ కార్యకర్తలు, సంఘాల ప్రతినిధులు బీజేపీ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కేంద్ర ప్రభుత్వం బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని ఎండగడుతూ, కులగణనలో బీసీ కాలమ్ చేర్చి, శాస్త్రీయ పద్ధతిలో గణన జరగాలని నినాదాలు చేశారు. ప్రధాన డిమాండ్లుగా జాతి జనగణలో బీసీ కులగణన తప్పనిసరిగా చేపట్టాలి, ఓబీసీ కుటుంబాలను లెక్కించి, ప్రతి కులానికి యూనిక్ కోడ్ ఇవ్వాలి. రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించిన బీసీ కాలమ్ తీర్మానానికి బీజేపీ మద్దతు ఇవ్వకపోవడాన్ని ఖండిస్తున్నాము.కేంద్ర ప్రభుత్వం స్పందించి, బీసీల న్యాయమైన డిమాండ్లను అమలు చేసే వరకు ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, స్థానిక కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి పి.టి.సి కి తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనంద్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, బీసీ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు విష్ణు చారి, బీసీ సంక్షేమ సంఘం నాయకులు గోడిషాల రమేష్, పురుషోత్తం ఆశిష్, సుధాకర్, శ్రీనివాస్, వెంకటస్వామి, సంజయ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# కెసిఆర్ పాలన గిరిజనులకు స్వర్ణ యుగం

- మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్
- ఆరు శాతం నుంచి 10 శాతానికి పెంచిన ఘనత కెసిఆర్ దే
- గిరిజన తండాలను గ్రామపంచాయతీలు చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీది
- బీఆర్ఎస్ పార్టీతోనే గిరిజన అభివృద్ధి



**ప్రజా వాయిస్ /నాగార్జునసాగర్:** నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ నివాసంలో ట్రైకార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రామ చంద్రనాయక్ తో కలిసి నియోజకవర్గ గిరిజన ముఖ్య నేతల సమావేశం ఏర్పాటు.సమావేశానికి హాజరైన నియోజకవర్గ గిరిజన సంఘ నేతలు, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు.ఆరు శాతం ఉన్న గిరిజన రిజర్వేషన్లను 10 శాతానికి పెంచుతూ 2022 సెప్టెంబర్ 17న జీవో జారీ చేసిన కెసిఆర్ ప్రభుత్వం గిరిజన రిజర్వేషన్ల కోసం గత కెసిఆర్ ప్రభుత్వం జారీ చేసిన జీవో కు నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నాగార్జునసాగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న గిరిజనులు తమ తండాలలో సమావేశాలు ఏర్పాటు చేసి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడంతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గిరిజనులకు జరుగుతున్న అన్యాయాన్ని ఎత్తిచూపడంతో పాటు గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ పాలనలో గిరిజనులకు జరిగిన మేలును వివరించాలని సూచించడం జరిగింది.

### గిరిజన తండాలను గ్రామపంచాయతీలు చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీది....

మైదాన ప్రాంతంలో గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత కూడా కేసీఆర్దే గిరిజన రిజర్వేషన్లు ఆరు శాతం నుంచి 10 శాతానికి పెంచిన ఘనత కెసిఆర్ దే గిరిజన కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత కూడా బిఆర్ఎస్ పార్టీది ఎస్టి డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ గిరిజనులను నమ్మించి మోసగించింది.గిరిజన, ఎరుకల, ఆదివాసి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నమ్మి గిరిజనులు పూర్తిగా నష్టపోయారు.

### బీఆర్ఎస్ పార్టీతోనే గిరిజన అభివృద్ధి....

సంత్ సేవాలాల్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంతోపాటు గిరిజనుల ఆత్మగౌరవం కోసం హైదరాబాదులోనూ హాలియాలోను గిరిజన భవన్ ఏర్పాటు చేసిన ఘనత కూడా బీఆర్ఎస్ పార్టీదే.నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జయ వీర్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు క్షమాపణ చెప్పాలి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శాసనసభలో మాట్లాడుతూ తిరుమలగిరి సాగర్ మండలంలో భూముల రీ సర్వే సందర్భంగా 14000 ఎకరాలను రీ సర్వే చేస్తే 10,000 ఎకరాలకు మాత్రమే ల్యాండ్ ఉందని మిగిలిన నాలుగు వేల ఎకరాల భూమి దొరలకు సంబంధించినవి అని చెప్పడం విడ్డూరంగా ఉంది.తిరుమలగిరి సాగర్ మండలంలో నూటికి 80% మంది ప్రజలు గిరిజనులే ఉన్నారు. ఈ మండలంలో ఏ గ్రామంలో కూడా దొరలు లేరు కానీ రెవెన్యూ శాఖ మంత్రి తిరుమలగిరి సాగర్ మండలంలో దొరల భూములు ఉన్నాయని చెప్పడం విడ్డూరంగా ఉంది.కెసిఆర్ పాలనలోని గిరిజన అభివృద్ధి కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు....



## రీ సర్వేతో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం

- ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భూ హద్దుల స్పష్టీకరణ
- రీ సర్వేకు రైతులు అవసరమైన పత్రాలతో సహకరించాలి
- పారదర్శకంగా రీ సర్వే ప్రక్రియ.. సందేహాలుంటే రెవెన్యూ అధికారులను సంప్రదించాలి
- ఆర్డీవో రమణారెడ్డి

**ప్రజా వాయిస్, వేములపల్లి:** గత కొంతకాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం భూ రీ సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఆర్డీవో రమణారెడ్డి అన్నారు. మంగళవారం నల్గొండ జిల్లా వేములపల్లి మండల పరిధిలోని అన్నపురెడ్డిగూడెం గ్రామంలో నిర్వహించిన భూ రీ సర్వే అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న భూ రీ సర్వే ద్వారా భూ హద్దులను స్పష్టపరచడంతో పాటు భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. రీ సర్వే సమయంలో రైతులు అవసరమైన పత్రాలతో అధికారులకు సహకరించాలని కోరారు. భూ రీ సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తామని, రైతులకు ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత రెవెన్యూ అధికారులను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హేమలత, సర్పంచ్ చల్లా శ్రీదేవి, ఉపసర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గలీజు నీళ్లు.. రోగాల పాలు!

- రామగుండం కార్పొరేషన్ 12వ డివిజన్ లో కలుషిత నీటి సరఫరా
- 25 రోజులుగా నరకయాతన.. పట్టించుకోని అధికారులు
- తాగునీటిలో డ్రైనేజీ వ్యర్థాలు
- రోగాల బారిన పడుతున్న చిన్నారులు, వృద్ధులు
- వెంటనే పరిష్కరించాలని ప్రజాసంఘాలు, జనహిత డిమాండ్





**ప్రజా వాయిస్ గోదావరిఖని** తాగునీటి కొళాయి విప్పితే చాలు.. మురుగు నీటి కంపు కొడుతోంది.. పైపుల ద్వారా శుద్ధి చేసిన నీరు రావాల్సింది పోయి, డ్రైనేజీ నీళ్లు కలుషితమై సరఫరా అవుతున్నాయి. ఈ నీటిని తాగలేక, వాడలేక కనీసం ముక్కు మూసుకోకుండా ఇంట్లో కూర్చోలేని దుస్థితి ఏర్పడింది అని రామగుండం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 12వ డివిజన్ (ఇంటి నంబర్ 9-3-342 ఏరియా) ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత 20 నుంచి 25 రోజులుగా 12వ డివిజన్‌లోని పలు వీధుల్లో నల్లాల ద్వారా మురుగు నీరు, దుర్వాసనతో కూడిన కలుషిత నీరు సరఫరా అవుతోంది. ఈ విషయమై స్థానిక కార్పొరేటర్‌కు, మునిసిపల్ వాటర్ వర్క్స్ అధికారులకు, సూపర్వైజర్లకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని బాధితులు వాపోతున్నారు. అధికారులు వచ్చి తూతూ మంత్రంగా చూసి వెళ్లడమే తప్ప సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం లేదని మండిపడుతున్నారు. స్థానిక మహిళలు మాట్లాడుతూ మా ఇంట్లో ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. నెల రోజులుగా నల్లా నీళ్లు గలీజు వాసన వస్తున్నాయి. అసలు వాడటానికే రావడం లేదు. అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. రేపు ఏమైనా జబ్బులు వచ్చి పిల్లల ప్రాణాల మీదకు వస్తే ఎవరు బాధ్యత వహిస్తారు. నల్లా తిప్పిన ప్రతిసారి కంపు కొడుతుంటే తలుపులు మూసుకొని ఇంట్లో కూర్చోవాల్సి వస్తోంది. చిన్న పిల్లలకు డయేరియా, మలేరియా వంటి రోగాలు వస్తాయని భయపడుతున్నాం.

### ప్రజాధనం వృధా.. అధికారుల నిమ్మకు నీరెత్తిన వైఖరి

ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి ఎంతో వ్యయప్రయాసల ఓర్చి, విద్యుత్ బిల్లులు ఖర్చు చేసి తెస్తున్న మంచి నీరు ఇలా డ్రైనేజీ నీటితో కలిసి డ్రెయిన్లలోకి వృధాగా పోతుండటంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కలుషిత నీటిని బాటిళ్లలో పట్టి అధికారులకు చూపించినా స్పందన లేకపోవడం గమనార్హం. కలుషిత నీటి కారణంగా ఏరియాలో విరేచనాలు, డయేరియా వంటి అంటురోగాలు ప్రబలే ప్రమాదం ఉందని, తక్షణమే జిల్లా కలెక్టర్, మునిసిపల్ కమిషనర్ చొరవ తీసుకుని లీకేజీలను అరికట్టి, స్వచ్ఛమైన తాగునీరు అందించాలని 12వ డివిజన్ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## టీచర్ రాకపోతే బడికి తాళమేనా..?

- నవాబుపేట్ విద్యాశాఖ తీరుపై ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆగ్రహం
- ఎంఈఓ కార్యాలయం, జడ్పీహెచ్ఎస్ లో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీలు
- హాజరు రికార్డులపై మండిపాటు..డిప్యూటేషన్లపై ఆరా

**ప్రజావాయిస్/వికారాబాద్ జిల్లా బ్యూరో:** విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన విద్యాశాఖలో నిర్లక్ష్యానికి తావులేదని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. మంగళవారం నవాబుపేట్ మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం, జడ్పీహెచ్ఎస్ పాఠశాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఎంఈఓ కార్యాలయంలో హాజరు రికార్డుల నిర్వహణ సక్రమంగా లేకపోవడంపై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎంఈఓను ఫోన్‌లో సంప్రదించేందుకు ప్రయత్నించినా స్పందించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని జడ్పీ సీఈవో, జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ దృష్టికి ఫోన్ ద్వారా తీసుకెళ్లారు.ఉపాధ్యాయుల డిప్యూటేషన్ల విషయంలో నిబంధనలు పాటించాలని, బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులు తమకు కేటాయించిన పాఠశాలల్లోనే విధులు నిర్వహించేలా చూడాలని సూచించారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ, క్షేత్రస్థాయి సమస్యలను పరిష్కరించాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

### ఒక్క టీచర్ సెలవుతో పాఠశాలకే తాళం

నాగిరెడ్డిపల్లిలో విద్యార్థులకు తప్పని నిరీక్షణ.. ఎంఈఓ స్పందించలేదని గ్రామస్థుల ఆగ్రహంనాగిరెడ్డిపల్లి గ్రామంలోని పాఠశాలలో ఉన్న ఒక్క ఉపాధ్యాయుడు సెలవు పెట్టడంతో పాఠశాలకు తాళం వేసిన పరిస్థితి నెలకొంది. ఉదయాన్నే పాఠశాలకు చేరుకున్న విద్యార్థులు తలుపులు తెరుచుకోకపోవడంతో కొంతసేపు వేచి చూసి చివరకు ఇళ్లకు వెళ్లిపోయారు.ఉపాధ్యాయుడు సెలవులో ఉన్నప్పుడు ప్రత్యామ్నాయ బోధనా ఏర్పాట్లు చేయకపోవడంపై తల్లిదండ్రులు, గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై స్థానిక సర్పంచ్ గొల్ల శేఖర్, గ్రామస్థులు ఎంఈఓ అబ్దుల్ రహమాన్‌ను ఫోన్‌లో సంప్రదించినా స్పందించలేదని ఆరోపించారు. విద్యార్థుల చదువుకు ఆటంకం కలగకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.





## రాయపోల్‌లో వేయేళ్ల రాతి గణపతి

- రాష్ట్రకూటుల కాలం నాటిది
- లలితాసనంలో కొలువుదీరిన విగ్రహం

**ప్రజా వాయిస్ దుబ్బాక/** దౌల్తాబాద్ సెప్టెంబర్ 15: సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రంలోని భారీ ఏకశిలపై చెక్కిన ఈ విగ్రహం ఎంతోకాలంగా పూజలందుకుంటుంది.రాయపోల్‌లోని గణపతి ఆలయ ప్రాంగణంలో ఉన్న శాసనం ఈ విగ్రహ చరిత్రకు కీలక ఆధారంగా భావిస్తున్నారు. ప్రచురితమైన చారిత్రక వివరాల ప్రకారం.. కళ్యాణీ చాళుక్య చక్రవర్తి ఆహవనమల్ల మొదటి సోమేశ్వరుడి కాలానికి చెందిన శాసనంలో గణపతి విగ్రహానికి సంబంధించి క్రీ.శ. 1048 నాటి ప్రస్తావన ఉన్నట్లు తెలుస్తోంది. అప్పట్లో రాయపోల్‌ను 'రావిప్రోలు'గా పిలిచేవారని, గావుండ హువిన అనే రాజు కుమారుడు జువ్విరెడ్డి ఈ గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించినట్లు చారిత్రక కథనాల్లో పేర్కొన్నారు. అయితే గణపతి విగ్రహం కాల నిర్ధారణ విషయంలో మరో ఆసక్తికరమైన అంశం ఉంది. విగ్రహ శిల్పశైలి, లలితాసన భంగిమ, నిర్మాణ లక్షణాలను పరిశీలించిన కొందరు చరిత్ర పరిశోధకులు ఇది 8–9వ శతాబ్దాల రాష్ట్రకూటుల కాలానికి చెందినదై ఉండవచ్చని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో శాసనంలో కనిపించే కాలం, శిల్పశైలిని బట్టి అంచనా వేసే కాలం మధ్య తేడా కనిపిస్తోంది. అందువల్ల విగ్రహాన్ని ఖచ్చితంగా క్రీ.శ. 1048 నాటిదిగా నిర్ధారించడానికి ముందు శాసనాన్ని పురావస్తు, శాసన నిపుణులు అధికారికంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. ఈ రాతి గణపతి విగ్రహం ఐదడుగులకు పైగా ఎత్తులో ఉండటంతో పాటు లలితాసనంలో దర్శనమివ్వడం ప్రత్యేకతగా చెబుతున్నారు. ఆలయ పరిసరాల్లో చాళుక్య, రాష్ట్రకూటుల కాలానికి చెందినవిగా భావిస్తున్న మరికొన్ని శిల్పాలు, వీరగల్లులు కూడా ఉన్నట్లు పరిశోధకుల పరిశీలనలో వెల్లడైనట్లు సమాచారం.ప్రస్తుతం రాతి గణపతి ఉన్న ప్రాంతంలో ఆలయాన్ని నిర్మించి నిత్యపూజలు నిర్వహిస్తున్నారు. ఆలయం వెలుపల భారీ రాతి ధ్వజస్తంభాన్ని అప్పట్లోనే ఏర్పాటు చేశారు. రాష్ట్రకూటులు, అనంతరం కళ్యాణీ చాళుక్యుల ప్రభావాన్ని చాటే చారిత్రక ఆనవాళ్లు రాయపోల్ ప్రాంతంలో ఉన్న నేపథ్యంలో పురావస్తు శాఖ అధికారులు, శాసన నిపుణులు సమగ్రంగా పరిశీలిస్తే ఈ ప్రాంత చరిత్రకు సంబంధించిన మరిన్ని ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## ఇంజనీర్ల సేవలే దేశాభివృద్ధికి కీలకం

- మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు ఘన నివాళులు
- ఇంజనీర్ల దినోత్సవంలో ఎస్ ఈ నరేందర్ రెడ్డి
- బెస్ట్ ఎంప్లాయీస్ , క్రీడాకారులకు పురస్కారాలు
- ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు అందించడమే లక్ష్యం

**ప్రజా వాయిస్ హన్మకొండ/హసన్‌పర్తి:** ఇంజనీర్ల సేవలు దేశ అభివృద్ధిలో అత్యంత కీలకమని మిషన్ భగీరథ ఎస్ఈ నరేందర్‌రెడ్డి అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన మౌలిక వసతులు కల్పించడంలో ఇంజనీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని మంగళవారం చింతగట్టులోని కేసీ కెనాల్ కార్యాలయంలో ఇంజనీర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్ఈలు చల్మారెడ్డి, కరుణాకర్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ఆనకట్టలు, డ్యాములు, డ్రైనేజీల నిర్మాణంలో విశ్వేశ్వరయ్య అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఇంజనీరింగ్ రంగానికి ఆయన చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.ప్రజలకు మెరుగైన రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సౌకర్యాలు, ఇతర మౌలిక వసతులు అందించేందుకు ఇంజనీరింగ్ విభాగాల అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీటిని అందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం బెస్ట్ ఎంప్లాయీస్ అవార్డులు అందుకున్న ఇంజనీర్లతో పాటు ఇంజనీర్స్ డే సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు మెడల్స్, ట్రోఫీలు, బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటపతి, జనరల్ సెక్రటరీ రాజు, హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు ప్రవళిక, జనరల్ సెక్రటరీ ప్రవీణ్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు శ్రావణ్, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ విభాగాల అధికారులు, గజా, ఎన్‌సీసీ, కేవీఎన్ఆర్ తదితర ఏజెన్సీల ప్రతినిధులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



## అశోక్ హోటల్ లో ఆహార భద్రత అధికారుల ఆకస్మిక తనిఖీలు

**ప్రజా వాయిస్ హన్మకొండ జిల్లా ప్రతినిధి** హనుమకొండలోని అశోక్ హోటల్ లో జాతీయ ఆహార భద్రత అధికారులు మంగళవారం ఉదయం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.హోటల్‌కు సంబంధించి పలు ఫిర్యాదులు అందిన నేపథ్యంలోనే అధికారులు అకస్మికంగా తనిఖీలు చేపట్టినట్లు సమాచారం.హోటల్‌లో ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, వంటగది నిర్వహణ, ఆహార భద్రత నిబంధనల అమలు తదితర అంశాలను అధికారులు పరిశీలించినట్లు తెలుస్తోంది. హోటల్‌లో వినియోగిస్తున్న ఆహార పదార్థాలు, వాటి నిల్వ విధానం తదితర అంశాలపై కూడా అధికారులు వివరాలు సేకరించినట్లు సమాచారం.తనిఖీల అనంతరం అధికారులు ఏయే అంశాలను గుర్తించారు? ఏమైనా నమూనాలు సేకరించారా? నిబంధనల ఉల్లంఘనలు ఉన్నాయా? అనే విషయాలపై అధికారికంగా పూర్తి వివరాలు వెల్లడించాల్సి ఉంది.




## ఉద్యోగ జీవితానికి గుర్తుగా వాటర్ డిస్పెన్సర్ వితరణ

- విరమణ అనంతరం అభిమానం చాటిన వెన్న ఉదయ సేత్

**జూలూరుపాడు, ప్రజా వాయిస్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రికార్డు అసిస్టెంట్‌గా విధులు నిర్వహించి, గత నెల 31న ఉద్యోగ విరమణ పొందిన వెన్న ఉదయ సేత్ తన ఉద్యోగ జీవితానికి గుర్తుగా పాఠశాల సిబ్బందికి ఉపయోగపడే విధంగా 16 వేల రూపాయల విలువైన వోల్టాస్ వాటర్ డిస్పెన్సర్, మినీ ఫ్రిజ్ ను మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి లక్ష్మీనరసయ్య కి అందజేశారు. ఈ సందర్భంగా వెన్న ఉదయ సేత్ మాట్లాడుతూ తాను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించిన కాలంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది తనను ఎంతో ఆప్యాయంగా, అభిమానంతో, గౌరవంగా చూసుకున్నారని తెలిపారు. పాఠశాలతో తనకు ఏర్పడిన ఆత్మీయ అనుబంధానికి గుర్తుగా ఈ వాటర్ డిస్పెన్సర్ ను అందజేస్తున్నట్లు తెలిపారు.ఉద్యోగ విరమణ అనంతరం కూడా పాఠశాల పట్ల తనకున్న అభిమానం, ఆత్మీయతను చాటుతూ సిబ్బంది ఉపయోగార్థం విలువైన వాటర్ డిస్పెన్సర్ ను అందజేయడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి లక్ష్మీనరసయ్య, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది వెన్న ఉదయ సేత్ ని అభినందిస్తూ, హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన సేవలను, పాఠశాల పట్ల చూపిన అభిమానాన్ని పాఠశాల సిబ్బంది కొనియాడారు.



## బడులే ఆధునిక దేవాలయులు

- విద్యతో సమాజ మార్పులు విద్య శక్తివంతమైన ఆయుధం రాష్ట్ర మంత్రి సీతక్క
- 5 కోట్లతో కామారెడ్డి జెడ్పీ ఉన్నత పాఠశాల భవనం శంకుస్థాపన

**ప్రజావాయిస్ కామారెడ్డి జిల్లాప్రతినిధి**/బడులే ఆధునిక దేవాలయులు అని రాష్ట్ర పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, ఉమ్మడి నిజామాబాద్ ఇంచార్జి మంత్రి దనసరి అనసూయ సీతక్క చెప్పారు. విద్యుత్ సంపూర్ణ సమాజం మార్పు సంభవిస్తుందన్నారు. విద్య సమాజంలో అత్యంత శక్తివంతమైన ఆయుధం అన్నారు. తెలంగాణ విద్య మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ కామారెడ్డి జిల్లా పరిషత్ పాఠశాల నూతన భవనం శంకుస్థాపన చేశారు. మంత్రి మాట్లాడుతూ విద్యాలయాలు ఆధునిక దేవాలయాలు అన్నారు. నేటి విద్యార్థులు సెల్‌ఫోన్లతో దారి తప్పుతున్నారని గతంలో బడి ఆటపాటలు గురువులు శిక్షణతో విద్యాభజన చేస్తే చేశారని నేడు సెల్‌ఫోన్లతో విద్యార్థులు కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు చదువుతూ ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చు అన్నారు. ఫోన్లు చూస్తూ విద్యార్థులు సమయం వృధా చేసుకుంటున్నారు అన్నారు ఎప్పటికీ సెల్‌ఫోన్ వాడకం విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతిస్తుంది అన్నారు. పిల్లల బాధ్యత టీచర్లు శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థులు బాగా చదివితే కలెక్టర్ ఇంజనీర్లు ఎస్పీలు మంత్రులుగా బాగుపడతారన్నారు. కామారెడ్డి జిల్లా పరిషత్ బాలుర పాఠశాల వందేళ్లు నిలిచేలా నాణ్యతతో నిర్మించాలని మంత్రి ఆకాంక్షించారు. గుడి కంటే బడులు ముఖ్యమన్నారు. బడుల ద్వారానే సంపూర్ణ సమాజ మార్పు జరుగుతుందని విద్య శక్తివంతమైన ఆయుధమని నెల్సన్ మండేలా చెప్పారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య రంగానికి పెద్ద పీట వేస్తున్నారని అధిక నిధులు కేటాయిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలో ఉదయం అల్పాహారం మధ్యాహ్న భోజనం స్కూల్ కిట్లు యంగ్ ఇండియా సమీకృత పాఠశాలలు స్కూల్ కిట్లు తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నారని కితాబు ఇచ్చారు. విద్య సమాజంలో అత్యంత శక్తివంతమైన ఆయుధం అన్నారు. బాగా చదివి విద్యలో పట్టు సాధిస్తే దేనినైనా సాధించవచ్చు అని రాష్ట్ర మంత్రి సీతక్క విద్యార్థిలకు ఉద్బోధించారు టీచర్లు బాధ్యతతో వ్యవహరించి విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యాబుద్ధులు నేర్పించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ అడ్వైజర్ షబ్బీర్, జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్ జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఎస్పీ రాజేష్ చంద్ర ,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ,కామారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ ఉమారాణి శ్రీనివాస్ అధికారులు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పేరుని ఇరేని సందీప్ కాంగ్రెస్ నేతలు కౌన్సిలర్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు సింగల్ విండో అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం విక్రయాలపై ఎక్సైజ్ దాడులు

ప్రజావాయిస్ ఎల్లారెడ్డిపేట / సిరిసిల్లఎల్లారెడ్డిపేట మండలంలోని ఆల్మాస్‌పూర్ తండా, గుంటపల్లి చెరువు తండా, కిస్తునాయక్ తండా, అక్కపల్లి తండాల్లో మంగళవారం ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు ఆల్మాస్‌పూర్ తండాలో రెండు అక్రమ గుడుంబా కేసులు నమోదు చేసి ఇద్దరిని అరెస్టు చేశారు వారి నుంచి 6 లీటర్ల అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నారు అలాగే 100 లీటర్ల బెల్లం పులుపు (ఎఫ్ జే వాష్)ను అక్కడికక్కడే ధ్వంసం చేశారు ఈ దాడుల్లో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ విజేందర్ రెండ్ల, హెడ్ కానిస్టేబుల్ మోసీన్, కానిస్టేబుళ్లు కరుణాకర్, వర్మ, ప్రేమలత పాల్గొన్నారు.



## ఎంబీబీఎస్ అడ్మిషన్ల కన్వీనర్ కోటా సెకండ్ ఫేజ్ సీట్ల కేటాయింపు

- 19వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు కాలేజీల్లో చేరేందుకు గడువు
- మేనేజ్ మెంట్ కోటా ఎంబీబీఎస్/బీడీఎస్ ఫస్ట్ ఫేజ్ సీట్ల కేటాయింపు కూడా విడుదల
- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోధర్



**ప్రజా వాయిస్,సంగారెడ్డి :** 2026–27 విద్యా సంవత్సరానికి ఎంబీబీఎస్ అడ్మిషన్ల కన్వీనర్ కోటా సెకండ్ ఫేజ్ సీట్ల కేటాయింపును కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ (KNRUHS) మంగళవారం విడుదల చేసింది. కాలేజీల వారీగా సీట్ల కేటాయింపు వివరాలను యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది.కన్వీనర్ కోటా సెకండ్ ఫేజ్‌లో సీట్లు పొందిన విద్యార్థులు సెప్టెంబర్ 19 సాయంత్రం 4 గంటలలోపు తమకు సీట్లు కేటాయించిన కాలేజీల్లో చేరాలి. చేరే సమయంలో ఒరిజినల్ సర్టిఫికెట్లు, బాండ్లు, ఇతర అవసరమైన పత్రాలను సమర్పించాలని యూనివర్సిటీ తెలిపింది. అలాగే, మేనేజ్‌మెంట్ కోటా కింద ఎంబీబీఎస్/బీడీఎస్ సీట్ల ఫస్ట్ ఫేజ్ కేటాయింపులను కూడా యూనివర్సిటీ విడుదల చేసింది. ఈ కేటగిరీలో సీట్లు పొందిన విద్యార్థులు సెప్టెంబర్ 19 సాయంత్రం 6 గంటలలోపు తమకు సీట్లు కేటాయించిన కాలేజీల్లో చేరాలి. అవసరమైన ఒరిజినల్ సర్టిఫికెట్లు, బాండ్లు, ఇతర పత్రాలను సమర్పించి అడ్మిషన్ పూర్తి చేసుకోవాలని యూనివర్సిటీ సూచించింది.మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ షెడ్యూల్ ప్రకారం 2026–27 విద్యా సంవత్సరానికి ఎంబీబీఎస్, బీడీఎస్ అకడమిక్ సెషన్ సెప్టెంబర్ 15 నుంచి ప్రారంభమైందని యూనివర్సిటీ తెలిపింది. విద్యార్థులు నిర్ణీత గడువులో తమ అడ్మిషన్లను పూర్తి చేసుకోవాలని సూచించింది.

## జాబ్ మేళాల పేరుతో.. యువతకు మాయాజాలం

- కాంగ్రెస్ జాబ్ క్యాలెండర్ ఏమైంది?
- 67,763 ఉద్యోగాల భర్తీ ప్రచారంలో వాస్తవమెంత.?
- ప్రభుత్వ ఖాళీలు దాచిపెట్టి ప్రైవేట్ కొలువులపై హడావుడి
- హుజూర్ నగర్ జాబ్ మేళాలపై శ్వేతపత్రం విడుదల చేయాలి:
- బొల్లం మల్లయ్య యాదవ్



**ప్రజా వాయిస్,కోదాడ:**కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతను పక్కదారి పట్టించేందుకే జాబ్ మేళాల పేరుతో హడావుడి చేస్తోందని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆరోపించారు. జాబ్ మేళాలకు తమ వ్యతిరేకత లేదని.. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రభుత్వ ఉద్యోగాల హామీలను అమలు చేయకుండా ప్రైవేట్ ఉద్యోగాలను చూపిస్తూ ప్రచారం చేసుకోవడాన్నే ప్రశ్నిస్తున్నామని తెలిపారు.ఏడాదికి రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను విస్మరించిందని విమర్శించారు. ప్రభుత్వం 67,763 ఉద్యోగాలు భర్తీ చేసినట్లు చెబుతున్నప్పటికీ.. కాంగ్రెస్ నోటిఫికేషన్ల ద్వారా భర్తీ అయినవి 16,978 మాత్రమేనని, గత బీఆర్ఎస్ ప్రభుత్వ నోటిఫికేషన్ల ద్వారా 50,785 ఉద్యోగాలు భర్తీ అయ్యాయని పేర్కొన్నారు.

### ఖాళీలు 19 వేలు.. భర్తీ 7,437నా..?

రాష్ట్రంలో 19 వేల పోలీసు పోస్టులు ఖాళీగా ఉన్నాయని డీజీపీ ప్రకటించినప్పటికీ కేవలం 7,437 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ ఇవ్వడంపై మల్లయ్య యాదవ్ ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన రూ.4 వేల నిరుద్యోగ భృతి ఇప్పటి వరకు అమలు కాలేదని విమర్శించారు.

### ప్రభుత్వ పోస్టులపై ఎందుకు నోటిఫికేషన్లు లేవు.?

హుజూర్‌నగర్, కోదాడ పరిధిలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు ఉన్నాయని.. వాటిని జిల్లా ఉపాధి కార్యాలయం ద్వారా పారదర్శకంగా భర్తీ చేయకుండా తెరవెనుక నియామకాలు ఎందుకు చేస్తున్నారని నిలదీశారు. అర్హులైన నిరుద్యోగులకు అవకాశం కల్పించేందుకు పత్రికల్లో నోటిఫికేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### ఉత్తమ్ కు బహిరంగ సవాల్

హుజూర్‌నగర్‌లో నిర్వహించిన జాబ్ మేళాల్లో ఎంతమంది రిజిస్టర్ చేసుకున్నారు ఎంతమందికి వాస్తవంగా ఉద్యోగాలు వచ్చాయి. అనే పూర్తి వివరాలతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శ్వేతపత్రం విడుదల చేయాలని బొల్లం మల్లయ్య యాదవ్ సవాల్ విసిరారు. కేవలం కంపెనీల ప్రతినిధులతో ఫోటోలు దిగడం, పేపర్లలో ప్రచారం చేసుకోవడం కోసమే జాబ్ మేళాలు నిర్వహిస్తున్నారా అని ప్రశ్నించారు.



## స్మార్ట్‌గా మారిన రేషన్ కార్డులు


- రాజేంద్రనగర్ లో లబ్ధిదారులకు కార్డుల పంపిణీ
- 1.23 లక్షల కుటుంబాలకు ప్రయోజనం
- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**ప్రజా వాయిస్/రాజేంద్రనగర్:** రేషన్ కార్డులను ఆధునీకరించి పేదలకు సంక్షేమ పథకాలను మరింత పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. మంగళవారం రాజేంద్రనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను ఆయన పంపిణీ చేశారు.నియోజకవర్గంలో ప్రస్తుతం ఉన్న సుమారు 1.23 లక్షల రేషన్ కార్డులను స్మార్ట్ కార్డులుగా మార్చి లబ్ధిదారులకు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.డిజిటల్ విధానంతో రేషన్ సరుకుల పంపిణీ మరింత పారదర్శకంగా జరగడంతో పాటు,ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులకు చేరేందుకు వీలవుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రేషన్ కార్డులు లేని అర్హుల నుంచి కొత్తగా దరఖాస్తులు స్వీకరించిందన్నారు.ఈ ప్రక్రియ ద్వారా నియోజకవర్గంలో సుమారు 60 వేల మంది కొత్తగా రేషన్ కార్డుల్లో సభ్యులుగా నమోదయ్యే అవకాశం లభించిందని చెప్పారు.పేదల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని,అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే తెలిపారు.స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారులకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా అందుతాయని అన్నారు.కార్యక్రమంలో రాజేంద్రనగర్ తహసీల్దార్ రాములు, పౌరసరఫరాల శాఖ అధికారి పుల్లయ్య, గండిపేట్,శంషాబాద్ మండలాల రెవెన్యూ అధికారులు,స్థానిక నాయకులు,కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బాలికపై అత్యాచార ఘటన ఖండన

### నిందితుడికి కఠిన శిక్ష విధించాలని ఏఐడీడబ్ల్యూఏ, వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

**ప్రజా వాయిస్ కగజ్ నగర్ కొమరం** భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని అశోక్‌నగర్ కాలనీలో ఐదేళ్ల బాలికపై మేనమామ అత్యాచారానికి పాల్పడిన ఘటనను ఖండిస్తూ అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఏఐడీడబ్ల్యూఏ), తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మంగళవారం డీఎస్పీకి వినతిపత్రం అందజేశాయి.నిందితుడిని చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని, బాలికకు రక్షణ కల్పించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. చిన్నారులపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.కాగజ్‌నగర్ ప్రాంతంలో మద్యం, గంజాయి విక్రయాలు పెద్దఎత్తున జరుగుతున్నాయని, వాటిని అరికట్టేందుకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టాలని, మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. మహిళలు, బాలికల భద్రతపై పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఐడీడబ్ల్యూఏ ప్రధాన కార్యదర్శి దుర్గం అనిత, కోశాధికారి షహీన్ సుల్తానా, జిల్లా కమిటీ సభ్యురాలు సులోచన, తెలంగాణ తదితరులు పాల్గొన్నారు.





## బెజ్జూర్‌లో సర్పంచ్ దాడి ఘటన ఎంపీడీవో కార్యాలయం ఎదుట సిఐటియు ధర్నా

### సర్పంచ్ తొలగింపు డిమాండ్

**ప్రజా వాయిస్ బెజ్జూర్కొమరం భీమ్** ఆసిఫాబాద్ జిల్లా, బెజ్జూర్ మండలం ఎంపీడీవో కార్యాలయం ఎదుట తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.సలుగుపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీహరి, తన కుమారులు, ఇద్దరు అనుచరులతో కలిసి శుక్రవారం సాయంత్రం మల్టీపర్పస్ వర్కర్ సత్తయ్యపై దాడి చేశారని, ఇందులో తీవ్ర గాయాలు అయ్యాయని ధర్నాలో ఆరోపించారు. అడ్డుకోబోయిన సత్తయ్య కూతురిని కూడా కొట్టారని, ఉప సర్పంచ్ ఇంటి ముందు కూడా దాడి చేశారని తెలిపారు.2018 పంచాయతీ చట్ట ప్రకారం విధి నిర్లక్ష్యం, చట్ట విరుద్ధ చర్యలకు పాల్పడిన సర్పంచ్‌ను తొలగించే అధికారం జిల్లా కలెక్టర్‌కు ఉందని గుర్తు చేస్తూ, సర్పంచ్ శ్రీహరిని వెంటనే పదవి నుంచి తొలగించాలని గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మోరేశ్వర్, రాష్ట్ర కార్యదర్శి పెరిక శ్రీకాంత్ డిమాండ్ చేశారు. డిమాండ్ నెరవేరకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని, జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు అజిత్, వసంత్, మండలంలోని పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## సత్యనారాయణకు కాంగ్రెస్ పార్టీ పగ్గాలు

**మొయినాబాద్:** మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీకి కొత్త అధ్యక్షుడిగా బొలిగిద్ద సత్యనారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహా రెడ్డి, నియోజకవర్గం ఇంచార్జ్ భీమ్ భరత్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.మండలంలో పార్టీని గ్రామగ్రామాన బలోపేతం చేసేందుకు కష్టపడి పనిచేస్తానని సత్యనారాయణ తెలిపారు. కార్యకర్తలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రజల కష్టాలు, స్థానిక సమస్యలపై ముందుండి పోరాడుతానని అన్నారు.తన నియామకానికి సహకరించిన చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పామెన భీమ్ భారత్, టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరి సతీష్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.మండలంలోని ప్రతి గ్రామంలో పార్టీ కార్యకర్తలను కలుపుకొని ముందుకు సాగుతూ, క్షేత్రస్థాయిలో కాంగ్రెస్‌కు మరింత బలం తీసుకొచ్చేలా పనిచేస్తానని సత్యనారాయణ పేర్కొన్నారు.

## మిషన్ భగీరథ నీరు వృథాగా పోతున్న, పట్టించుకోని సంబంధిత అధికారులు

**ప్రజా వాయిస్ / పెద్దవూర:** నల్గొండ జిల్లా పెద్దవూర మండలంలోని పోతునూరు గ్రామ పరిధిలో మిషన్ భగీరథ పైపైన్ పగిలిపోయి రోజుల తరబడి మంచినీరు వృథాగా పోతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోతునూరు గ్రామ స్టేజీ వద్ద టోల్ గేట్ పక్కన, అలాగే గట్టు నెమలి పూర్ స్టేజీ సమీపంలో మిషన్ భగీరథ మంచినీటి పైపైన్ పగిలిపోయి చాలా రోజులుగా నీరు రోడ్లపైకి వచ్చి వృథాగా పోతోందని గ్రామస్తులు తెలిపారు. ఈ విషయాన్ని పలుమార్లు మిషన్ భగీరథ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు మరమ్మతులు చేపట్టలేదని పేర్కొన్నారు.పైప్లైన్ పగిలిపోవడంతో ఒకవైపు విలువైన తాగునీరు వృథా అవుతుండగా, మరోవైపు గ్రామ ప్రజలకు, పరిసర ప్రాంతాల ప్రజలకు మంచినీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అధికారులు వెంటనే



స్పందించి పగిలిన పైపైన్లకు మరమ్మతులు చేపట్టి నీటి వృథాను అరికట్టడంతో పాటు గ్రామాలకు సక్రమంగా మంచినీటి సరఫరా చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రజల సమస్యపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు, మీడియా ప్రతినిధుల ద్వారా విజ్ఞప్తి చేస్తున్నారు.



## హనుమకొండలో పెను ప్రమాదం తప్పింది

### బస్సు వేగానికి భారీ వృక్షం నేలకొరిగి ఆటోలు, ద్విచక్ర వాహనాలు ధ్వంసం

**ప్రజా వాయిస్ హన్మకొండ జిల్లా ప్రతినిధి** హనుమకొండ పబ్లిక్ గార్డెన్ మూలమలుపు వద్ద పెను ప్రమాదం తప్పింది. సిరిసిల్ల డిపోకు చెందిన TS 23 T 8923 ఎక్స్‌ప్రెస్ బస్సు హనుమకొండ వైపు వస్తుండగా అతివేగంగా మలుపు తిరిగిన సమయంలో విద్యుత్ వైర్లు చుట్టుకోవడంతో సమీపంలోని భారీ వృక్షం నేలకొరిగింది.వృక్షం కూలడంతో అక్కడ పార్క్ చేసి ఉన్న రెండు ఆటోలు, రెండు ద్విచక్ర వాహనాలు నుజ్జునుజ్జయ్యాయి. అయితే అదృష్టవశాత్తు ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రాణహాని లేదా గాయాలు కాకపోవడంతో స్థానికులు, ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.బస్సు అతివేగంగా నడపడం, డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం చోటు చేసుకుందని బస్సులోని ప్రయాణికులు ఆరోపించారు. ఘటనతో కొద్దిసేపు అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.సమాచారం అందుకున్న కాజీపేట ట్రాఫిక్ సీఐ వెంకటరత్నం వెంటనే ఘటనాస్థలికి చేరుకున్నారు. బస్సుపై పడిన చెట్లను తొలగించి, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.



## కాగితపు పడవలతో బీజేపీ నాయకుల వినూత్న నిరసన

- డబుల్ రోడ్డు సమస్య పరిష్కారం కోసం ధర్నా చేసి ముప్పై రోజులు గడిచింది
- ఎమ్మెల్యే, ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటు
- డబుల్ రోడ్డు పనులు పూర్తి చేయకుంటే ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడిస్తాం

**ప్రజా వాయిస్, గన్నేరువరం** ( సెప్టెంబర్ 15):కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం గుండ్లపల్లి – పొత్తూరు డబుల్ రోడ్డు శాశ్వత పరిష్కారం కావాలని బీజేపీ నాయకులు కాగితపు పడవలతో గన్నేరువరం నుండి గుండ్లపల్లి వెళ్లే గుంతల రోడ్డు పై నిలిచి ఉన్న నీళ్లలో కూర్చొని నినాదాలు చేస్తూ డబుల్ రోడ్డు పనులు పూర్తి చేయాలని, ప్రజల సమస్య పరిష్కారం కోసం బీజేపీ పోరాడుతుందని తెలియజేసారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ మాట్లాడుతూ ఇటీవల ఆగష్టు 10 వ తేదీన రాజీవ్ రహదారిపై పెద్ద ఎత్తున ధర్నా చేసి ఇప్పటికి 30 రోజులు గడిచిన ప్రభుత్వం మరియు స్థానిక ఎమ్మెల్యే నుండి ఎలాంటి స్పందన రాకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ నిర్లక్ష్యం చర్యలను నిరసిస్తూ గన్నేరువరం మండల కేంద్రంలోని రోడ్డుపై ఉన్న గుంతలలో కాగితపు పడవలతో వినూత్నంగా నిరసన చేయడం జరిగిందని, రానున్న రోజుల్లో ఈ డబుల్ రోడ్డు గురించి బీజేపీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ సైతం ముట్టడించానికి మేము సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు..

# గోవుల మనగడ ప్రశ్నార్థకం?

- యదేచ్ఛగా గోమాంసం విక్రయాలు
- సారపాక,గాంధీనగర్ లో కొనసాగుతున్న గోమాంసం విక్రయాలు
- అధికారుల తనిఖీలు శూన్యం
- గో సంరక్షణ సంస్థల నుంచి చర్యలకు డిమాండ్




**ప్రజా వాయిస్ బూర్గంపాడు** బూర్గంపాడు మండల పరిధిలో గోమాంసం విక్రయాల వ్యవహారం రోజురోజుకూ చర్చనీయాంశంగా మారుతోంది. మండలంలోని సారపాక, గాంధీనగర్ తదితర ప్రాంతాల్లో మాంసం విక్రయ కేంద్రాలు యదేచ్ఛగా కొనసాగుతున్నాయి. అయితే ఆయా కేంద్రాల్లో చట్టపరమైన నిబంధనలు ఏ మేరకు అమలవుతున్నాయి.? సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో ఎంతవరకు పర్యవేక్షిస్తున్నారు.? అనే అంశాలు ఇప్పుడు ప్రజల ముందుకు వస్తున్నాయి.ముఖ్యంగా హిందువులపండుగలు, పర్వదినాల సమయంలోనూ మాంసం విక్రయాలు కొనసాగుతుండటంతో స్థానికంగా ఈ అంశంపై చర్చ మరింత పెరిగింది. పండుగల వేళ ప్రజల మనోభావాలు, శాంతిభద్రతలు, సామాజిక సామరస్యాన్ని దృష్టిలో పెట్టుకుని అధికారులు ముందస్తు పర్యవేక్షణ చేపట్టాల్సిన అవసరం ఉన్నప్పటికీ,క్షేత్రస్థాయిలో ఆ స్థాయిలో నిఘా కనిపించడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### అనుమతులు ఉన్నాయా..?

మాంసం విక్రయ కేంద్రాల నిర్వహణకు సంబంధించి స్థానిక సంస్థల అనుమతులు, ఆహార భద్రతా నిబంధనలు, పారిశుద్ధ్య ప్రమాణాలు, వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలు కీలకం. అయితే బూర్గంపాడు మండలంలో కొనసాగుతున్న విక్రయ కేంద్రాల విషయంలో అనుమతుల పరిస్థితి ఏమిటి..?ఎలాంటి నిబంధనల ప్రకారం విక్రయాలు సాగుతున్నాయి.?వాటిని అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తున్నారా.? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.జనావాసాల మధ్య మాంసం విక్రయాలు నిర్వహించే సమయంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, వ్యర్థాలను సక్రమంగా తరలించడం, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడటం నిర్వాహకుల బాధ్యత. ఎక్కడైనా మాంసం వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో పడేయడం, దుర్వాసన, అపరిశుభ్రత వంటి పరిస్థితులు ఉంటే స్థానిక సంస్థలు వెంటనే చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

### గో సంరక్షణపై హిందూ సంస్థల దృష్టి ఫలిస్తుందా...

గో సంరక్షణ, గోవుల వధకు సంబంధించిన చట్టాల అమలు విషయంలో హిందూ సంస్థలు, అధికార యంత్రాంగం దృష్టి సారించాలని కోరుతున్నాయి. బూర్గంపాడు మండలంలోనిముఖ్యంగా సారపాక, గాంధీనగర్ ప్రాంతాలలో మాంసం దుకాణాల కేంద్రాలపై సమగ్ర తనిఖీలు నిర్వహించి, ఏ కేంద్రాలకు అనుమతులు ఉన్నాయి.. ఎక్కడ నిబంధనలు పాటిస్తున్నారు.. ఎక్కడ ఉల్లంఘనలు జరుగుతున్నాయి.. అనే విషయాలను స్థానిక అధికారులు బహిర్గతం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.చట్టబద్ధమైన నిబంధనలు అందరికీ సమానంగా అమలు కావాలని, నిబంధనలకు విరుద్ధంగా కార్యకలాపాలు ఉన్నట్లు తనిఖీల్లో తేలితే సంబంధిత వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని హిందూ సంస్థలు కోరుతున్నాయి.ముఖ్యంగా పోలీస్, రెవెన్యూ, పంచాయతీ, పశుసంవర్ధక, అధికారులు ఎన్ని తనిఖీలు నిర్వహించారు? ఎన్ని కేంద్రాలను పరిశీలించారు? నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అనే వివరాలను సంబంధిత శాఖలు వెల్లడించాల్సిన అవసరం ఉంది.ఇప్పటికైనా బూర్గంపాడు,సారపాక,గాంధీనగర్ ప్రాంతాల్లో కొనసాగుతున్న మాంసం విక్రయ కేంద్రాలపై అధికారులు క్షేత్రస్థాయి తనిఖీలు చేపట్టి వాస్తవ పరిస్థితులను ప్రజల ముందుంచాలని స్థానికులు, హిందూ సంస్థలు కోరుతున్నాయి.

## కత్తితో బెదిరించి రూ.20 వేలు డిమాండ్

- ఇంట్లోకి చొరబడి తల్లి, కుమారుడిపై బెదిరింపులు
- రౌడీషీటర్ అరెస్ట్నాలుగు కత్తులు సెల్ ఫోన్ స్వాధీనం
- రిమాండ్ తరలించిన పోలీసులు

**ప్రజా వాయిస్/ రాజేంద్రనగర్:** ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి తల్లి, కుమారుడిని కత్తితో బెదిరించి డబ్బులు డిమాండ్ చేసిన రౌడీషీటర్‌ను అత్తాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నాలుగు కత్తులు,మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.అత్తాపూర్ ఇన్‌స్పెక్టర్ ఎ. సీతయ్య వివరాల ప్రకారం.. అత్తాపూర్ ఎన్టీఆర్ నగర్‌కు చెందిన సయ్యద్ మహమ్మద్ అలియాస్ చంగో(25)రౌడీషీటర్‌గా ఉన్నాడు.గతంలో ఆస్తి సంబంధిత,దాడులు, ఎన్‌డీపీఎస్ కేసుల్లో నిందితుడిగా ఉన్నట్లు తెలిపారు.ఈ నెల 4న రాత్రి నూర్ జహాన్ బేగం ఇంట్లోకి చంగో అక్రమంగా ప్రవేశించి ఆమె కుమారుడు అబ్దుల్ రెహమాన్ గొంతుపై కత్తి పెట్టి రూ.20 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశాడని, డబ్బులు ఇవ్వకపోతే చంపేస్తానని బెదిరించినట్లు తెలిపారు.కుమారుడిని రక్షించేందుకు ప్రయత్నించిన తల్లిని కూడా కత్తితో బెదిరించి దుర్భాషలాడినట్లు పేర్కొన్నారు.ఈ ఘటనను గమనించిన ప్రత్యక్ష సాక్షులు నిందితుడిని పట్టుకునేందుకు ప్రయత్నించగా అక్కడి నుంచి పరారైనట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. బాధితురాలు ఈ నెల 13న అత్తాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి 12 గంటల్లోనే అత్తాపూర్ పోలీసులు, రాజేంద్రనగర్ జోన్ టాస్క్‌ఫోర్స్ బృందాలు సంయుక్తంగా నిందితుడిని అరెస్ట్ చేసినట్లు సీతయ్య తెలిపారు.అతని వద్ద నుంచి నాలుగు కత్తులు, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.నిందితుడిపై బీఎన్ఎస్‌లోని సంబంధిత సెక్షన్లు,ఆర్మ్స్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ సీతయ్య వెల్లడించారు.




## మూడు గ్రామాల సర్పంచుల చెక్ పవర్ నిషేధం

- ఎత్తం సర్పంచ్, ఉప సర్పంచ్ సస్పెన్షన్
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్
- అధికారాలను దుర్వినియోగం చేసినట్లు నిర్ధారణకు రావడంతో ఆయా గ్రామాల సర్పంచుల చెక్ పవర్ ను నిషేధిస్తూకలెక్టర్ ఉత్తర్వులు



**ప్రజా వాయిస్.. నాగర్ కర్నూల్** నిబంధనల ఉల్లంఘన, అధికార దుర్వినియోగం, ప్రభుత్వ నిధుల వినియోగంలో అవకతవకలకు సంబంధించి పలువురు ప్రజాప్రతినిధులపై జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. కొల్లాపూర్, పెంట్లవెల్లి, బిజినపల్లి మండలాల పరిధిలోని మూడు గ్రామాల సర్పంచుల చెక్ పవర్‌ను నిషేధిస్తూ, కోడేరు మండలం ఎత్తం గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్‌లను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ ఉత్తర్వులు జారీ చేశారు.కొల్లాపూర్ మండలం మొలచింతలపల్లి, పెంట్లవెల్లి మండలం పెంట్లవెల్లి, బిజినపల్లి మండలం కారుకొండ గ్రామాల సర్పంచులు గతంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపుల్లో తీవ్ర జాప్యం చేసినట్లు అధికారులు గుర్తించారు. అంతేకాకుండా తమకు అప్పగించిన అధికారాలను దుర్వినియోగం చేసినట్లు నిర్ధారణకు రావడంతో ఆయా గ్రామాల సర్పంచుల చెక్ పవర్‌ను నిషేధిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు తెలిపారు.కోడేరు మండలం ఎత్తం గ్రామపంచాయతీలో నిధుల దుర్వినియోగంకు సంబంధించిన ఫిర్యాదులపై అధికారులు విచారణ చేపట్టారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. వారు సమర్పించిన వివరణలను అధికారులు పరిశీలించిన అనంతరం, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు గుర్తించి ఇద్దరినీ సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు వెల్లడించారు.గ్రామపంచాయతీలకు ప్రభుత్వం కేటాయించే నిధులను నిబంధనలకు అనుగుణంగా వినియోగించాలని జిల్లా పంచాయతీ అధికారి సూచించారు. అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రజాప్రతినిధులు తమకు అప్పగించిన బాధ్యతలను నిబంధనల మేరకు నిర్వర్తించాలని, ప్రభుత్వ నిధుల వినియోగంలో పారదర్శకత, జవాబుదారీతనం పాటించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## ఉపాధ్యాయులే భావితరాలకు మార్గదర్శకులు

- విద్యార్థుల భవిష్యత్ ను తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర కీలకంఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**ప్రజా వాయిస్/ రాజేంద్రనగర్:** విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తూ వారి భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ అన్నారు. శంషాబాద్ విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అవార్డు గ్రహీతలను అభినందించారు. విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీయడంతో పాటు వారిని ఉన్నత లక్ష్యాల వైపు నడిపించడంలో ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గురువుల అంకితభావం తరగతి గదికే పరిమితం కాకుండా సమాజ భవిష్యత్‌ను నిర్మించే స్థాయిలో ఉంటుందని అన్నారు.ఉత్తమ సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి సత్కరించడం ద్వారా మరింత మందికి స్ఫూర్తి కలుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు ఆరుగురు, మండల స్థాయిలో ఎంపికైన 20 మంది ఉత్తమ ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల నమోదు పెంపునకు కృషి చేసిన సాతంరాయి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, విశ్రాంత ఉపాధ్యాయులను సన్మానించి పురస్కారాలు అందజేశారు.కార్యక్రమానికి మండల విద్యా శాఖ అధికారి లక్ష్మణ్ నాయక్ అధ్యక్షత వహించగా, శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ సుష్మ మహేందర్,మండల పరిషత్ అధి కారి మున్నీ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు,ఉపాధ్యాయులు,మండల వనరుల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



# పైసలు కొట్టు - పర్మిషన్ పట్టు.?

**'బిల్డ్ నౌ' కాగితాలకేనా..?**
**ముడుపులు ముట్టజెపితే క్షణాల్లో అప్రూవల్.?**
**సామాన్యుడి ఫైల్‌కు మాత్రం బ్రేకులు.?**
**సైట్ విజిట్ లేకుండానే అనుమతులా.?**
**నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రం చుక్కలు చూపిస్తున్న పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు**
**రాజేంద్రనగర్--అత్తాపూర్ సర్కిళ్లలో టౌన్ ప్లానింగ్ తీరుపై తీవ్ర విమర్శలు**
**ఏసీబీకి చిక్కుతున్నా అధికారుల్లో కనిపించని మార్పు**

**ప్రజా వాయిస్ । రాజేంద్రనగర్:**ఇంటి నిర్మాణానికి అనుమతి పొందడం ఇక సులభమని రాష్ట్ర ప్రభుత్వం 'బిల్డ్ నౌ' విధానాన్ని తీసుకొచ్చింది. అయితే రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్లలో ఈ విధానం అమలు తీరుపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకున్న సామాన్యుల ఫైళ్లు మాత్రం రోజులు,వారాలు పెండింగ్‌లో ఉంటుండగా' పలుకుబడి ఉన్నవారి ఫైళ్లు మాత్రం వేగంగా కదులుతున్నాయన్న ఫిర్యాదులు అధికారుల పనితీరుపై అనుమానాలకు తావిస్తున్నాయి.

**అనుమతికి నిబంధనలా.. నోట్ల బలమా?**

నిర్మాణ అనుమతుల్లో స్థల పరిశీలన,పత్రాల పరిశీలన, నిబంధనల అమలు వంటి అంశాలు కీలకం.అయితే కొన్ని సందర్భాల్లో క్షేత్రస్థాయి పరిశీలన పూర్తిగా జరిగిందా.? లేదా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.సైట్ విజిట్ లేకుండానే అనుమతులు మంజూరయ్యాయా.? అన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.అదే సమయంలో నిబంధనలకు అనుగుణంగా అన్ని పత్రాలు సమర్పించిన దరఖాస్తుదారులకు మాత్రం పదేపదే అభ్యంతరాలు చెబుతూ ఫైళ్లను నిలిపివేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

**సామాన్యుడి ఫైల్ ఎందుకు కదలదు?**

ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్న తర్వాత కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఎందుకు వస్తోందన్నదే ప్రశ్న. ఒకసారి చెప్పిన లోపం సరిచేసినా మరోసారి కొత్త అభ్యంతరం తెరపైకి వస్తోందని పలువురు దరఖాస్తుదారులు వాపోతున్నారు. దరఖాస్తుదారుడి అర్హత, పత్రాలు,నిర్మాణ నిబంధనలు కాకుండా ఆర్థిక స్తోమతే ఫైల్ వేగాన్ని నిర్ణయిస్తోందన్న భావన ఏర్పడితే అది ప్రభుత్వ విధానానికే మచ్చ.

**'బిల్డ్ నౌ' ప్రజల కోసమా? మధ్యవర్తుల కోసమా?**

ప్రభుత్వం అనుమతుల ప్రక్రియను వేగవంతం చేసి ప్రజలకు ఇబ్బందులు తగ్గించేందుకు విధానం తీసుకొచ్చింది.కానీ క్షేత్రస్థాయిలో మధ్యవర్తుల జోక్యం,అనధికార వసూళ్ల ఆరోపణలు నిజమైతే 'బిల్డ్ నౌ'లక్ష్యం నీరుగారినట్టే. దరఖాస్తుదారుడు నేరుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే విధానం ఉన్నప్పుడు ఫైల్ కదలడానికి అదనపు 'సహకారం'ఎందుకు అవసరమవుతుందన్న




**రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి జోనల్ కార్యాలయం**

ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**ఏసీబీ చర్యల తర్వాతైనా మార్పు ఎక్కడ?**

అవినీతి ఆరోపణలపై ఏసీబీ చర్యలు,కేసులు నమోదవుతున్నప్పటికీ కొందరు అధికారుల తీరుపై ఫిర్యాదులు కొనసాగుతుండటంపై ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.ఆరోపణలు నిజమైతే సంబంధిత అధికారులపై శాఖాపరమైన విచారణతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉన్నతాధికారులపై ఉంది.

**ఫైళ్లకు ధర నిర్ణయిస్తే' ప్రజలకు న్యాయం ఎలా?**

ఇంటి నిర్మాణ అనుమతి ప్రతి పౌరుడి హక్కు. నిబంధనలు పాటించిన దరఖాస్తుదారుడికి అనుమతి ఇవ్వడం లేదా తిరస్కరించడం కూడా స్పష్టమైన కారణాలతోనే జరగాలి.ఒకే నిబంధనకు ఒకరికి ఒక విధంగా, మరొకరికి మరో విధంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వస్తే వాటిపై సమగ్ర విచారణ జరపాలి.

రాజేంద్రనగర్,అత్తాపూర్ సర్కిళ్లలో పెండింగ్‌లో ఉన్న నిర్మాణ అనుమతులపై ఉన్నతాధికారులు ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించడంతో పాటు సైట్ విజిట్‌లు నిజంగా జరిగాయా.? ఫైళ్లను ఏ ప్రాతిపదికన ఆమోదించారు.? తిరస్కరణలకు కారణాలేమిటి.? మధ్యవర్తుల పాత్ర ఏంటి.? అన్న అంశాలపై విచారణ జరపాలన్న డిమాండ్ వినిపిస్తోంది.'బిల్డ్ నౌ'లో బిల్డింగ్‌కు అనుమతి రావాలంటే నిబంధనలు పాటించాలి,నోట్ల కట్టలు కాదు.ఈ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం నిలవాలంటే అవినీతి ఆరోపణలకు తావులేకుండా ప్రతి దరఖాస్తును ఒకే ప్రమాణంతో పరిశీలించి, ప్రతి నిర్ణయానికి అధికారులను జవాబుదారీ చేయాల్సిందే.

**విజిలెన్స్ అధికారులు నిఘా ఎక్కడ?**

రాజేంద్రనగర్,అత్తాపూర్ టౌన్ ప్లానింగ్ విభాగాలపై వరుసగా ఆరోపణలు, ఫిర్యాదులు వస్తున్నా విజిలెన్స్ అధికారుల పర్యవేక్షణ ఎక్కడన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.అనుమతుల ప్రక్రియలో అక్రమాలకు తావుంటే ఫైళ్లను పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులదే.సామాన్యుల ఫైళ్లకు జాప్యం'పలుకుబడి ఉన్నవారి దరఖాస్తులకు వేగం అన్న ఆరోపణలపై విజిలెన్స్ విభాగం దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.ఆరోపణలు నిజమా' అవాస్తవాలా అన్నది తేల్చేందుకు సమగ్ర విచారణ చేపడతారా.? అన్నదే ఇప్పుడు ప్రజల ప్రశ్న.





# ఇంజినీర్ల సేవలకు ఘన సన్మానం.!

**ఇంజినీర్స్ డే సందర్భంగా కోదాడ ఇరిగేషన్ అధికారులకు ఎల్‌హెచ్‌పీఎస్ నాయకుల అభినందనలు**
**డీఈ పంతుల్య నాయక్, ఏఈఈ నాగప్రియంక, ఏఈలు భరత్, అఖిల్‌కు శాలువా, బొకేతో సత్కారం**
**ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ఇంజినీర్ల పాత్ర కీలకం: ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు**

**ప్రజా వాయిస్,కోదాడ:**

ఇంజినీర్స్ డే సందర్భంగా కోదాడ ఇరిగేషన్ డివిజనల్ కార్యాలయంలో ఇంజినీర్లకు ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు ఘనంగా అభినందనలు తెలిపారు. డీఈ బర్మావత్ పంతుల్య నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, బొకే అందజేసి సత్కరించారు. అనంతరం ఏఈఈ నాగప్రియంక, ఏఈలు భరత్, అఖిల్‌లను అభినందించి ఇంజినీర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు, నాణ్యమైన సేవలు అందించడంలో ఇంజినీర్ల కృషి ఎంతో కీలకమని ఎల్‌హెచ్‌పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి భూక్యా కోట్యానాయక్, 8వ వార్డు కౌన్సిలర్ రామిశెట్టి హరిప్రసాద్ పేర్కొన్నారు. సాంకేతిక నైపుణ్యంతో ప్రజా అవసరాలకు అనుగుణంగా సేవలందిస్తున్న ఇంజినీర్లను గౌరవించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా నాయకులు భూక్యా రవినాయక్, భూక్యా చంద్రశేఖర్, రమేష్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.



# వాటర్ ట్యాంక్ నీరు వృథా.. ప్రజల ఇబ్బందులు

**ప్రజా వాయిస్ గోదావరిఖని**

రామగుండం 52, 57 డివిజన్ల పరిధిలోని వాటర్ ట్యాంక్ లీకేజీ వల్ల వేలాది లీటర్ల శుద్ధి చేసిన తాగునీరు వృథాగా రోడ్లపాలవుతోందని బీఆర్ఎస్ 52వ డివిజన్ ఇన్‌చార్జ్ మొలుగూరి మహేష్ ఆందోళన వ్యక్తం చేశారు. స్థానికంగా ఒకవైపు తాగునీరు అందక ప్రజలు అల్లాడుతుంటే, మరోవైపు అధికారుల నిర్లక్ష్యంతో నీరు పక్కనే ఉన్న ఖాళీ స్థలాల్లో చేరి చెరువులను తలపిస్తోందన్నారు. ?దీనివల్ల దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని, రోడ్లపై నీరు నిలవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నాయకత్వంలో ప్రజల సమస్యలపై పోరాడుతున్నామని పేర్కొన్న ఆయన, అధికారులు వెంటనే లీకేజీలను అరికట్టి నీటిని తొలగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# అక్షరమే ఆయుధం.. ప్రజా సమస్యలపై కలం కదలాలి

**ప్రజా వాయిస్ ఎల్లారెడ్డిపేట/ సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లిలో మంగళవారం రోజున ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పంజ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది గత మూడు సంవత్సరాలుగా ప్రెస్ క్లబ్ క్రమశిక్షణతో ప్రజా సమస్యల పట్ల వారి సమస్యలను అధికారులకు ప్రభుత్వానికి తెలిసే విధంగా వార్తలు రాస్తూ కలం యోధులు కలం కదుపుతున్నారు కానీ కొందరు పాత్రికేయులు ఎల్లో జర్నలిజం చేస్తూ పత్రిక సమాజాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని సంపత్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు పదవులు శాశ్వతం కాదు ప్రజా సమస్యల పట్ల స్పందించాలని నిజాలను నిర్భయంగా రాయాలని ప్రెస్ క్లబ్ సభ్యులకు వివరించారు అదేవిధంగా మాదకద్రవ్యాల పట్ల యువత చెడు మార్గంలో వెళుతున్న రని వారిని మార్చడానికి మంచి కథనాలు రాయాలని ప్రెస్ క్లబ్ సభ్యులకు తెలియజేశారు చిన్నా పెద్ద పత్రిక అంటూ విడదీస్తూ కొందరు పదవుల కోసం ఆశిస్తున్న వారికి ప్రజా సమస్యల పట్ల అవగాహన లేదని ఆయన అన్నారు నాయకులు అధికారులను ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అలాంటి వారిని క్షమించేది లేదని అన్నారు కొందరు పాత్రికేయ మిత్రులు ఆత్మ విమర్శన చేసుకోవాలని ఆర్ ఎన్ ఐ సర్టిఫికెట్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి పత్రికలో వర్కింగ్ జర్నలిస్టుగా చేస్తున్న ప్రతివారు జర్నలిస్టులే అని గుర్తుంచుకోవాలని అన్నారు అధికారులు వర్కింగ్ జర్నలిస్టులను వారు పని చేస్తున్నటువంటి పత్రిక ఐడి కార్డులు మాత్రమే చూడాలని అక్రిడేషన్ ప్రామాణికం కాదని తెలిపారు అక్రిడేషన్ ప్రభుత్వ రాయితీలకు మాత్రమే అని గుర్తుంచుకోవాలని ప్రతి అధికారులకు తెలియజేశారు ఇలాంటి తప్పుడు సమాచారాన్ని చేరవేస్తున్న కొందరి పైన ముఖ్యమంత్రితో మాట్లాడడానికి ఈ మాసంలో సమయము తీసుకున్నామని ఇట్టి సమస్యలపై చర్చించే విధంగా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిని కలవడానికి సిద్ధంగా ఉన్నామని సమయం ఇచ్చిన ముఖ్యమంత్రి కి ఈ సందర్భంగా సంపత్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు ఈ సమావేశంలో పోతుల గాంధీబాబు, రెడ్డిమల్ల సత్యనారాయణ, జనగామ రమేష్, ఏర్పుల నారాయణ , సుధమల్ల తిరుపతి, మా రేపు భూశంకర్, పుల్లూరి సత్యం, మాదాసుదేవరాజ్, రెడ్డిమల్ల నరసయ్య, పందుగబాబు, గొట్టే మనోహర్,తదితర సభ్యులు పాల్గొన్నారు





# సమగ్ర గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

**గ్రామ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళిక**
**22 శాఖల అధికారుల సమన్వయంతో వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళిక**
**అభివృద్ధి పనులను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో అమలు**
**ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్ రావు**

**ప్రజా వాయిస్ వేములపల్లి**

వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికలో భాగంగా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసే గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్ రావు అన్నారు, వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నల్గొండ జిల్లా వేములపల్లి మండల పరిధిలోని మొలకపట్నం గ్రామాన్ని పైలట్ గ్రామంగా ఎంపిక చేయగా మంగళవారం నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ ప్రణాళికలో భాగంగా 22 ప్రభుత్వ శాఖల సమన్వయంతో గ్రామ అవసరాల ఆధారంగా భాగస్వామ్య పద్ధతిలో గ్రామ ప్రణాళికను రూపొందిస్తామన్నారు కావున సంబంధిత అధికారులు గ్రామాభివృద్ధికి అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి ఈనెల 19న మరోసారి నిర్వహించే గ్రామ సభకు తెలియపరచినట్లయితే వాటిని ప్రాధాన్యత క్రమంలో పూర్తిస్థాయిలో వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికను రూపొందిస్తామన్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ జెర్రిపోతుల మౌనిక , ఎంపీడీవో జ్యోతి, ఏపీఓ శ్రీనివాస్ రెడ్డి, పి ఆర్ ఏ ఈ బిందు, ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, పశు వైద్యాధికారి అశోక్, మండల వ్యవసాయ అధికారి కిషోర్ నాయక్, ఏపిఎం జానకి, ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిని తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు

# గజ్వేల్ మార్కెట్ లో సిబ్బందికి జీతాలు లేవు...చెత్తకు కొదువ లేదు

- కార్మికులకు 7 నెలల జీతాలు వెంటనే చెల్లించాలి
- జీతాలు చెల్లించకపోతే కార్మికులతో కలిసి ఉద్యమిస్తాం
- డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి

**ప్రజా వాయిస్ సిద్దిపేట జిల్లా / గజ్వేల్ నియోజకవర్గం :**

గజ్వేల్ సమీకృత మార్కెట్‌లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు గత ఏడు నెలలుగా జీతాలు చెల్లించకపోవడం తీవ్ర ఆందోళనకరమని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి అన్నారు. మంగళవారం గజ్వేల్ సమీకృత మార్కెట్‌లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్మికులు తమకు ఏడు నెలలుగా జీతాలు అందకపోవడంతో కుటుంబ పోషణకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. జీతాలు చెల్లించాలని కోరుతూ కార్మికులు గత వారం రోజులుగా పనులను నిలిపివేయడంతో మార్కెట్‌లో ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోయి పరిసరాలు అపరిశుభ్రంగా మారి దుర్వాసన



వెదజల్లుతున్న పరిస్థితి నెలకొందని దాసరి ఏగొండ స్వామి తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులు ప్రతిరోజూ ప్రజల ఆరోగ్యం, మార్కెట్ పరిశుభ్రత కోసం పనిచేస్తున్నప్పటికీ వారికి నెలల తరబడి జీతాలు చెల్లించకపోవడం వారి పట్ల నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. కార్మికుల కుటుంబాల పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని మార్కెట్ కమిటీ చైర్మన్, ఇన్‌చార్జి అధికారులు లేదా సంబంధిత కాంట్రాక్టర్ తక్షణమే స్పందించి పెండింగ్‌లో ఉన్న జీతాలను చెల్లించాలి అని డిమాండ్ చేశారు. జీతాలు చెల్లించడంలో ఇంకా జాప్యం చేస్తే పారిశుద్ధ్య కార్మికులకు డిబిఎఫ్ అండగా నిలుస్తుందని, కార్మికులకు రావాల్సిన జీతాలు పూర్తిగా



చెల్లించే వరకు వారితో కలిసి దశలవారీగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన పారిశుద్ధ్య సమస్యను కూడా అధికారులు తక్షణమే పరిష్కరించి మార్కెట్‌లో పేరుకుపోయిన చెత్తను తొలగించే చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ మండల అధ్యక్షులు సింగాటం చంద్రం, పారిశుద్ధ్య కార్మికులు యాదగిరి, లక్ష్మీ, జయలక్ష్మీ, సుగుణ, పోశమ్మ, కనుకమ్మ, కనుకమ్మ, భాగ్య, మంజుల బాల్నర్సవ్వ, వసంత, వినోధ, రాజమల్లు, లక్ష్మీఎల్లవ్వ, నాగరాజు, బాస్కర్ కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ రూరల్ పంచాయతీరాజ్ నూతన ఈఈ సురేష్..

## నూతన పంచాయతీరాజ్ ఈఈ సురేష్‌కు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి శుభాకాంక్షలు.

**ప్రజా వాయిస్ /ప్రతినిధి పాలకుర్తి /సెప్టెంబర్ 15**

ఇటీవల వరంగల్ రూరల్ పంచాయతీరాజ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఈ ఈ )గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ సురేష్ నేడు పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నూతన బాధ్యతలు స్వీకరించిన ఈఈ సురేష్ కి శుభాకాంక్షలు తెలియజేసి, పాలకుర్తి నియోజకవర్గంలో పంచాయతీరాజ్ శాఖ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పంచాయతీ భవనాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు త్వరితగతిన చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంలో స్పందనతో వ్యవహరించి, పెండింగ్‌లో ఉన్న పనులను ప్రాధాన్యతతో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.





## గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగంపై వార్డు సభ్యుల తీవ్ర ఆగ్రహం

### ఎంపీఓకు వినతిపత్రం అందజేత

ప్రజా వాయిస్, దుబ్బాక / మిరుదొడ్డి:
సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగంపై పాలకమండలి వార్డు సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం గ్రామపంచాయతీ రికార్డులు, ఆర్థిక లావాదేవీలను తనిఖీ చేసే సంపూర్ణ హక్కులు పాలకమండలికి ఉంటాయని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. పంచాయతీలో అత్యవసర సమయంలో సమావేశాలు, గ్రామసభలు నిర్వహించి ఏ రూపంలో ఖర్చు చేసినా ఆ వివరాలను పాలకమండలికి వెంటనే తెలియజేయాలని, వారి ఆమోదం లేకుండా రూపాయి కూడా ఖర్చు చేయకూడదని గుర్తుచేశారు.ప్రతి నెల ఒకటో తేదీన తప్పనిసరిగా పాలకమండలి సమావేశం నిర్వహించి, అందులో ఆమోదించిన పనులకు మాత్రమే బిల్లులు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. అయితే గత ఎనిమిది నెలలుగా గ్రామపంచాయతీ తీర్మానం లేకుండానే ఇష్టారాజ్యంగా ఆర్థిక లావాదేవీలు నిర్వహిస్తూ నిధులను పక్కదారి పట్టిస్తున్నారని వార్డు సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. నియమావళిని తుంగలో తొక్కి నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం ఎంపీఓను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లావణ్య యాదగిరి, పూసరాజు, నరసింహులు, పిట్ల ప్రశాంత్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## మట్టి విగ్రహాలే పర్యావరణానికి రక్ష: ఎస్సై కుమారస్వామి

### నాంచారిపేటలో మట్టి గణేష్ మండపాన్ని సందర్శించిన ఎస్సై కుమారస్వామి యాదవ్

### గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

మోటకొండూరు, సెప్టెంబర్ 15 (ప్రజా వాయిస్):-
పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహిస్తూ మోటకొండూరు మండలం నాంచారిపేట గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన మట్టి గణేష్ విగ్రహ మండపాన్ని స్థానిక ఎస్సై కుమారస్వామి యాదవ్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రామస్తులు మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాల వల్ల చెరువులు, కుంటలు కలుషితం అవుతాయని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన జల వనరులను అందించాలంటే మట్టి వినాయకుల ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన వివరించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు దూరంగా ఉండి, ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను ప్రోత్సహించాలని కోరారు.అలాగే, గ్రామస్తులందరూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఉత్సవాలు మరియు నిమజ్జనం సందర్భంగా గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెల్లి మల్లేష్ యాదవ్, ఉప సర్పంచ్ గంధమల్ల రేణుక లింగస్వామి, గ్రామస్తులు కంది వెంకటరామిరెడ్డి, దయాకర్ రెడ్డి,పెంట రెడ్డి, జగదీష్, హరిగోపాల్, పోలీస్ సిబ్బంది భరత్,ఉత్సవ సమితి సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

## పాల్వాయి పురుషోత్తం రావు 27వ వర్ధంతి

### చిత్రపటం,విగ్రహానికి ఎమ్మెల్యే హరీష్ బాబు నివాళి

ప్రజా వాయిస్ కగజ్ నగర్
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ప్రజాబంధు పాల్వాయి పురుషోత్తం రావు 27వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి, నౌగాం బస్తీలోని విగ్రహానికి సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు పూలమాల వేసి నివాళులర్పించారు. పురుషోత్తం రావు ఆశయాల సాధన కోసం కృషి చేస్తామని తెలిపారు.అనంతరం కాగజ్‌నగర్ ఏరియా ఆసుపత్రిలో నాయకులు రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యురాలు పాల్వాయి రాజ్యలక్ష్మి, కౌన్సిలర్లు ఈర్ల విశ్వేశ్వరరావు, చిప్పకుర్తి శ్రీనివాస్, నాయకులు మనోహర్ గౌడ్, పాల్వాయి సుధాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.



# మల్లంపల్లి గురుకులంలో కుళ్లిన కూరగాయల కలకలం!

"మా ఇష్టం.. ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి."

తల్లిదండ్రుల కమిటీ అయినా గేటు బయటే ఉండాలి.!

విద్యార్థుల భోజనంపై ప్రశ్నిస్తే తల్లిదండ్రుల'పై దురుసు ప్రవర్తన.!

విద్యార్థుల ఆరోగ్యంపై అధికారుల పర్యవేక్షణ ఎక్కడ.!?

ప్రధానాచార్యుడు, భోజన బాధ్యుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్





ప్రజా వాయిస్ – ములుగు జిల్లా:/
ములుగు జిల్లా మల్లంపల్లి'లోని ఏటూరునాగారం తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల బాలుర వసతి గృహంలో విద్యార్థులకు అందిస్తున్న భోజనంపై తీవ్ర ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. విద్యార్థులకు కుళ్లిపోయిన కూరగాయలతో వంటలు చేస్తున్నారంటూ తల్లిదండ్రుల కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది.



మంగళవారం తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ అర్షం రాజ్ కుమార్ వంటగది, భోజనశాలను ఆకస్మికంగా పరిశీలించగా అక్కడ కుళ్లిపోయిన క్యాబేజీ, చిక్కుడుకాయలు, టమాటాలు కనిపించినట్లు గుర్తించారు. ఇంకా ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే.. పనికిరాని చిక్కుడుకాయలను విద్యార్థుల చేతనే శుభ్రం చేయిస్తూ, వాటితో వంటలు చేస్తున్న పరిస్థితి కనిపించిందని కమిటీ ఆరోపించారు.

**మా ఇష్టం.. ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి:**
విద్యార్థులకు ఇలాంటి కూరగాయలతో భోజనం ఎలా పెడతారని ప్రశ్నించడంతో భోజన బాధ్యుడు శ్రీనివాస్ తల్లిదండ్రుల కమిటీపై దురుసుగా మాట్లాడినట్లు ఆరోపణలు వచ్చాయి. మా ఇష్టం.. ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి. పాఠశాలను తనిఖీ చేసే అధికారం మీకెవరిచ్చారు? తల్లిదండ్రుల కమిటీ అయినా గేటు బయటే ఉండాలి అంటూ సమాధానం ఇచ్చారని కమిటీ ఆరోపిస్తోంది. ఇక్కడే అసలు ప్రశ్న మొదలవుతోంది. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల భోజనం ఎలా ఉందో తెలుసుకునే హక్కు లేదని విద్యార్థులకు అందుతున్న ఆహారం నాణ్యతపై ప్రశ్నిస్తే.. తల్లిదండ్రులను గేటు బయటే ఉండాలని చెప్పడం ఎంతవరకు సమంజసమని అన్నారు.

**తనిఖీ చేయడం సరైంది కాదు.. అడగడానికి మీరెవరు.?:**
తల్లిదండ్రుల కమిటీ ఆరోపణల ప్రకారం, పాఠశాల ప్రధానాచార్యుడు కూడా భోజన బాధ్యుడి తీరును ప్రశ్నించకుండా, కమిటీనే ప్రశ్నించినట్లు తెలుస్తోందని. మీరు తనిఖీ చేయడం సరైంది కాదు.. అడగడానికి మీరెవరు?అంటూ ప్రధానాచార్యుడు మాట్లాడినట్లు సమాచారం.



అర్షం రాజు కుమార్.
పేరెంట్స్ కమిటీ చైర్మన్.

విద్యార్థుల సంక్షేమం కోసం పనిచేయాల్సిన అధికారులు.. విద్యార్థుల తల్లిదండ్రుల ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సింది పోయి, వారిపైనే ఆగ్రహం వ్యక్తం చేయడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.

**తాగునీరు లేదు.. మరుగుదొడ్ల సమస్య:**
ఇదే గురుకులంలో విద్యార్థులకు కనీస సదుపాయాలు కూడా సక్రమంగా లేవని తల్లిదండ్రుల ఆరోపిస్తున్నారు. తాగునీటి సమస్యతో విద్యార్థులు




ఇబ్బందులు పడుతున్నారని, మరుగుదొడ్లు సక్రమంగా లేక తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యార్థులు బకెట్లతో నీళ్లు తీసుకుని బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందని తెలియజేశారు.

**పేద కుటుంబాల పిల్లలతో చెలగాటమా.?**
తల్లిదండ్రులు తమ పిల్లలను నమ్మకంతో గురుకులంలో చేర్పిస్తున్నారని, ప్రభుత్వ గురుకులాల్లో నాణ్యమైన భోజనం, పరిశుభ్రమైన తాగునీరు, సురక్షితమైన వసతి, మరుగుదొడ్లు కల్పించడం అధికారుల బాధ్యతని, కానీ కుళ్లిన కూరగాయలతో వంటలు చేస్తున్నారనే ఆరోపణలు రావడం.. ప్రశ్నించిన తల్లిదండ్రులపై దురుసుగా ప్రవర్తించారనే ఆరోపణలు వినిపించడం.. గురుకుల వ్యవస్థలో పర్యవేక్షణ ఏ స్థాయిలో ఉందనే ప్రశ్నలను లేవనెత్తుతోందని, తెలిపారు.

**అధికారులు స్పందించాలి.. సమగ్ర విచారణ జరపాలి:**
విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని వెంటనే పరిశీలించాలని, వంటగదిలోని కూరగాయలు, ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేయాలని తల్లిదండ్రుల కమిటీ డిమాండ్ చేసింది. భోజన బాధ్యుడు శ్రీనివాస్, ప్రధానాచార్యుడి తీరుపై సమగ్ర విచారణ జరిపి, ఆరోపణలు నిజమని తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని జోనల్ అధికారి, ములుగు జిల్లా సంక్షేమ అధికారిని కోరారు. విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటమాడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించకూడదని తల్లిదండ్రులు స్పష్టం చేస్తున్నారు. లేనిపక్షంలో తల్లిదండ్రులను కలుపుకుని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తల్లిదండ్రుల కమిటీ హెచ్చరించింది.



# నిర్ణీత గడువులోగా యంగ్ ఇండియా పనులు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశం
- రెండు నెలల్లో సుల్తానాబాద్ అదనపు తరగతి గదులు అందుబాటులోకి తేవాలి
- పారదర్శకంగా ఎస్ఐఆర్ విచారణ చేపట్టి, ఆన్‌లైన్‌లో తప్పుల్లేకుండా నమోదు చేయాలి
- ర్యాకల్ దేవ్‌పల్లి, సుల్తానాబాద్ లో కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలన

ప్రజా వాయిస్ ఎలిగేడు
యాంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను ముందస్తు ప్రణాళికతో నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన ఎలిగేడు మండలం ర్యాకల్ దేవ్‌పల్లిలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను, సుల్తానాబాద్‌లోని ప్రాథమిక, ప్రభుత్వ ఉన్నత పాఠశాల



అదనపు తరగతి గదుల పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం సుల్తానాబాద్ 5వ వార్డులోని శ్రీ వాణి డిగ్రీ కళాశాలలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను తనిఖీ చేశారు. ర్యాకల్ దేవ్‌పల్లిలో పాఠశాల భవన నిర్మాణ పురోగతిపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేస్తూ, పనుల్లో వేగం పెంచాలని సూచించారు. నిర్మాణ నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని స్పష్టం చేశారు. అలాగే సుల్తానాబాద్‌లోని అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని రెండు నెలల వ్యవధిలో పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని, అవసరమైన మౌలిక వసతులను సకాలంలో సమకూర్చాలని అధికారులను ఆదేశించారు. శ్రీ వాణి కళాశాలలో ఎస్ఐఆర్ విచారణను పరిశీలించిన కలెక్టర్, ప్రక్రియను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలన్నారు. నోటీసులు అందుకున్న ఓటర్లు అవసరమైన ఆధార పత్రాలను సమర్పించేలా చూడాలని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. ఆన్‌లైన్‌లో ఓటర్ల వివరాలను నమోదు చేసేటప్పుడు ఎలాంటి తప్పులు దొర్లకుండా పూర్తి ఖచ్చితత్వం పాటించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీజీఈడబ్ల్యూఐడీసీ ఈఈ అశోక్ కుమార్, తహసీల్దార్లు యాకన్న, బషీరోద్దీన్, డిప్యూటీ ఈఈలు బాబు రెడ్డి, మారుతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పేదల కష్టాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తోంది

**ప్రజా వాయిస్ దుబ్బాక సెప్టెంబర్ 15**
దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకట స్వామి గౌడ్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, సర్పంచ్ నీల ప్రభాకర్.పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు భరోసా కల్పిస్తున్నాయని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, సర్పంచ్ నీల ప్రభాకర్ అన్నారు.అక్బర్‌పేట-భూంపల్లి మండలం తాళ్లపల్లి గ్రామానికి చెందిన పెద్దోళ్ల సుగుణకు రూ.29,500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు పాతూరి వెంకటస్వామి గౌడ్, సర్పంచ్ నీళ్ల ప్రభాకర్ అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థికంగా ఎంతో తోడ్పాటును అందిస్తోందని తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి, వారికి అవసరమైన సమయంలో ప్రభుత్వ సహాయాన్ని అందించేందుకు కాంగ్రెస్ నాయకత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వెలుపుల యాదగిరి ముదిరాజ్,



నాయకులు గోపరి రమేష్, బొమ్మరపు ఎల్లం యాదవ్, పెద్దోళ్ల అంజయ్య, వెలుపుల కనకరాజు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మోదీ ప్రభుత్వ 25 ఏళ్ల పూర్తి సందర్భంగా

# సేవా సంకల్ప అభియాన్

**సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు కార్యక్రమాలు**

**ప్రజా వాయిస్ కగజ్ నగర్**
కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిర్పూర్ శాసనసభ్యుడు డా.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడారు.నరేంద్ర మోదీ జన్మదినమైన సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు సేవా సంకల్ప్ అభియాన్ నిర్వహిస్తారని తెలిపారు. సెప్టెంబర్ 17న సాయంత్రం మోదీ క్షేమం కోరుతూ ప్రతి ఇంట్లో దీపం వెలిగించాలని కోరారు.
అక్టోబర్ 7 వరకు పాఠశాలలు, కళాశాలల్లో చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలు, కళాజాతల ద్వారా ప్రదర్శనలు నిర్వహిస్తామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో అంగన్ మిలన్ కార్యక్రమం ద్వారా తల్లులు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలను సన్మానిస్తామని, లబ్ధిదారుల వీడియోలు, రీల్స్, ఫోటోలు సేకరించి సోషల్ మీడియాలో ప్రచారం చేస్తామని చెప్పారు. అక్టోబర్ 7న సేవజ్యోతి యాత్ర, టార్చ్ ర్యాలీలు నిర్వహిస్తామని, ప్రధాన కూడళ్లలో ఎల్ఈడీ స్క్రీన్లపై మోదీ ప్రసంగాలు ప్రదర్శిస్తామని తెలిపారు.
రక్తదాన శిబిరాలు, మొక్కలు నాటే కార్యక్రమం, వైద్య శిబిరాలు, ఫిట్ ఇండియా స్పోర్ట్స్ సెషన్, నీటి సంరక్షణ, సైబర్ సెక్యూరిటీ అవగాహన వంటి సేవా కార్యక్రమాలను భాజపా నాయకులు, కార్యకర్తలు నిర్వహిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సేవా సంకల్ప్ అభియాన్ జిల్లా ఇన్‌చార్జ్ నామని మహేష్, జిల్లా భాజపా అధ్యక్షుడు ధోనీ శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.



# శరవేగంగా యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణ పనులు

- వచ్చే విద్యా సంవత్సరం నుండి అందుబాటులోకి స్కూల్
- యాదవులపల్లిలో శరవేగంగా నిర్మాణ పనులు
- మానకొండూర్ ఎమ్మెల్యే డా, కవ్వంపల్లి సత్యనారాయణ

**ప్రజా వాయిస్,తిమ్మాపూర్ (సెప్టెంబర్ 15):**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు వచ్చే విద్యాసంవత్సరం నుంచి విద్యార్థులకు అందుబాటులోకి రానున్నాయని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం యాదవులపల్లిలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణ పనులను మంగళవారం ఆయన సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యాదవులపల్లిలో స్కూల్ నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. నిర్మాణ పనుల పురోగతి, అధికారుల పనితీరు సంతృప్తికరంగా ఉందని, ఇదే వేగాన్ని కొనసాగిస్తే నిర్ణీత గడువులోగా పనులు పూర్తిచేసి వచ్చే విద్యాసంవత్సరంలోనే పాఠశాలను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావచ్చని పేర్కొన్నారు.ధనిక వర్గాల పిల్లలకు మాత్రమే పరిమితమైన కార్పొరేట్ స్థాయి విద్యను పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు కూడా అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు శ్రీకారం చుట్టారని చెప్పారు. 2024లో తొలి విడతలో భాగంగా మానకొండూర్ నియోజకవర్గానికి యాదవులపల్లిలో ఈ పాఠశాల మంజూరైందని తెలిపారు.సుమారు రూ.200 కోట్ల వ్యయంతో చేపడుతున్న పాఠశాల నిర్మాణ పనులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కొనసాగుతున్నాయని, నిర్మాణ నాణ్యత, పనుల తీరు బాగుందని ఎమ్మెల్యే అభినందించారు. నిర్మాణ పనులను చేపడుతున్న మెగా సంస్థ ప్రతినిధులను ఆయన ప్రశంసించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనా విధానాలకు అనుగుణంగా ప్రతిష్ఠాత్మకంగా రూపుదిద్దుకుంటున్న ఈ పాఠశాలను నిర్ణీత గడువులోగా పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం స్కూల్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ అమరేందర్ రెడ్డి, డివిజనల్ ఇంజినీర్ కృష్ణకుమార్, ఏ.ఈ మీస రమేశ్, తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, స్థానిక



సర్పంచ్ గంకిడి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బండారి రమేష్ గౌడ్, ప్యాక్స్ చైర్మన్లు మోరపల్లి రమణారెడ్డి, గోపు మల్లారెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ చెన్నబోయిన రవి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు, పులి కృష్ణ, పొన్నాల సంపత్, చింతల లక్ష్మారెడ్డి, పొట్ట శ్రీనివాస్, బుధారపు శ్రీనివాస్, గుంటి మల్లేశం, డాక్టర్ లక్ష్మణ్, పోలు రమేశ్, రాము, రెడ్డిగాని రాజు,పోతుగంటి శ్రీనివాస్, నందగిరి రవీంద్రచారి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, రేవెల్లి రాజలింగం, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, చెప్యాల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# అంగన్‌వాడీ లో అదనపు గదులు మంజూరు చేయాలి

### ఎంపీ సురేష్ షెట్కర్, షబ్బీర్ అలీ కి విజ్ఞప్తి

**ప్రజా వాయిస్ దోమకొండ సెప్టెంబర్ 15.**
దోమకొండ మండలం అంచనూర్ గ్రామంలోని బీసీ కాలనీలో అంగన్‌వాడీ కేంద్రాన్ని మంజూరు చేయాలని, అంచనూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు విద్యార్థుల సంఖ్య పెరిగిన నేపథ్యంలో మరో రెండు అదనపు తరగతి గదులు మంజూరు చేయాలని దోమకొండ సుమన్ ఆధ్వర్యంలో ఎంపీ సురేష్ షట్కర్, షబ్బీర్ అలీ కి వినతిపత్రం అందజేశారు. అంచనూర్ బీసీ కాలనీలో అంగన్‌వాడీ కేంద్రం లేకపోవడంతో చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అంగన్‌వాడీ కేంద్రాన్ని మంజూరు చేయాలని కోరారు. అంచనూరు ప్రభుత్వ పాఠశాలలో ప్రైమరీ స్థాయి విద్య కొనసాగుతున్న నేపథ్యంలో విద్యార్థుల సంఖ్య పెరిగిందని, తరగతుల నిర్వహణకు స్థలం సరిపోకపోవడంతో రెండు అదనపు తరగతి గదులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ అనంత్ రెడ్డి ,అంచనూర్ ఉపసర్పంచ్ కందుకూరి ప్రభాకర్, వార్డు సభ్యులు గోసంపల్లి నర్సింలు, గుడిబాగర నరసవ్వ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొమ్ము రమేష్, యువజన నాయకులు గుడిబాగ నరేష్, పొందుర్తి మధు, అనిల్, పి. భూపతి తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలి

**విమోచన పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి**
**సిరికొండ బలరాం,బిజెపి జిల్లా అధ్యక్షుడు.**
**ప్రజా సేవే లక్ష్యంగా 'సేవా సంకల్ప అభియాన్' - డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి**
**చారిత్రక పోరాట యోధుల త్యాగాలను భావితరాలకు తెలియజేయాలి - యాప సీతయ్య.**

**ప్రజా వాయిస్; ములుగు జిల్లా, సెప్టెంబర్ 15:**
సెప్టెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించాలని బీజేపీ ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం డిమాండ్ చేశారు. తెలంగాణ విమోచన పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాల్లో సమగ్రంగా చేర్చి భావితరాలకు అందించాలని కోరారు. మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలోని రాయల్ ప్లాజాలో సిరికొండ బలరాం అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, మాజీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు యాప సీతయ్య పాల్గొన్నారు.

**విమోచన పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి**
సిరికొండ బలరాం మాట్లాడుతూ నిజాం పాలనకు, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు సాగించిన పోరాట చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. సెప్టెంబర్ 17న జిల్లా, మండల కేంద్రాల్లో అధికారికంగా విమోచన దినోత్సవ వేడుకలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

**పోరాట యోధుల త్యాగాలను గుర్తించాలి**
యాప సీతయ్య మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17న



హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక ఘట్టానికి తగిన ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. రాంజీ గోండు సహా తెలంగాణ విమోచన పోరాటంలో పాల్గొన్న యోధుల చరిత్రను గుర్తించి స్మారక చిహ్నాలు ఏర్పాటు చేయాలని కోరారు.

హైదరాబాద్‌లో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విగ్రహంతో ప్రత్యేక మ్యూజియం ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి జిల్లా కేంద్రంలో విమోచన పోరాట చరిత్రను ప్రతిబింబించే మ్యూజియంలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పోరాటానికి సంబంధించిన చారిత్రక ప్రదేశాలను గుర్తించి అభివృద్ధి చేయాలని సూచించారు. సెప్టెంబర్ 17ను మరో పేరుతో నిర్వహించడం చారిత్రక వాస్తవాలను విస్మరించడమేనని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడంలో నిర్లక్ష్యం చేశాయని ఆరోపించారు. రాజకీయాలకు అతీతంగా తెలంగాణ చరిత్రను గౌరవించాలని కోరారు.

**25 రకాల సేవా కార్యక్రమాలు చేపడతాం:**
డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 17 వరకు 'సేవా సంకల్ప అభియాన్' నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ములుగు జిల్లాలో ప్రజా భాగస్వామ్యంతో వైద్య శిబిరాలు, రక్తదానం, మొక్కలు నాటడం, పరిశుభ్రత కార్యక్రమాలు, విద్యార్థులకు విద్యా మార్గదర్శనం, యువతకు నైపుణ్యాభివృద్ధి, రైతులకు అవగాహన, వృద్ధులకు సేవలు, అవయవదానంపై అవగాహన వంటి 25 రకాల కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు చేరేలా గ్రామస్థాయిలో అవగాహన కల్పిస్తామని తెలిపారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా, ప్రధానమంత్రి సురక్షా బీమా, అటల్ పెన్షన్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు.

**సెప్టెంబర్ 17న 'ఆశీస్సుల దీపం:**
సెప్టెంబర్ 17న సాయంత్రం 7 గంటలకు దేవాలయాలు, ప్రముఖ పుణ్యక్షేత్రాలు, బహిరంగ ప్రదేశాల్లో 25 దీపాలు వెలిగిస్తూ 'ఆశీస్సుల దీపం' కార్యక్రమం నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీరా కృష్ణవేణి నాయక్, సేవా సంకల్ప అభియాన్ జిల్లా కన్వీనర్ నగరపు రమేశ్, జిల్లా ఉపాధ్యక్షులు జినుకల కృష్ణాకర్ రావు, భర్తాపురం నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీలమంతుల రవింద్రాచారి, రాష్ట్ర విధాన పరిశోధన సహ కన్వీనర్ గుగులోతు స్వరూప, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు మాదరి శ్రీకాంత్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కొర్ర సుమలత, జిల్లా కోశాధికారి గంగిశెట్టి రాజ్‌కుమార్, మాలోత్ ప్రేమ్ సింగ్, గాధం కుమార్, రేవతి, తదితరులు పాల్గొన్నారు.



# సంగమేశ్వర్ కల్లు దుకాణంలో ఎక్సైజ్ తనిఖీలు

### నాణ్యత నిర్ధారణ కోసం ల్యాబ్‌కు నమూనాలు

**జా వాయిస్ దోమకొండ సెప్టెంబర్ 15.**
దోమకొండ మండల పరిధిలోని సంగమేశ్వర్ గ్రామంలో ఉన్న కల్లు దుకాణంపై ఎక్సైజ్ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. దుకాణంలో విక్రయిస్తున్న కల్లు నాణ్యత, కల్తీ నియంత్రణ చర్యల్లో భాగంగా ఈ సోదాలు చేపట్టారు.తనిఖీల సందర్భంగా అధికారులు కల్లు నాణ్యతను పరిశీలించి, రసాయన పరీక్షల నిమిత్తం పలు నమూనాలను సేకరించారు. కల్లులో హానికర రసాయనాలు ఏమైనా కలిపారా లేదా అన్నది నిర్ధారించేందుకు ఈ శాంపిల్స్‌ను సంబంధిత ప్రయోగశాలకు పంపనున్నట్లు అధికారులు తెలిపారు.ల్యాబ్ నుంచి వచ్చే పరీక్ష ఫలితాల ఆధారంగా నిర్వాహకులపై తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ అధికారులు స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతూ కల్తీకి పాల్పడితే దుకాణ లైసెన్స్ రద్దు చేయడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎక్సైజ్ ఎస్ ఐ దీపిక హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రామరాజు, ముజీబ్, షాబుద్దీన్ పాల్గొన్నారు.

# ముల్కనూరు వాసికి డాక్టరేట్

### ఎన్ఐటీ సిల్చార్‌లో మూల రామ గౌడ్ పరిశోధనకు గుర్తింపు

**ప్రజా వాయిస్ భీమదేవరపల్లి**
భీమదేవరపల్లి మండలం ముల్కనూరు గ్రామానికి చెందిన మూల రామ గౌడ్ అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నారు. మూల ప్రభాకర్ - వజ్రమ్మల దంపతుల మూడో కుమారుడైన రామ గౌడ్, అస్సాం రాష్ట్రంలోని ప్రతిష్టాత్మక కేంద్రీయ విశ్వవిద్యాలయం ఎన్ఐటీ (చీ×) సిల్చార్ నుండి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో పిహెచ్‌డీ పూర్తి చేసి డాక్టరేట్ పట్టా అందుకున్నారు.ఐదేళ్ల పాటు సుదీర్ఘంగా సాగిన ఈ పరిశోధనలో భాగంగా ఆయన "హ్యూమన్ ఆక్టివిటీ రికగ్నిషన్ యూజింగ్ డీప్ లెర్నింగ్ మోడల్" అనే నూతన అంశంపై విస్తృత పరిశోధనలు నిర్వహించి పత్రాన్ని సమర్పించారు. సాంకేతిక రంగానికి ఉపయోగపడే రీతిలో సాగిన ఈ పరిశోధనకు గాను విశ్వవిద్యాలయం ఆయనకు డాక్టరేట్ ప్రకటించింది.గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చి జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక సంస్థలో పరిశోధన పూర్తి చేసిన డాక్టర్ మూల రామ గౌడ్‌ను పలువురు ప్రముఖులు అభినందించారు. సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ముల్కనూర్ ప్రజా గ్రంథాలయ చైర్మన్ వంగ రవీందర్, గ్రామ సర్పంచ్ జాలి రంగారెడ్డి, గొల్లపల్లి లక్ష్మయ్య, పల్లా ప్రమోద్ రెడ్డి, ఎదలాపురం తిరుపతి, తాళ్ల వీరేశం తదితర స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు రామ గౌడ్‌ను అభినందిస్తూ, ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.



# సుల్తాన్‌పురంలో వికసిత్ గ్రామ పంచాయతీ ప్లాన్‌పై గ్రామసభ

### 2027-28 అభివృద్ధి పనుల గుర్తింపు.. సామాజిక, వనరుల పటాల రూపకల్పన

### ప్రజల అవసరాలకు అనుగుణంగా సమగ్ర అభివృద్ధి ప్రణాళిక



**ప్రజా వాయిస్ : గుర్రంపోడు మండలం**
నల్గొండ జిల్లా,గుర్రంపోడు మండలంలోని ఆదర్శ గ్రామమైన సుల్తాన్‌పురంలో వికసిత్ గ్రామ పంచాయతీ ప్లాన్ వీజీపీపై ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన పనులను ప్రజల అవసరాలకు అనుగుణంగా గుర్తించి ప్రణాళిక రూపొందించారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, ఏపీవోలు, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు. పీడీ శేఖర్‌రెడ్డి, డీపీవో వనం తరుణ్ చక్రవర్తి వికసిత్ గ్రామ పంచాయతీ ప్లాన్, ప్రజల భాగస్వామ్యం, గ్రామాభివృద్ధిపై అవగాహన కల్పించారు.గ్రామసభలో 2027--28లో చేపట్టాల్సిన రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం, మౌలిక వసతులు, పచ్చదనం తదితర అభివృద్ధి పనులను గుర్తించారు. అలాగే గ్రామంలోని కుటుంబాలు, ప్రభుత్వ ఆస్తులు, సహజ వనరులను గుర్తిస్తూ సామాజిక, వనరుల పటాలను రూపొందించారు.కార్యక్రమం సర్పంచ్ వాడపల్లి శివ, పాలకవర్గం ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### 272 మంది లబ్ధిదారులకు రూ.1.05 కోట్ల విలువైన సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**ప్రజా వాయిస్ పరకాల**
పేద ప్రజలకు అండగా నిలుస్తూ,పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.మంగళవారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల టౌన్, పరకాల,నడికూడ, ఆత్మకూరు,దామెర మండలాల పరిధిలోని 272 మంది లబ్ధిదారులకు రూ.1,05,08,250 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అనారోగ్యంతో వైద్య ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో భరోసా కల్పిస్తోందన్నారు.ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని,సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రం ధనిక రాష్ట్రం నుంచి అప్పుల కుప్పగా మారిందని ఎమ్మెల్యే విమర్శించారు.గత ప్రభుత్వ హయాంలో కల్యాణలక్ష్మి,ముఖ్యమంత్రి సహాయనిధి పథకాల అమలులో అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ పలు పథకాలను అమలు చేస్తోందని రేవూరి ప్రకాశ్ రెడ్డి వివరించారు.నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ చీరల పంపిణీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్,రైతు రుణమాఫీ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు బీమా,సన్న వడ్లకు క్వింటాలుకు



రూ.500 బోనస్, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ,వడ్డీలేని రుణాలు,శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇళ్ల వంటి సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.పేద, మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని,అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.



# ఎల్లంకి శ్రీనివాస్ ఆశయాలను కొనసాగిద్దాం

## సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య

ప్రజావాయిస్/సంస్థాన్ నారాయణపురం

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం లోని అల్లం దేవి చెరువు గ్రామంలో మాజీ ఎంపీపీ కామ్రేడ్ ఎల్లంకి శ్రీనివాస్ 11 వ వర్ధంతిని ఆయన స్థూపం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య మాట్లాడుతూ ఎల్లంకి శ్రీనివాస్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం, పేదల సంక్షేమం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాలు కొనసాగించి ముందుకు తీసుకువెళ్లడం ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. సర్వేల్, మల్లారెడ్డిగూడెం, గుజ్జ, రాజన్న బావి, గొల్లగూడెం , లింగం వారి గూడెం గ్రామాలలో రైతుల ,కూలీలతో గీత కార్మికులు తో మమేకమైన సుపరిచితుడు శ్రీనివాస్ అని గుర్తు చేశారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా వెంటనే స్పందించే భావం కలిగిన గొప్ప నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కే శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సీపీఐ జిల్లా సమితి సభ్యుడు కలకొండ సంజీవ, గీత పనివారల సంఘం నాయకుడు పందుల యాదగిరి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుర్వి నరసింహ,పల్లె మల్లారెడ్డి, వీరమల్ల యాదయ్య, సర్పంచ్ ముత్యాల అంజయ్య, నాయకులు లాలునాయక్, పల్లె గోపాల్ రెడ్డి, ఇద్దయ్య, భీమనపల్లి గాలయ్య, పల్లె రాములు, గుండు నరసింహ, ప్రజాసంఘాల నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# చింతగూడెంలో యశోద ఉచిత వైద్య శిబిరం

## గ్రామ ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు

## గుర్రంపోడు మండలం సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గంగలి కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా

ప్రజా వాయిస్ : గుర్రంపోడు మండలం,

నల్గొండ జిల్లా,గుర్రంపోడు మండలం చింతగూడెం (శాభాజీపురం) గ్రామంలో యశోద హాస్పిటల్స్, మలక్‌పేట ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గుర్రంపోడు మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు, చింతగూడెం సర్పంచ్ గంగలి కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన శిబిరానికి గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.యశోద హాస్పిటల్ వైద్యులు డా. జి. జయశ్రీ, డా. అనుశ్రీ ఆధ్వర్యంలో జనరల్ చెకప్, బీపీ, షుగర్, ఈసీజీ, కంటి, ఆర్థోపెడిక్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. వృద్ధులు, మహిళలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా 200 మందికి పైగా వైద్య సేవలు పొందారు.ఈ సందర్భంగా గంగలి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, యశోద హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.




# సమాచార హక్కు ప్రచార్ సమితి నియోజకవర్గ కార్యదర్శిగా సురేష్

ప్రజా వాయిస్ /డిండి

డిండి మండలం,నిజాంనగర్ గ్రామానికి చెందిన మాదా సురేష్ ను సమాచార హక్కు ప్రచార్ సమితి దేవరకొండ నియోజకవర్గ కార్యదర్శిగా నియమించి ఉత్తర్వులు జారీ చేసిన వ్యవస్థాపక/రాష్ట్ర అధ్యక్షుడు కాట్రావత్ రాజు నాయక్. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ఈ నియమకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలుపుతూ.. సంఘ నియమాలకు లోబడి, సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించి,ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఒక ప్రకటనలో తెలిపారు.

# చలో బైరాన్‌పల్లి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- తీగల్ సీపీఎం కార్యాలయంలో కరపత్రం ఆవిష్కరణ
- తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను స్మరించుకోవాలి
- సెప్టెంబర్ 17న దుద్దడ క్రాస్ రోడ్ నుంచి బైరాన్‌పల్లికి పాదయాత్ర
- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య పిలుపు



ప్రజా వాయిస్ సిద్దిపేట జిల్లా / గజ్వేల్ నియోజకవర్గం : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నైజాం పాలకులు, భూస్వాములు, జమీందారులు, జాగీర్దారులు, పటేల్, పట్వారీల అరాచకాలకు వ్యతిరేకంగా ప్రజలు సాగించిన పోరాట చరిత్రను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య అన్నారు. చలో బైరాన్‌పల్లి కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని తీగల్‌లోని సీపీఎం కార్యాలయంలో ఆవిష్కరించారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం సాధారణ ప్రజలు తుపాకులు పట్టి పోరాడిన చరిత్ర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానిదని ఎల్లయ్య పేర్కొన్నారు. నైజాం పాలనలో ప్రజలు ఎదుర్కొన్న అణచివేత, అరాచకాలకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో అనేక మంది ప్రాణత్యాగాలు చేశారని తెలిపారు. బైరాన్‌పల్లిలో జరిగిన దుర్ఘటనను స్మరించుకుంటూ ప్రతి ఏడాది నిర్వహించే సంస్మరణ కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. బైరాన్‌పల్లిలో ఒకేరోజు 96 మందిని హతమార్చిన ఘటనతో పాటు, మరుసటి రోజు సమీపంలోని కూటిగల్ గ్రామంలో 22 మందిని తుపాకులతో కాల్చి చంపి మర్రిచెట్టుకు వేలాడదీసిన ఘటనలు తెలంగాణ పోరాట చరిత్రలో విషాదకర ఘట్టాలుగా నిలిచాయని పేర్కొన్నారు. నైజాం పాలనకు వ్యతిరేకంగా ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల పోరాట స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సంస్మరణ సభకు సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు, సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్కా రాములు హాజరుకానున్నారని తెలిపారు. సెప్టెంబర్ 17, గురువారం ఉదయం 10 గంటలకు దుద్దడ క్రాస్ రోడ్ నుంచి బైరాన్‌పల్లి వరకు చలో బైరాన్‌పల్లి కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రజలు, కార్మికులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సందబోయిన ఎల్లయ్య కోరారు.

# గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్



ప్రజా వాయిస్ సంగారెడ్డి (అందోల్ ) ;

అసెంబ్లీ ఎన్నికల సమయంలో గిరిజనులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ డిమాండ్ చేశారు.జోగిపేటలోని లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ లో గిరిజన నాయకులు నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ , గిరిజన ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో గిరిజనులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయకుండా మోసం చేసిందన్నారు.

కేసీఆర్ గారు బీఆర్ఎస్ ప్రభుత్వం లో గిరిజనుల జనాభాకు అనుగుణంగా ఎస్టీలకు 10% రిజర్వేషన్ లు ఇవ్వడం జరిగింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 3,146 తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించామని, తద్వారా సుమారు 30 వేల మంది గిరిజనులు ప్రజాప్రతినిధులుగా ఎదిగే అవకాశం కల్పించడం జరిగింది. హైదరాబాద్‌లో సేవాలాల్ బంజారా భవన్, కొమురం భీం ఆదివాసీ భవన్ ను నిర్మించుకోవడం జరిగిందనీ తెలిపారు . గిరిజనుల కోసం సుమారు రూ.100 కోట్ల ఆస్తులు, రూ.25 కోట్ల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. తండాలకు విద్యుత్ సదుపాయం కల్పించడంతో పాటు ఇంటింటికీ తాగునీరు అందించడం జరిగింది. కేసీఆర్ పదేళ్ల పాలనలో తండాల్లో జీవన ప్రమాణాలు గణనీయంగా పెరిగాయి, గురుకులాలు, వసతి గృహాల్లో నాణ్యమైన విద్య, వసతి, భోజన సౌకర్యాలు కల్పించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గురుకులాలు, వసతి గృహాల్లో పరిస్థితులు అధ్వానంగా తయారయ్యాయని ఆరోపించారు. మూడు సంవత్సరాలు గడుస్తున్నా గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం దారుణమని, రాజకీయంగా కూడా గిరిజనులకు తగిన అవకాశాలు కల్పించడం లేదన్నారు. గిరిజన కార్పొరేషన్లకు తగిన నిధులు కేటాయించి గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలన్నారు.ఎరుకల సంఘానికి కేటాయించిన భూమిని అందించడంలో అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని, వెంటనే ఆ భూమిని వారికి అప్పగించాలన్నారు. ప్రైవేట్ కంపెనీలలో ఎస్టీ సామాజిక వర్గానికి ప్రాధాన్యత కల్పిస్తామని కాంగ్రెస్ హామీ అమలు చేయాలన్నారు. అసైన్‌మెంట్, పోడు భూములకు పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చి ప్రభుత్వం మాట తప్పిందని అన్నారు.

గిరిజన విద్యార్థుల చదువు కోసం రూ.25 వేల నుంచి రూ.లక్ష వరకు ప్రోత్సాహకం అందిస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం హామీని విస్మరించిందన్నారు. తరతరాలుగా అడవులలో జీవిస్తూ విద్యకు దూరంగా ఉన్న గిరిజనులకు విద్య, ఉపాధి, ఆర్థిక అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు , రమేష్ నాయక్ , రాణా రాథోడ్ , రవి నాయక్ , తిలక్, చంద్రశేఖర్ , గణేష్ నాయక్, ప్రవీణ్ నాయక్ , రమేష్ , తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 17న ప్రతి తండాలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

## గిరిజనుల ఆత్మగౌరవం, స్వయం పాలనకు కేసీఆర్ కృషి మరువలేనిది

## పాలకుర్తి నియోజకవర్గ గిరిజన నాయకులకు దిశానిర్దేశం చేసిన అభిమాన్ గాంధీ నాయక్

ప్రజా వాయిస్ ప్రతినిధి/ పాలకుర్తి/ సెప్టెంబర్ 15

పాలకుర్తి: తెలంగాణ గిరిజన సమాజానికి ఆత్మగౌరవం, స్వయం పాలన, రాజకీయ ప్రాతినిధ్యం, అభివృద్ధికి బలమైన పునాది వేసిన మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపేందుకు ఈనెల 17న రాష్ట్రంలోని ప్రతి తండాలో ఆయన చిత్రపటానికి పాలాభిషేకాలు నిర్వహించనున్నట్లు గిరిజన నాయకులు తెలిపారు.మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు, మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుతో పాలకుర్తి నియోజకవర్గ స్థాయి గిరిజన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ తొలి గిరిజన కార్పొరేషన్ మాజీ చైర్మన్ ధరావత్ అభిమాన్ గాంధీ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీఆర్ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి రాజేష్ నాయక్ బానోత్ మహేందర్ నాయక్ పాల్గొని కార్యక్రమంపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గిరిజన రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచడం ద్వారా గిరిజన యువతకు విద్య, ఉద్యోగ రంగాల్లో మరిన్ని అవకాశాలకు కేసీఆర్ ప్రభుత్వం మార్గం సుగమం చేసిందన్నారు. అలాగే మా తండాలో మా రాజ్యం అనే గిరిజనుల చిరకాల ఆకాంక్షను నెరవేర్చేలా 3,146 తండాలు, గూడాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి స్వయం పాలనలో భాగస్వామ్యం కల్పించారని పేర్కొన్నారు.గిరిజనుల ఆత్మగౌరవం, హక్కులు, స్వయం పాలన, అభివృద్ధి కోసం కేసీఆర్ చేసిన కృషికి కృతజ్ఞతగా ఈనెల 17న పాలకుర్తి నియోజకవర్గ పరిధిలోని ప్రతి తండాలో పాలాభిషేక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు.కేసీఆర్ గిరిజనుల కోసం నిర్ణయాలు తీసుకున్న నాయకుడని, తండాలకు స్వయం పాలన అందించిన నాయకుడని, గిరిజనుల ఆత్మగౌరవానికి అండగా నిలిచారని నాయకులు కొనియాడారు. కేసీఆర్ చిత్రపటంతో పాటు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చిత్రపటానికి కూడా పాలాభిషేకం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రామ్‌సింగ్ నాయక్, ఎల్-జేఏసీ నియోజకవర్గ కన్వీనర్ ధరావత్ జైసింగ్ నాయక్, రాయపర్తి మండల పార్టీ మాజీ అధ్యక్షుడు మునావత్ నరసింహ నాయక్, పెద్దవంగర నాయకుడు ధారావత్ రమేశ్ నాయక్ తో పాటు వివిధ మండలాల ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షులు, తాజా సర్పంచులు, మాజీ సర్పంచులు, గిరిజన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బాల్య వివాహాల నిషేధ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

## జిల్లా కలెక్టర్ కె.హరిత

ప్రజా వాయిస్ ఆసిఫాబాద్

కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో మంగళవారం పోలీస్, రెవెన్యూ, శిశు సంక్షేమ, వైద్య ఆరోగ్య, విద్య, పంచాయతీరాజ్ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ కె.హరిత సమీక్ష సమావేశం నిర్వహించారు.మిషన్ వాత్సల్య కార్యక్రమం కింద బాల్య వివాహాల నిషేధ చట్టం, పోక్సో చట్టాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేసేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని కె.హరిత సూచించారు. బాల్య వివాహాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని, భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలపై తల్లిదండ్రులకు వివరించాలని, కిశోర బాలికల సాధికారతను పర్యవేక్షించాలని తెలిపారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాలని, లైంగిక నేరాల నుంచి బాలల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, లైంగిక వేధింపులు, అశ్లీల చిత్రాల కోసం పిల్లలను ఉపయోగించేవారిని గుర్తించి పోక్సో చట్టం కింద కఠినంగా శిక్షించాలని ఆదేశించారు. గ్రామ, మండల స్థాయిలలో కమిటీలు ఏర్పాటు చేసి సర్పంచ్‌లు, స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వాములు చేయాలని తెలిపారు.అనంతరం మన అంగన్వాడీ -- మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా 9వ పోషణ మాసంపై సమీక్షించారు. ఈ నెల 9 నుంచి వచ్చే నెల 8 వరకు అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ మాసాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, పిల్లలు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందించాలని,



మూడేళ్లలోపు పిల్లలందరూ అంగన్వాడీల్లో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పప్పు, ఆకుకూరలు, చిరుధాన్యాలతో కూడిన అనుబంధ పోషకాహారం అందించాలని సూచిస్తూ పోషణ మాసం గోడ ప్రతులను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి స్వరూపారాణి, జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, జిల్లా విద్యాధికారి సచ్చిదానంద చారి, డీసీపీఓ మహేష్, జిల్లా మాధ్యమిక విద్యాధికారి రాందాస్, సీడీపీఓలు, సఖి-బాలల రక్షణ సిబ్బంది, శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కుట్రలు, కుతంత్రాలతో ప్రజానాయకుడు బీర్ల అయిలయ్య ప్రతిష్ఠను దెబ్బతీయలేరు

**నిజాలు తెలుసుకోకుండా ఆరోపణలు చేయడం సరికాదు**

**ఆరోపణలు చేసే వారు ఆధారాలతో ప్రజాక్షేత్రంలోకి రావాలి**

**రాజకీయంగా ఎదుర్కోలేక వ్యక్తిగత ఆరోపణలు చేయడం తగదు**

**ప్రజా నాయకుడు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పై బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలి**



ప్రజా వాయిస్ / బొమ్మలరామారం
ఆలేరు ప్రజల గుండెల్లో నిలిచిన ప్రజానాయకుడు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను ప్రజాక్షేత్రంలో ఎదుర్కోలేక ప్రతిపక్ష నాయకులు కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతున్నారని తుర్కపల్లి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు, సింగిల్ విండో చైర్మన్ ధీరావత్ శంకర్ నాయక్, తుర్కపల్లి కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, రాజారాం నాయక్ ఆరోపించారు. మంగళవారం బొమ్మలరామారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తాము గత 20 ఏళ్లుగా రియల్ ఎస్టేట్ రంగంలో కొనసాగుతున్నామని, ఎవరు అధికారంలో ఉన్నా, ఎవరు అధికారంలో లేకపోయినా తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. బీర్ల అయిలయ్యతో సన్నిహితంగా ఉండటం, పార్టీలో పదవులు పొందడం కారణంగా తాము నిర్వహిస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఎమ్మెల్యేకు కూడా సంబంధం ఉందని ప్రతిపక్షాలు ఆరోపించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బొమ్మలరామారం మండల కేంద్రంలోని రంగాపూర్, బొమ్మలరామారం రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్లు 76, 78, 142, 143లో ఉన్న 14 ఎకరాల 26 గుంటల భూమిని అసలు పట్టాదారులైన ఎరువ శశికాంత్ రెడ్డి, తండ్రి మోహన్ రెడ్డి తదితరుల నుంచి భూమికి సంబంధించిన అన్ని పత్రాలను పరిశీలించి, చట్టబద్ధంగా కొనుగోలు చేశామని వారు తెలిపారు. ఈ విషయాన్ని అసలు పట్టాదారులతో కలిసి స్పష్టం చేశారు. రాజకీయంగా తమ వ్యాపారానికి ఇబ్బందులు కలిగించడంతో పాటు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను రాజకీయంగా ఎదుర్కోలేక భూముల వ్యవహారాన్ని ఆయనకు అంటగట్టి బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపించారు. భూమికి సంబంధించి ఆరోపణలు చేస్తున్న వారు తమ వద్ద ఉన్న పత్రాలతో ప్రజాక్షేత్రంలోకి రావాలని, తాము కూడా అసలు పట్టాదారులతో పాటు సంబంధిత పత్రాలతో ముందుకు వస్తామని అన్నారు.

**ఎమ్మెల్యేకు ఎలాంటి సంబంధం లేదు**

అసలు పట్టాదారులు మాట్లాడుతూ తమ ఆర్థిక అవసరాల నిమిత్తం భూమిని శంకర్ నాయక్, చాడ భాస్కర్ రెడ్డి, రాజారాం నాయక్ కి విక్రయించామని, ఈ వ్యవహారంలో మరెవరి ప్రమేయం లేదని తెలిపారు. ఈ భూమికి ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. రాజకీయ కారణాలతో కొంతమంది తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. భూమికి సంబంధించిన వివాదంలో హైకోర్టులో కూడా తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందని పట్టాదారు ఎరువ శశికాంత్ రెడ్డి తెలిపారు.



# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి...

**|| మిర్యాలగూడ డిఎస్పి రవి....**

**ప్రజా వాయిస్/ అనుముల:**
హాలియా మున్సిపాలిటీ ఐదో వార్డు సాయి ప్రతాప్‌నగర్‌లో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద మిర్యాలగూడ డీఎస్పీ రవి, హాలియా సీఐ ఎస్. రాఘవరావు, ఎస్సై బండి సాయి ప్రశాంత్ పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ రవి మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు, నిమజ్జన వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు. నిమజ్జన సమయంలో పోలీసుల సూచనలు పాటిస్తూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ఉత్సవాలను సజావుగా నిర్వహించాలని తెలిపారు. అనంతరం డిఎస్పి, సిఐ,ఎస్ఐ లను పుచ్చకాయల రమణారెడ్డి ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండపం నిర్వాహకులు పుచ్చకాయల రమణారెడ్డి, అంబటి మల్లికార్జున్‌రెడ్డి, జైపాల్ రెడ్డి తో పాటు పలువురు భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17న 'చలో నాంపల్లి' సభను విజయవంతం చేయాలి: సీపీఐ

**తెలంగాణ సాయుధ వారోత్సవాల సందర్భంగా గ్రామాల్లో అమరవీరులకు నివాళులు**



**మోటకొండూరు, సెప్టెంబరు 15(ప్రజా వాయిస్):-**
సెప్టెంబర్ 17న హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం మోటకొండూరు మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఆయన సాయుధ పోరాట అమరవీరుల స్తూపాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిజాం నిరంకుశత్వం, దొరలు, భూస్వాముల అకృత్యాలకు వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో 1946 నుండి 1951 వరకు సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగ్గదన్నారు. 'బాంచెన్ దొర నీ కాళ్లు మొక్కుతా' అన్న పీడిత ప్రజానీకం ఆయుధాలు పట్టి, 'దున్నేవాడికే భూమి' నినాదంతో భూస్వాముల అరాచకాలను అంతం చేశారని గుర్తు చేశారు. రావి నారాయణరెడ్డి, మగ్దూం మొహియుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి వంటి మహనీయుల స్ఫూర్తితో సాగిన ఈ పోరాటంలో 4,000 మంది అమరులయ్యారని, 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచడంతో పాటు వేలాది గ్రామాలకు వెట్టిచాకిరీ నుంచి విముక్తి లభించిందని వివరించారు. ఆరుట్ల కమలాదేవి, రామచంద్రారెడ్డి, కట్కూరి సుశీలమ్మ తదితరుల నాయకత్వంలో పనిచేసి అమరులైన స్థానిక యోధులు మచ్చా శ్రీహరి, ఎలగందుల శ్రీరాములు (కాటేపల్లి), కొమ్మగాని స్వామి, బండి జగన్నాథం (ముత్తిరెడ్డిగూడెం), శనివారం సత్తయ్య (చాడ), పేరబోయిన రామచంద్రయ్య, లగ్గాల పాపయ్య (మాటూరు), రెడ్డిగంటి శేషయ్య (మోటకొండూరు)ల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకుని నివాళులర్పించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను విద్యార్థుల పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి. సెప్టెంబర్ 17ను ప్రభుత్వం అధికారికంగా 'విముక్తి దినంగా' ప్రకటించి నిర్వహించాలనీ ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గాధగాని మాణిక్యం, సహాయ కార్యదర్శులు ముసుకు పెంటారెడ్డి, ఆలేటి బాలరాజు, మండల కార్యవర్గ సభ్యులు పల్లె వెంకన్న, పశువుల నరసింహ, మంచాల రాధమ్మ, బొడిగె సుదర్శన్, సుధాగాని వెంకన్న, మంచాల సుదర్శన్, ఎండి పాషా, కంచర్ల మల్లయ్య, దేవల్ల బాలరాజు, మంచాల మాధవి, మంచాల సువర్ణ, ఎండి యూసుఫ్, బండి అనసూయ, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ ఉత్సవాలపై ముస్లిం మత పెద్దలతో ఎస్పీ సమావేశం

**నిర్మల్, (ప్రజావాయిస్ ప్రతినిధి):**
గణేష్ నవరాత్రి ఉత్సవాలు, శోభాయాత్ర, నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ ముస్లిం మత పెద్దలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలో కొనసాగుతున్న సోదరభావం, పరస్పర సహకారం ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరిస్తూ శాంతియుత వాతావరణాన్ని కాపాడాలని సూచించారు. సమావేశంలో ముస్లిం మత పెద్దలు గతంలో గణేష్ ఉత్సవాల సమయంలో హిందూ సోదరులతో కలిసి పాల్గొన్న తమ అనుభవాలను గుర్తుచేసుకున్నారు. నిర్మల్‌లో అన్ని వర్గాల ప్రజల మధ్య ఉన్న స్నేహభావం, సామరస్యం కొనసాగాలని కోరారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లు, తమకు ఎదురవుతున్న సమస్యలు, పలు సూచనలను మత పెద్దలు ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. వారి అభిప్రాయాలను సానుకూలంగా విన్న ఎస్పీ, సమస్యలు ఎదురైతే పోలీసు శాఖను సంప్రదించాలని, అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ప్రజలందరూ తనకు సమానమేనని, ఎవరికైనా ఇబ్బంది ఎదురైతే తనను సంప్రదించవచ్చని ఎస్పీ స్పష్టం చేశారు. ఉత్సవాలు, శోభాయాత్ర, నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు. ప్రజల సహకారంతో నిర్మల్ జిల్లాలో శాంతి, సోదరభావం, పరస్పర గౌరవంతో గణేష్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిద్దామని ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, సీఐలు కృష్ణ, ప్రవీణ్, సమ్మయ్యతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# హమారా ప్రసాద్ పై రాజద్రోహం కేసు నమోదు చేయాలి

**హమారా ప్రసాద్ ను రాష్ట్ర బహిష్కరణ చేయాలంటూ**

**కండ్లకు గంతలతో,ప్లకార్డులతో జేబీపీ, పార్టీ నాయకుల నిరసన**

**జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ డిమాండ్**





ప్రజా వాయిస్ కొత్తగూడెం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం జిల్లా కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత,ప్రపంచ మేధావి అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ,అంబేద్కర్ పై ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా కల్పిత నాయకుడు అని పుస్తకం రాస్తున్న హమారా ప్రసాద్ ను తక్షణమే అరెస్ట్ చేసి,రాజద్రోహం కేసు నమోదు చేసి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ జేబీపీ, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి బస్టాండ్ తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద కండ్లకు గంతలు కట్టుకొని ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ గత కొంత కాలంగా అంబేద్కర్ పై హమారా ప్రసాద్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఆయనను అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. ఆర్ఎస్ఎస్,బీజేపీ మతోన్మాదులు వెనుక ఉండి హమారా ప్రసాద్ తో అంబేద్కర్ కు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఈ నెల 18వ తేదీన విడుదల చేస్తాను అని ప్రకటించిన కల్పిత నాయకుడు పుస్తకాన్ని ఆవిష్కరించకుండా చూడాల్సిన భాధ్యత అన్ని పార్టీలపై ఉందన్నారు. శాసనసభ సమావేశాలు జరుగుతున్న ప్రస్తుత తరుణంలో,అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా పదవులలో ఉన్న,తెలంగాణ అసెంబ్లీకి సంబంధించిన ఒక్క ఎమ్మెల్యే గానీ,ఎమ్మెల్సీ గానీ ఈ అంశంపై మాట్లాడకపోవడం దారుణమన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం లోని ఆర్టికల్ 3 వల్లనే తెలంగాణ రాష్ట్రం సాకారమైంది,కాబట్టే ఈ రోజు తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఉన్నారని మీ నాయకుడు రాహుల్ గాంధీ దేశం మొత్తం రాజ్యాంగాన్ని పట్టుకొని తిరుగుతుంటే రాష్ట్రంలో మాత్రం హమారా ప్రసాద్ అంబేద్కర్ ను విమర్శిస్తుంటే చర్యలు తీసుకోకపోవడం లోని ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. కాబట్టి రాజ్యాంగాన్ని గౌరవించవలసిన పదవిలో ఉన్న రేవంత్ రెడ్డి ఈనెల18వ తేదీన పుస్తక ఆవిష్కరణను నిలువరించాలని,లేదంటే తర్వాత జరిగే పరిణామాలకు రేవంత్ రెడ్డి సర్కార్ పూర్తి బాధ్యత వహించాలన్నారు. అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న హమారా ప్రసాద్ ను అరెస్ట్ చేసి,రాజ ద్రోహం కేసు నమోదు చేసి,రాష్ట్ర బహిష్కరణ చేసి రాష్ట్రంలో శాంతి,భద్రతలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్,అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్,మున్నా,కిరణ్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరం

**గ్రామస్తులకు మెరుగైన కంటి వైద్యం అందించడమే లక్ష్యం..**

**మాడ్గి గ్రామ సర్పంచ్ హర్షద్ జామా పటేల్..**




**ప్రజా వాయిస్ జహీరాబాద్:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలో గ్రామీణ ప్రజలకు కంటి వైద్య సేవలను చేరువ చేయాలనే లక్ష్యంతో వేలేమేఘన ఐ హాస్పిటల్, బీదర్ వారి ఆధ్వర్యంలో మంగళవారం మాడ్గి గ్రామ సర్పంచ్ హర్షద్ జామా పటేల్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించి నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామస్తులకు కంటి పరీక్షలు నిర్వహించి, కంటి సమస్యలను గుర్తించి వైద్యులు తగిన సూచనలు అందించారు. అదేవిధంగా కంటి చూపు విషయంలో నిర్లక్ష్యం చేయకుండా సమస్యలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని వైద్య సిబ్బంది సూచించారు. గ్రామ సర్పంచ్ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు. అంతేకాకుండా గ్రామ ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించేందుకు ఇలాంటి వైద్య శిబిరాలు మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిబిల్ మిశ్రాంకర్, ఉప సర్పంచ్ సవిత, రంగారెడ్డి, వార్డ్ సభ్యులు, మరియు హాస్పిటల్ సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కోసం

# చీఫ్ విప్ అది శ్రీనివాస్‌కు వినతిపత్రం..

**- కోవిడ్ 19 విపత్కర పరిస్థితుల్లోను సేవాలందించినం**

**- సేవలకు గుర్తింపు, ఉద్యోగానికి భద్రత, ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల రెగ్యులరైజేషన్ సాధించే వరకు ఐక్యంగా పోరాడుతం**



**ప్రజా వాయిస్, కరీంనగర్:**
కరీంనగర్ ఎన్ హెచ్ ఎం ఎంప్లాయిస్ జే ఏ సి ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ రాష్ట్రంలోని ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్య రెగ్యులరైజేషన్ కోసం వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సేవలు కోవిడ్-19 వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం అందించిన సేవలను తీరును ఆయన విన్నవించమన్నారు. సేవలకు గుర్తింపు – ఉద్యోగానికి భద్రత – ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల రెగ్యులరైజేషన్ సాధించే వరకు ఐక్యంగా పోరాటం సాగిస్తామన్నారు. వినతిపత్రాన్ని స్వీకరించిన చీఫ్ విప్ ఆది శ్రీనివాస్ స్పందిస్తూ ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని, కోవిడ్ సమయంలో వారు అంకితభావంతో సేవలందించారని పేర్కొన్నారు. ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల రెగ్యులరైజేషన్ అంశంపై తప్పకుండా సహకరిస్తానని, సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కోసం ప్రజాప్రతినిధులను కలిసి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే కార్యక్రమంలో భాగంగా ఈ భేటీ నిర్వహించినట్లు జె.ఏ.సి ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేష్, డాక్టర్ పుల్లారావు, డాక్టర్ హరిష్, డాక్టర్ విశ్వేశ్వర్, డాక్టర్ శ్రావిక తదితరులు పాల్గొన్నారు.



## 107 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేత

### అర్హతే ప్రామాణికం.. అర్హులైన ప్రతి కుటుంబానికీ ఇల్లు

### అర్హత ఉన్నా మంజూరు కాని వారినీ గుర్తిస్తాం: ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**బాసర ప్రజావాయిస్ :** బాసర మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించిన మంజూరు పత్రాలను 107 మంది లబ్ధిదారులకు ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అందజేశారు. ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులు ఎమ్మెల్యే చేతుల మీదుగా మంజూరు పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఎలాంటి భేదాభిప్రాయాలు, పక్షపాతాలకు తావులేకుండా అర్హులైన ప్రతి కుటుంబానికీ ఇల్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హత ఉన్నప్పటికీ ఇల్లు మంజూరు కాని వారిని గుర్తించి, వారికి కూడా ప్రభుత్వ పథకం అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి సొంత ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. అర్హులైన లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, దశలవారీగా అర్హులందరికీ పథకం అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజావాయిస్ బాసర ప్రతినిధి: లక్ష్మణ్**





## వీధి కుక్కల బెడద నుంచి ప్రజలకు రక్షణ కల్పించాలి

### మున్సిపల్ కమిషనర్ ప్రభాకర్ కు వినతి..

### 36వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ అప్పం శ్రావణ్..

**ప్రజా వాయిస్ జహీరాబాద్:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న వీధి కుక్కల బెడదను అరికట్టి ప్రజలకు రక్షణ కల్పించాలని 36వ వార్డు కౌన్సిలర్ అప్పం శ్రావణ్ మున్సిపల్ అధికారులను కోరారు. ఈ మేరకు మంగళవారం జహీరాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ జి.ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అప్పం శ్రావణ్ మాట్లాడుతూ, పట్టణంలోని పలు ప్రాంతాల్లో వీధి కుక్కల సంఖ్య గణనీయంగా పెరిగిపోయిందని తెలిపారు. ఇటీవల వీధి కుక్కల దాడుల్లో పలువురు స్థానికులు గాయపడిన ఘటనలు చోటుచేసుకున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఒంటరిగా బయటకు వెళ్లేందుకు ప్రజలు, చిన్నారులు భయాందోళనలకు గురవుతున్నారని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని వీధి కుక్కల నియంత్రణకు మున్సిపల్ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కుక్కల నియంత్రణతో పాటు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని కూడా కోరారు. కౌన్సిలర్ వినతి పై మున్సిపల్ కమిషనర్ జి. ప్రభాకర్ సానుకూలంగా స్పందించి ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ వీధి కుక్కల సమస్య పరిష్కారానికి తగిన చర్యలు చేపడతామని కమీషనర్ తెలిపారు..



## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

**ప్రజా వాయిస్ దుబ్బాక/ దౌల్తాబాద్, సెప్టెంబర్ 15:** దౌల్తాబాద్ మండలం గాజులపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు గణపురం నర్సింలు జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న సందర్భంగా మంగళవారం పాఠశాలలో సర్పంచ్ పంజ స్వామి, ప్రధానోపాధ్యాయుడు త్యాగరాజు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాజులపల్లి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల అభివృద్ధికి చేస్తున్న కృషికి గుర్తింపుగా ప్రతి ఏటా జిల్లా స్థాయిలో పురస్కారాలు లభించడం సంతోషకరమన్నారు. ఉపాధ్యాయుల కృషి పాఠశాల ప్రతిష్ఠను మరింత పెంచుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు విద్యలో ఉన్నతంగా రాణించేలా మరింత అంకితభావంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రేమ్ కుమార్, ఉపాధ్యాయులు నవీన్ రెడ్డి, జ్యోతిర్మయి, రోజా పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు నరేందర్, సురేందర్, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ పాఠశాలల సమస్యల పరిష్కారానికి కృషి

### విద్యతోనే మనిషికి సంస్కారం: చైర్మన్ జాము రవి

### మున్సిపాలిటీ ఉత్తమ మరియు ఉపాధ్యాయులందరికి ఘనంగా సన్మానం

**మేడ్చల్, మూడు చింతలపల్లి ( ప్రజా వాయిస్ ):** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మూడుచింతలపల్లి మున్సిపల్ పరిధిలోని రైతు వేదికలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ జాము రవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించి పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ జాము రవి మాట్లాడుతూ..... ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్య వల్ల మనిషికి జ్ఞానంతో పాటు సంస్కారం కూడా వస్తుందని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. పాఠశాలల్లో ఏవైనా సమస్యలు, మౌలిక వసతుల ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని జాము రవి స్పష్టం చేశారు. విద్యాభివృద్ధికి మున్సిపల్ పాలకవర్గం ఎల్లప్పుడూ సహకరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో



మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ గులాం ఇద్రీష్, మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్, ఎంఈవో భాగ్యమణి, కౌన్సిలర్లు లత వెంకట్ రెడ్డి, శ్రీవాణి వైద్యనాథ్, సరిత శ్రీనివాస్, రాజు, రమేష్, పీఆర్టీయూ అధ్యక్షుడు రాజిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు నరసింహారావు, సుబ్బారావు, శ్రీనివాస్, ప్రభాకర్, సంధ్య, రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బడులే ఆధునిక దేవాలయాలు

### విద్యతో సమాజ మార్పులు

### విద్య శక్తివంతమైన ఆయుధం

### రాష్ట్ర మంత్రి సీతక్క

### 5 కోట్లతో కామారెడ్డి జెడ్పీ ఉన్నత పాఠశాల భవనం శంకుస్థాపన

*ప్రజావాయిస్ కామారెడ్డి జిల్లాప్రతినిధి/*

బడులే ఆధునిక దేవాలయలు అని రాష్ట్ర పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, ఉమ్మడి నిజామాబాద్ ఇంచార్జి మంత్రి దనసరి అనసూయ సీతక్క చెప్పారు. విద్యుత్ సంపూర్ణ సమాజం మార్పు సంభవిస్తుందన్నారు. విద్య సమాజంలో అత్యంత శక్తివంతమైన ఆయుధం అన్నారు. తెలంగాణ విద్య మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ కామారెడ్డి జిల్లా పరిషత్ పాఠశాల నూతన భవనం శంకుస్థాపన చేశారు. మంత్రి మాట్లాడుతూ విద్యాలయాలు ఆధునిక దేవాలయాలు అన్నారు. నేటి విద్యార్థులు సెల్ఫోన్లతో దారి తప్పుతున్నారని గతంలో బడి ఆటపాటలు గురువులు శిక్షణతో విద్యాభజన చేస్తే చేశారని నేడు సెల్ఫోన్లతో విద్యార్థులు కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు చదువుతూ ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చు అన్నారు. ఫోన్లు చూస్తూ విద్యార్థులు సమయం వృధా చేసుకుంటున్నారు అన్నారు. ఎప్పటికీ సెల్ఫోన్ వాడకం విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతిస్తుంది అన్నారు. పిల్లల బాధ్యత టీచర్లు శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థులు బాగా చదివితే కలెక్టర్ ఇంజనీర్లు ఎస్పీలు మంత్రులుగా బాగుపడతారన్నారు. కామారెడ్డి జిల్లా పరిషత్ బాలుర పాఠశాల వందేళ్లు నిలిచేలా నాణ్యతతో నిర్మించాలని మంత్రి ఆకాంక్షించారు. గుడి కంటే బడులు ముఖ్యమన్నారు. బడుల ద్వారానే సంపూర్ణ సమాజ మార్పు జరుగుతుందని విద్య శక్తివంతమైన ఆయుధమని నెల్సన్ మండేలా చెప్పారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య రంగానికి పెద్ద పీట వేస్తున్నారని అధిక నిధులు కేటాయిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలో ఉదయం అల్పాహారం మధ్యాహ్న భోజనం స్కూల్ కిట్లు యంగ్ ఇండియా సమీకృత పాఠశాలలు స్కూల్ కిట్లు తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నారని కితాబు ఇచ్చారు. విద్య సమాజంలో అత్యంత శక్తివంతమైన ఆయుధం అన్నారు. బాగా చదివి విద్యలో పట్టు సాధిస్తే దేనినైనా సాధించవచ్చు అని రాష్ట్ర మంత్రి



సీతక్క విద్యార్థిలకు ఉద్బోధించారు. టీచర్లు బాధ్యతతో వ్యవహరించి విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యాబుద్దులు నేర్పించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ అడ్వైజర్ షబ్బీర్, జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్ జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఎస్పీ రాజేష్ చంద్ర ,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ,కామారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ ఉమారాణి శ్రీనివాస్ అధికారులు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పేరుని ఇరేని సందీప్ కాంగ్రెస్ నేతలు కౌన్సిలర్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు సింగల్ విండో అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత, బీసీ హామీలపై లెక్క చెప్పండి

- **కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై దాడికి యత్నించిన వారిపై కేసులు ఎందుకు పెట్టరు?**
- **దళితులకు ఇచ్చిన రూ.12 లక్షల హామీ ఎప్పుడు అమలు చేస్తారు?**
- **కామారెడ్డి బీసీ డిక్లరేషన్ హామీలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలి**
- **రైతుబంధు సమితి మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దేవి రవీందర్**



ప్రజా వాయిస్ సిద్దిపేట జిల్లా / గజ్వేల్ నియోజకవర్గం :దళితులు, బీసీలు, రైతులు, యువతకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, ఇచ్చిన హామీలను అమలు చేయలేని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే రాజీనామా చేసి ప్రజల తీర్పు కోరాలని రైతుబంధు సమితి మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దేవి రవీందర్ డిమాండ్ చేశారు. గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు డైరెక్షన్‌లో తెలంగాణ పాలన సాగిస్తున్నారని ఆయన ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై దాడికి ప్రయత్నించిన వారిపై ఇప్పటివరకు కేసులు ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నించారు. కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్దకు వచ్చి దాడికి ప్రయత్నిస్తే చట్టం ఎందుకు పనిచేయదని నిలదీశారు. ఈ ఘటన వెనుక ఉన్న అసలు రాజకీయ ఉద్దేశం ఏమిటో ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రి కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తప్పించాలనే డిమాండ్ నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్ద కొత్త రాజకీయ డ్రామాకు తెరలేపారని దేవి రవీందర్ ఆరోపించారు. బిర్లా ఐలయ్య, కవ్వంపల్లి సత్యనారాయణ, నర్సారెడ్డి వంటి నేతలు గజ్వేల్‌లోకి వచ్చి కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్దకు వెళ్లాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. నర్సారెడ్డి దళిత వర్గానికి చెందిన వ్యక్తి అయితే, కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై దాడికి ఎందుకు ప్రయత్నించాల్సి వచ్చిందో ప్రభుత్వం స్పష్టం చేయాలని అన్నారు. రాష్ట్రంలో దళితులు, బీసీలకు ఇచ్చిన హామీలను పక్కనపెట్టి ప్రజల దృష్టిని మళ్లించే రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. దళితులకు రూ.12 లక్షలు ఇస్తామని ఇచ్చిన హామీని ఇప్పటివరకు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. దళిత విద్యార్థులకు విదేశీ విద్య కోసం రూ.20 లక్షల నిధులు ఎప్పుడు విడుదల చేస్తారో చెప్పాలని, రాజీవ్ యువ వికాస్ కింద దరఖాస్తు చేసుకున్న దళిత యువతకు రుణాలు ఎప్పుడు మంజూరు చేస్తారో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్లను ఏర్పాటు చేసినప్పటికీ వాటికి అవసరమైన నిధులు కేటాయించకుండా, బీసీ బంధు అమలును పట్టించుకోకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆరోపించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని విమర్శించారు.

**కేసీఆర్ పాలనలో సంక్షేమమే లక్ష్యం**

గత ముఖ్యమంత్రి కేసీఆర్‌ది సంక్షేమ చరిత్ర అని దేవి రవీందర్ పేర్కొన్నారు. దళితులు, బీసీలు, గొల్లకురుమలు, మత్స్యకారులు, రైతులు తదితర వర్గాల సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేసిందని గుర్తుచేశారు. దళిత బంధు, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి, గొల్లకురుమలకు గొర్రెల పంపిణీ, మత్స్యకారులకు చేప పిల్లల పంపిణీ వంటి కార్యక్రమాలతో బడుగు, బలహీన వర్గాలకు ఆర్థికంగా అండగా నిలిచిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనన్నారు. హైదరాబాద్‌లో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం, నూతన సచివాలయానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టడం కేసీఆర్ పాలనలోనే జరిగిందని పేర్కొన్నారు. దళితుల ఆత్మగౌరవాన్ని మాటల్లో కాకుండా చేతల్లో చూపించిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు. అచ్చ కాంగ్రెస్ పోయి.. పచ్చ కాంగ్రెస్ వచ్చింది. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, పచ్చ పార్టీ డైరెక్షన్‌లో పసుపు నీళ్ల రాజకీయాలు చేయడం మానుకోవాలి అని దేవి రవీందర్ ఘాటుగా వ్యాఖ్యానించారు. దళిత స్పీకర్, దళిత ఉపముఖ్యమంత్రి అంటూ ముఖ్యమంత్రి పదేపదే ప్రస్తావించడం వారిపై గౌరవం చూపడం కాదని, వారి సామాజిక వర్గానికి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పదవులను రాజకీయ ప్రచారానికి ఉపయోగించుకోవడమేనని విమర్శించారు. దళితుల పేరు చెప్పి రాజకీయాలు చేయడం కాదు.. దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయండి. బీసీల పేరు చెప్పి ఓట్లు అడగడం కాదు.. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలపై లెక్క చెప్పండి అని డిమాండ్ చేశారు. చంద్రబాబు డైరెక్షన్‌లో తెలంగాణలో పచ్చ రాజకీయాలు నడిపిస్తూ ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు. దళితులు, బీసీలు, రైతులు, యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని, హామీలను అమలు చేసే సత్తా లేకపోతే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి ప్రజల తీర్పును కోరాలని దేవి రవీందర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నావాజ్ మీరా, సీనియర్ నాయకులు నర్సింగారావు, రవీందర్, యూత్ జిల్లా ప్రెసిడెంట్ నాగరాజు, కౌన్సిల్లరు అత్తెల్లి శ్రీను, కోట బాబు, శ్రీధర్ ,గోలి సంతోష్, కప్ప పోచయ్య, అహ్మద్, శ్రీనివాస్ రెడ్డి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సేవల నిర్వహణపై తీవ్ర ఆందోళన

**- బ్లడ్ బ్యాంక్, ఎమర్జెన్సీ విభాగాలపై సమగ్ర విచారణ చేయాలి**

**- బిజెపి రాష్ట్ర మెడికల్ సెల్ కన్వీనర్ డా. కొప్పుల రాజశేఖర్ రెడ్డి**




**ప్రజావాయిస్/వికారాబాద్:** వికారాబాద్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ అనుబంధ ఆసుపత్రిలో వైద్య సేవల నిర్వహణపై బిజెపి రాష్ట్ర మెడికల్ సెల్ కన్వీనర్ డా. కొప్పుల రాజశేఖర్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.మంగళవారం ఆయన బీజేపీ నాయకులతో కలిసి ఆసుపత్రిని సందర్శించారు. బ్లడ్ స్టోరేజ్ యూనిట్ నిర్వహణ, ఉష్ణోగ్రత నియంత్రణ, బ్లడ్ బ్యాంక్‌లో మెడికల్ ఆఫీసర్ పోస్టు ఖాళీ, క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్, సీఎం ఓ/ఆర్ ఎం ఓ పోస్టుల భర్తీపై అధికారులు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.రెండేళ్ల క్రితం ఏర్పాటు చేసిన మెడికల్ ఆక్సిజన్ పైప్‌లైన్లలో లీకేజీలపై తక్షణ టెక్నికల్ ఆడిట్ నిర్వహించాలని, మెడికల్ కాలేజీ భవన నిర్మాణం, హ్యాండోవర్, కాంట్రాక్టు పనులపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. బ్లడ్ బ్యాంక్, ఎమర్జెన్సీ, ఆక్సిజన్ సరఫరా వ్యవస్థలను ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్ది, కీలక పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# పట్టా భూమిలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం!

**- నిలిపివేయాలని ఎంపిడిఓ కు వినతి**



**ప్రజా వాయిస్/మోమిన్‌పేట్:** వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండల పరిధిలోని టేకులపల్లి గ్రామంలో తన పట్టా భూమిలో అక్రమంగా ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నారని ఆరోపిస్తూ గ్రామానికి చెందిన మంగలి నగేష్ కుటుంబ సభ్యులు మంగళవారం ఎంపీడీవో సృజన సాహిత్యకు వినతిపత్రం అందజేశారు. సర్వే నంబర్ 438/అ2/4/1/1/1/1/1/1/1లోని తన పట్టా భూమిలో బేగరి మల్లమ్మకు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం జరుగుతోందని నగేష్ పేర్కొన్నారు.ఈ విషయంపై ఇప్పటికే గ్రామ కార్యదర్శి, ఎంపీడీవో, తహసీల్దార్, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదులు చేసినప్పటికీ చర్యలు తీసుకోలేదన్నారు. అధికారులు స్థల పరిశీలన చేసి పట్టా పాసుపుస్తకం, భూ భారతి రికార్డులు, భూమి హద్దులను పరిశీలించి యాజమాన్య హక్కులను నిర్ధారించే వరకు నిర్మాణ పనులను తాత్కాలికంగా నిలిపివేయాలని కోరారు. నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# పింఛన్లపై అధికారుల నజర్

**లబ్ధిదారుల అర్హతలపై ఆరా**

**జేజే నగర్, ఆర్‌ఎన్‌ఆర్ కాలనీల్లో వివరాల పరిశీలన**

**ధ్రువపత్రాల తనిఖీ.. అర్హులకే పింఛన్ అందేలా చర్యలు**

**పత్రాలతో సహకరించాలని లబ్ధిదారులకు అధికారుల సూచన**

**ప్రజా వాయిస్,చిలుకూరు:**
పింఛన్ లబ్ధిదారుల అర్హతలపై అధికారులు దృష్టి సారించారు. సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల కేంద్రంలోని జేజే నగర్, ఆర్ఎన్ఆర్ కాలనీల్లో లబ్ధిదారుల వివరాల వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగింది. అధికారులు, సిబ్బంది లబ్ధిదారుల వివరాలతోపాటు అర్హతకు సంబంధించిన ధ్రువపత్రాలను పరిశీలించారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పింఛన్ సక్రమంగా అందేలా వివరాలను తనిఖీ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. వెరిఫికేషన్ సమయంలో లబ్ధిదారులు అవసరమైన ధ్రువపత్రాలతో సహకరించాలని సూచించారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన వారికి అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో ఎంపీడీవో ముక్కపాటి నరసింహారావు, సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య, గ్రామ కార్యదర్శి షరీఫుద్దీన్, వార్డు సభ్యులు పాల్గొన్నారు



ప్రజా వాయిస్



# అనారోగ్యంతో మున్సిపల్ ట్రాక్టర్ డ్రైవర్ మృతి

**మృతుడి కుటుంబానికి 21 వేల ఆర్థిక సాయం అందించిన మూడుచింతలపల్లి మున్సిపల్ చైర్మన్ జామ్ రవి**

**మేడ్చల్, మూడు చింతలపల్లి / ప్రజా వాయిస్ :** మూడుచింతలపల్లి మున్సిపల్ పరిధిలోని అద్రాస్‌పల్లి గ్రామానికి చెందిన ఎడమూల యాదగిరి మంగళవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. యాదగిరి గత ఐదేళ్లుగా మూడుచింతలపల్లి మున్సిపాలిటీలో ట్రాక్టర్ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తూ తన పనితీరుతో మంచి పేరు సంపాదించుకున్నారు. అనారోగ్యంతో అకాల మరణం చెందడంతో కుటుంబ సభ్యులు, సహచరులు, గ్రామస్థులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.యాదగిరి మృతి విషయం తెలుసుకున్న మూడుచింతలపల్లి మున్సిపల్ చైర్మన్ జామ్ రవి తో పాటు మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ వెంటనే అద్రాస్‌పల్లిలోని మృతుడి స్వగృహానికి వెళ్లి యాదగిరి భౌతికకాయానికి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా చైర్మన్ జామ్ రవి తన వంతు సహాయంగా ?21,000 ఆర్థిక సాయాన్ని మృతుడి కుటుంబానికి అందజేశారు. కుటుంబానికి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తనవంతు సహకారం అందిస్తానని ఆయన భరోసా ఇచ్చారు. యాదగిరి మున్సిపాలిటీలో ఐదేళ్లపాటు సేవలందించి మంచి పేరు సంపాదించుకున్నారని, ఆయన మృతి మున్సిపాలిటీకి తీరని లోటని చైర్మన్ జామ్ రవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, స్థానిక నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొని యాదగిరికి నివాళులర్పించారు.



# కుమురం భీమ్ పేరుతో ఆదివాసీల పోరు

**టీఏజీఎస్ మహాసభల కరపత్రాలు విడుదల**

**ప్రజా వాయిస్ ఆసిఫాబాద్**
కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం రాజులగూడ గ్రామంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టీఏజీఎస్) 4వ రాష్ట్ర మహాసభల కరపత్రాలు విడుదలయ్యాయి.అక్టోబర్ 1, 2, 3, 4 తేదీలలో ఆసిఫాబాద్ పట్టణంలో టీఏజీఎస్ రాష్ట్ర మహాసభలు జరగనున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గొడిసెల కార్తీక్ కరపత్రాలను విడుదల చేసి, జిల్లాలోని ఆదివాసీలందరూ మహాసభలకు హాజరై జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి దుర్గం నిఖిల్, ఆదివాసీ యువకులు సూర్య, సురేష్ శేఖర్, నాగు, చిత్రు, అంకుష్, మనోహర్, నిల్వంతరావు తదితరులు పాల్గొన్నారు.

# సంగినేనిపల్లిలో సర్ హియరింగ్

**సర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు**

**గ్రామస్తులు అధికారులకు సహకరించాలి**

**ప్రజా వాయిస్.. వీపనగండ్ల**
వనపర్తి జిల్లావీపనగండ్ల మండల పరిధిలోని సంగినేనిపల్లిలో సర్ హియరింగ్ నిర్వహిస్తున్న సర్ కార్యక్రమంలో భాగంగా సంగినేనిపల్లి గ్రామంలో సర్ నోటీసులు జారీ చేసిన వ్యక్తులకు మంగళవారం హియరింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా సంబంధిత వ్యక్తుల నుంచి వివరాలు, వివరణలను అధికారులు స్వీకరించారు.హియరింగ్ కార్యక్రమానికి గ్రామ పాలన అధికారి కె. రాజు హాజరై ప్రక్రియను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భర్త వేణుమాధవ్ రెడ్డి, సత్యనారాయణ గౌడ్, ఎంపీడీవో నరసింహులు, ఏపీఓ, పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్, గ్రామస్థులు పాల్గొన్నారు.సర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు గ్రామస్థులు అధికారులకు సహకరించాలని అధికారులు కోరారు.





# ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యం

**షాద్‌నగర్‌లో రజక సంఘం ఆత్మీయ సమ్మేళనం**

**రజక సంఘం అభివృద్ధికై పనిచేయాలని పిలుపునిచ్చారు**

**(ప్రజా వాయిస్ షాద్‌నగర్)**
షాద్‌నగర్ నియోజకవర్గ స్థాయి రజక సంఘం ఆత్మీయ సమ్మేళనం మంగళవారం షాద్‌నగర్ పట్టణంలోని వీకన్వెన్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన రజక సామాజిక వర్గ నాయకులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా రజక సంఘం బలోపేతం, సామాజిక ఐక్యత, సంఘటితంగా ముందుకు సాగడం, రజక సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. అలాగే ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమ పథకాలు, రజక వృత్తిదారుల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై నాయకులు తమ అభిప్రాయాలను వెల్లడించారు.సమ్మేళనంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల రజక సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు, ముఖ్య నాయకులు, ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రజక సామాజిక వర్గం అభివృద్ధి, ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సంగం నాయకులు చిలకమర్రి నర్సింహులు, నందిగామ రామచందర్, విద్యాల పెంటయ్య, చించోడు అనంతం, ఎలుక గూడెం సర్పంచ్ బందయ్యా, కొందుర్గు రామస్వామి, నందిగామ నర్సింలు, కేశంపేట్ రాములు, పాపిరెడ్డి గూడ యాదయ్య, లింగారెడ్డి గూడా ఉపసర్పంచ్ అశోక్, చేగూరు ఉపసర్పంచ్ శివ, దేవగిరి నవీన్, నందిగామ శేఖర్, నర్సింలు, తీగపూర్ ఆంజనేయులు, దేవగిరి రామకృష్ణ,బుడంపాడు నరసింహులు, మొగిలిగిద్ద సత్యం, ఎలికట్ట చంద్రయ్య, నందిగాం బాలరాజ్, మీడియా సోదరులు శ్రీశైలం, రమేష్, శ్రీనివాస్, అలుగొండ శీను,మరియు తదితరులు సంఘం నాయకుడు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

**- బిజామృతం, జీవామృతం తయారీపై రైతులకు శిక్షణ**




**ప్రజా వాయిస్, పలిమెల:** పలిమెల గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం రోజు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు. మహాదేవపూర్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ బిజామృతం, జీవామృతం తయారీ విధానంతో పాటు సంప్రదాయ ప్రకృతి వ్యవసాయ పద్ధతులను రైతులకు వివరించారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించడం ద్వారా భూమి సారాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. అనంతరం రైతులకు ప్రకృతి వ్యవసాయ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎ. సంపత్, పలిమెల సర్పంచ్ జవ్వాజి పుష్పలత, వ్యవసాయ విస్తరణ అధికారి జి. శరత్, రైతులు ఆదినారాయణ, రవి, కృష్ణ, సడవలి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్షయ రోగులకు పోషకాహారం.. బాలికలకు హెచ్‌పీవీ టీకాలు

**పలిమెల మండల ప్రజలకు వైద్య సేవల్లో భాగంగా ఆరోగ్య కార్యక్రమాలు**

**సూరారంలో 14 ఏళ్లు నిండిన 11 మంది బాలికలకు హెచ్‌పీవీ టీకాలు**




**ప్రజా వాయిస్, పలిమెల:** పలిమెల మండల ప్రజలకు ఆరోగ్య పరిరక్షణలో భాగంగా అంబట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పలు ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించారు. అంబట్‌పల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ టి. కళ్యాణి ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన అర్హులైన క్షయ వ్యాధి రోగులకు ఉచిత పౌష్టికాహార కిట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా సూరారం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో 14 ఏళ్లు నిండిన అర్హులైన 11 మంది బాలికలకు హెచ్‌పీవీ టీకాలు వేశారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ టీకా ఉపయోగకరమని డాక్టర్ కళ్యాణి తెలిపారు. పలిమెల మండలంలోని 14 ఏళ్లు నిండిన ప్రతి అర్హ బాలికకు ఈ టీకా వేయించి ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు బాటలు వేయాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్‌కుమార్, వి. సోనాజీ, జి. సమ్మక్క, కె. సత్యనారాయణ, జి. కనకదుర్గ, ఎ. శైలజ, ఎం. సారక్క, ఎస్. శ్రీదేవి, ఎస్. సరస్వతి, సీహెచ్. నాగలక్ష్మి లు పాల్గొన్నారు.